మీడియాకు సంబంధించిన అన్ని విషయాల కోసం 9246213493
సహాయ
మీడియా సర్వీసు రి.
3-7-255,మన్సూరాబాద్,ఎల్బీనగర్,హైదరాబాద్-68

www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

అనుక్షణం
# నవభూమి
ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక




Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
Navabhoomi daily fallows..
హైదరాబాద్ | 21 సోమవారం | అక్టోబర్ 2024 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:3 సంచిక: 34

# లోగో మారింది

- గులాబీ పార్టీ లోగో మారింది
- కేసీఆర్ బొమ్మ స్థానంలో కేటీఆర్ బొమ్మ
- కేసీఆర్ తాత్కాలికంగా విరామం ప్రకటించారా
- బీఆర్ఎస్ పార్టీ శిబిరంలో లోగో కలకలం

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

రాజకీయాలకు కేసీఆర్ విరామం..? గులాబీ పార్టీ లోగో కూడా మారిందిగా..! రాష్ట్రంలో పదేళ్ల పాటు కేసీఆర్ ముఖ్యమంత్రి కొనసాగారు. గత ఎన్నికల్లో అనూహ్యంగా అధికారాన్ని కోల్పోయారు. దాంతో అప్పటి నుంచి కేసీఆర్ ప్రజల్లోకి రాలేదు. కేసీఆర్ అంటే తెలంగాణ రాజకీయాల్లో ఓ ట్రెండ్. తెలంగాణ యాస, భాషకు ఆయన కేరాఫ్. తెలంగాణ ఉద్యమాన్ని భుజాన వేసుకున్న కీలక నేత. పార్టీని ఒంటి చేత్తో నడిపించారని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. పార్టీని స్థాపించి.. పార్టీని ఓ స్థాయిలో నిలబెట్టడంలో సక్సెస్ అయ్యారు. టీఆర్ఎస్ పార్టీగా స్థాపించి.. బీఆర్ఎస్‌గా రూపాంతరం వరకూ పార్టీలో ఆయన ప్రస్థానం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి కేసీఆరే బీఆర్ఎస్‌కు అధినేతగా కొనసాగుతూ వస్తున్నారు. పార్టీ నేతలు కూడా ముందు నుంచి కేసీఆర్‌నే అధ్యక్షుడిగా ఎన్నుకుంటూ వస్తున్నారు. ముందు నుంచి కూడా బీఆర్ఎస్ అంటే కేసీఆర్.. కేసీఆర్ అంటే బీఆర్ఎస్ అన్నట్లుగా సంప్రదాయం కొనసాగుతోంది. అటు బీఆర్ఎస్ లోగోలోనూ కేసీఆర్ బొమ్మను ఏర్పరిచారు. అయితే.. తాజాగా ఇప్పుడు ఆ పార్టీలో కలకలం రేపింది. రాష్ట్రంలో పదేళ్ల పాటు కేసీఆర్ ముఖ్యమంత్రి కొనసాగారు. గత ఎన్నికల్లో అనూహ్యంగా అధికారాన్ని కోల్పోయారు. దాంతో అప్పటి నుంచి కేసీఆర్ ప్రజల్లోకి రాలేదు. తన ఫాంహౌజ్‌కే పరిమితం అయ్యారు. ఫాంహౌజ్ నుంచే పార్టీని నడిపిస్తూ వస్తున్నారు. అయితే.. అనారోగ్యం కారణాల వల్లనా.. లేక కారణాల వల్లనో కానీ ఆయన ఇంతవరకు ప్రభుత్వం తీరుపైనా ఎలా కామెంట్స్ చేయలేదు. ఎలాంటి ప్రకటనా చేయలేదు కనీసం ప్రజల్లోకి కూడా రావడంలేదు. కట్ చేస్తే.. రాష్ట్రంలో మూసీ అంశంపై బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ అన్నట్లుగా రాజకీయాలు నడుస్తున్నాయి. దీంతో ప్రభు త్వంపై చేస్తున్న ఆరోపణలను తిప్పకొట్టేందుకు కాంగ్రెస్ వారు.. కాంగ్రెస్ వారు చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టేందుకు బీఆర్ఎస్ వారు తెగ ప్రయత్నాలు చేస్తున్నారు. లక్షన్నర కోట్లతో ప్రాజెక్టు నిర్మిస్తున్నారని, పెద్ద ఎత్తున అవినీతి జరుగుతున్నదంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముందు నుంచీ ఆరోపిస్తూ వస్తున్నారు. మరోవైపు.. ఇప్పటివరకు కేవలం 117 కోట్లు మాత్రమే ఖర్చు చేశామని.. లక్షన్నర కోట్లు ఖర్చు చేసేందుకు ఇదేమైనా కాళేశ్వరం ప్రాజెక్టా అని రేవంత్ దీటుగా బదులిచ్చారు. అటు ప్రభుత్వం, ఇటు ప్రతిపక్షం తరఫున పోటాపోటీగా పవర్ పాయింట్

# సామాన్యులకు ఊరట!

- జీఎస్టీ రేటు హేతుబద్ధీకరణపై మంత్రుల బృందం
- కొన్ని వస్తువులపై తగ్గించాలని నిర్ణయం
- ఈ నిర్ణయంతో రూ.22,000కోట్లు నష్టం
- జీఎస్టీ తగ్గింపుతో భారీగా తగ్గనున్న ధరలు

2



న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో

జీఎస్టీ రేటు హేతుబద్ధీకరణపై మంత్రుల బృందం కొన్ని వస్తువులపై ని తగ్గించాలని నిర్ణయించింది. వీటిలో 20-లీటర్ల ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ బాటిళ్లు, సైకిళ్లు, నోట్‌బుక్‌లు ఉన్నాయి.

అదే సమయంలో చేతి గడియారాలు, బూట్లపై కూడా జీఎస్టీని పెంచినట్లు ఓ అధికారి తెలిపారు. బీహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి నేతృత్వంలోని మంత్రుల బృందం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల దాదాపు రూ. 22,000 కోట్లు అని అధికారులు తెలిపారు. ముఖ్యంగా 20 లీటర్లు లేదా అంతకంటే ఎక్కువ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్‌పై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించాలని ప్రతిపాదించింది. జీఎస్టీపై ఏర్పాటైన మంత్రుల బృందం చాలా చోట్ల పన్ను రేట్లలో మార్పులను సిఫార్సు చేసింది. ఈ అంశాలన్నింటిపై వచ్చే నెలలో జరిగే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో నిర్ణయాలు తీసుకోవచ్చు. సైకిళ్లపై కూడా పన్ను తొలగించవచ్చు. అంతేకాకుండా ఖరీదైన షూలు, వాచీలపై కూడా పన్ను పెంచాలని సిఫారసు చేసింది. అంతే కాకుండా సిన్ టాక్స్ (( సప్ప్యురీ టాక్స్ లేదా వైస్ టాక్స్ అని కూడా పిలుస్తారు) అనేది మద్యం , పొగాకు , డ్రగ్స్, క్యాండీలు , శీతల పానీయాలు , ఫాస్ట్ ఫుడ్స్ , కాఫీ , షుగర్ వంటి సమాజానికి మరియు వ్యక్తులకు హానికరంగా భావించే కొన్ని వస్తువులపై ప్రత్యేకంగా విధించే ఎక్సైజ్ పన్ను)) పెంపుపై కూడా నిర్ణయం తీసుకోవచ్చు. దీని సాయంతో ప్రభుత్వానికి రూ.22 వేల కోట్ల అదనపు ఆదాయం రానుంది.

**బూట్లు, గడియారాలు కాస్ట్లీ, సైకిళ్లు చౌక**

చాలా చోట్ల పన్నులు పెంచడానికి, తగ్గించడానికి మంత్రుల బృందం సిఫార్సులు చేసింది.

# టీవీకే మాటల గారడీ పార్టీ కాదు

- అభివృద్ధితో కూడిన రాజకీయాలకు కట్టుబడే పార్టీ స్థాపన
- తమిళగ వెట్రి కళగం పార్టీ నేత తమిళ నటుడు విజయ్
- పార్టీ ఆఫీస్ బేరర్లు,కార్యకర్తలనుద్దేశించి ప్రసంగం



**చెన్నై-నవభూమిబ్యూరో:** తమిళనాడు లో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు తమిళ నటుడు విజయ్ నేతృత్వంలోని 'తమిళగ వెట్రి కళగం పార్టీ సిద్ధమవు తోన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తమ పార్టీ మాటల గారడీ పార్టీ కాదని, అభివృద్ధితో కూడిన రాజకీయాల కు కట్టుబడి ఉన్నామ న్నారు. ఈ నెల చివరి వారంలో పార్టీ తొలి బహిరంగ సమా వేశం నిర్వహించనున్న నేపథ్యంలో ఆఫీస్ బేరర్లు, కార్యకర్తలను ఉద్దేశించి విజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు. విల్లుపురంలోని విక్రవండిలో అక్టోబర్ 27న టీవీకే రాష్ట్రస్థాయిలో తొలిసారిగా బహిరంగ సమావేశం ఏర్పాటుకు సిద్ధమైంది. **2లో**

# భద్రతా మండలిలో 'భారత్'కు శాశ్వత సభ్యత్వం ఉండాలి

- భారత్, బ్రెజిల్‌తోపాటు ఆఫ్రికా దేశాలకు యూఎన్ఎస్సీలో శాశ్వత సభ్యత్వం ఉండాలన్న రష్యా
- ఐరాస భద్రతామండలిలో భారత్ ప్రాతినిధ్యం కోసం పెరుగుతున్న ప్రపంప దేశాల మద్దతు



**మాస్కో-నవభూమిబ్యూరో:** ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో భారత్ ప్రాతినిధ్యం కోసం ప్రపంచ దేశాల నుంచి మద్దతు పెరుగుతుండగా.. కేవలం చైనా మాత్రం దీన్ని వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే.ఈ క్రమంలో భారత్, బ్రెజిల్‌తోపాటు ఆఫ్రికా దేశాలకు యూఎన్ఎస్సీలో శాశ్వత సభ్యత్వం ఉండాలని రష్యా మరోసారి స్పష్టం చేసింది."భారత్, బ్రెజిల్‌తోపాటు ఆఫ్రికా దేశాల ప్రతినిధులు ఐరాస భద్రతా మండలిలో శాశ్వత ప్రాతిపదికన ప్రాతినిధ్యం ఉండాలి. మెజార్టీ వర్గం తరఫున ప్రాతినిధ్యం ఉండేలా చూసుకోవడం ఎంతో అవసరం" అని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ పేర్కొన్నారు. స్థానిక **2లో**

# పంతాలకు పోవద్దు

- జీవో 29 ఉప సంహరించుకోవాలి
- తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని కోరిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పంతాలు, పట్టింపులకు పోకుండా జీవో 29ని ఉపసంహరించుకోవాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కోరారు. ఈ మేరకు ఆయన బహిరంగ లేఖ రాశారు.

" సోమవారం నుంచి పరీక్షలని తెలిసి కూడా ఆందోళనలు కొనసాగిస్తున్నారంటే అర్థం చేసుకోండి. నిరుద్యోగులంతా మీ కుటుంబ సభ్యులుగా భావించి వారి ఆవేదన అర్థం చేసుకోండి. వెంటనే గ్రూప్-1 పరీక్ష రీ షెడ్యూల్ చేయండి. జీవో 29 వల్ల గ్రూప్-1 పరీక్షల్లో 5,003 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు అనర్హులయ్యారు. 563 పోస్టులకు 1:50 చొప్పున అభ్యర్థులను ప్రకటించడం అన్యాయం. ఈ మొత్తం పోస్టుల్లో 354 రిజర్వు పోస్టులు. జీవో 29 వల్ల ఓపెన్ కేటగిరిలో అర్హత సాధించిన రిజర్వ్ అభ్యర్థులను సైతం రిజర్వ్ కేటగిరిలో చేర్చడం అన్యాయం. ఈ జీవో వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల **- 2లో**

# రియల్ భరోసా

- రియల్' వ్యాపారులకు రేవంత్ భరోసా..
- హైడ్రాపై సీఎం క్లారిటీ ఇచ్చేశారుగా..!
- రియల్ ఎస్టేట్ రంగంలో మళ్లీ జోష్



హైదరాబాద్-నవభూమిబ్యూరో

గత కొన్ని నెలలుగా హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైంది. ఎక్కడికక్కడ ప్లాట్ల విక్రయాలు, ఫ్లాట్ల అమ్మకాలు నిలిచిపోయాయి. రిజిస్ట్రేషన్ల సంఖ్య కూడా గణనీయంగా తగ్గింది. దాంతో ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున ఆదాయం కోల్పోయింది. హైదరాబాద్ నగరం, చుట్టు పక్కల ప్రాంతాల్లోని చెరువులు, కుంటలను కాపాడేందుకు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టాక హైడ్రా వ్యవస్థను తీసుకొచ్చారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో అక్రమంగా వెలసిన కట్టడాలను కూల్చడమే లక్ష్యంగా రేవంత్ హైడ్రా ఏర్పాటు చేశారు. భవిష్యత్తులో వైపరీత్యాల వల్ల హైదరాబాద్‌కు ఎలాంటి ప్రమాదం రాకూడదని ఆయన ముందస్తు ఆలోచనతో హైడ్రాను అమల్లోకి తెచ్చారు. దీనికి సీరియన్ ఐపీఎస్ రంగనాథ్‌ను కమిషనర్‌గా నియమించారు. హైడ్రా అమల్లోకి వచ్చినప్పటి **- 2లో**

# అమరావతి అప్పు జనవరిలోనే

- అమరావతి ఫేజ్-1 అభివృద్ధికి ఏడీబీ రుణం
- 1600 మిలియన్ డాలర్లు(రూ.13,600 కోట్లు)
- మిగతా రూ.1,400 కోట్లు సమకూర్చనున్న కేంద్రం
- రాష్ట్రప్రభుత్వమే అప్పు భరించాలి..కేంద్రం 9.33%

2



**అమరావతి-నవభూమిబ్యూరో:** అమరావతి ఫేజ్-1 డెవలప్మెంట్ కోసం 1600 మిలియన్ డాలర్లు (రూ. 13,600 కోట్లు) నిధులను ఆసియా డెవలప్మెంట్ బ్యాంక్ తో కలిసి ప్రపంచ బ్యాంకు సూత్రప్రాయంగా కట్టుబడి ఉంది అని తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత అమరావతి ప్రాముఖ్యతను.. ఆ ప్రాజెక్టును ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నది చంద్రబాబు ఇప్పటికే వివరించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఏపీలో ఏ అంటే అమరావతి అని ఆయన నొక్కి చెప్పారు. ఈ సమయంలో ప్రపంచ బ్యాంక్ నుంచి కేంద్రం రూ.15,000 కోట్లు అప్పు ఇప్పిస్తున్న సంగతి తెలిసిందే. అమరావతి ఫేజ్-1 డెవలప్మెంట్ కోసం 1600 మిలియన్ డాలర్లు (రూ. 13,600 కోట్లు) నిధులను ఆసియా డెవలప్మెంట్ బ్యాంక్ తో కలిసి ప్రపంచ బ్యాంకు సూత్రప్రాయంగా కట్టుబడి ఉంది అని తెలుస్తోంది. ఆ మొత్తాన్ని వచ్చే ఏడాది జనవరి నుంచి విడుదల చేయనున్నట్లు సమాచారం. ఈ ప్రాజెక్ట్ మొదటి దశలో వ్యయం రూ.15,000 కోట్లు కాగా.. మిగిలిన రూ.1,400 కోట్లను కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తుందని అంటున్నారు.ప్రపంచ బ్యాంకులో భాగమైన ఇంటర్నేషనల్ బ్యాంక్ ఫర్

## మతవిద్వేషాలు రెచ్చగొట్టిన హెూటల్ యజమాని, మేనేజర్ అరెస్ట్

- కుమ్మరిగూడలోని ఓ ప్రార్థన మందిరంపై దాడికి కారకులు
- మెట్రో పాలిస్ హెూటల్‌లో వక్తిత్వ వికాసం పేరిట తరగతులు
- వీటికి ప్రేరేపితుడైన ఒకరు ప్రార్థనామందిరంపై దాడి
- వ్యక్తిత్వ వికాసం తరగతులు నిర్వహించిన మునావర్ పరారీ




**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** మెట్రో పొలిస్ హెూటల్ యజమాని రషీద్, మేనేజర్ రెహమాన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. మరో నిందితుడు మునావర్ కోసం గాలిస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

రషీద్‌ను ముంబయిలో అరెస్టు చేసినట్టు చెప్పారు. వ్యక్తిత్వ వికాసం పేరుతో యువకులకు క్లాసులు నిర్వహించిన మునావర్ .. యువకులను రెచ్చగొట్టినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది.

మత విద్వేషాలకు వేదికగా నిలుస్తోందంటూ పోలీసులు చేసిన సిఫారసు మేరకు సికింద్రాబాద్‌లోని మెట్రో పొలిస్ హెూటల్‌ను ఇప్పటికే రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. ఇక్కడికి వ్యక్తిత్వ వికాస శిక్షణ కోసం వచ్చిన ఓ వ్యక్తి అక్కడి వారి ప్రసంగాలకు ప్రేరేపితుడై ఇటీవల

## రెచ్చిపోయిన ఉగ్రమూకలు

- ఆరుగురు పౌరుల మృతి
- ఓ వైద్యుడు,5గురు వలస కార్మికులు
- గాందర్‌బల్ జిల్లా సోన్‌మార్గ్‌లో ఘటన
- ఉగ్రకాల్పులను ఖండించిన సీఎం



**ఆశ్రీనగర్-నవభూమిబ్యూరో:** జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రమూకలు మరోసారి రెచ్చిపోయాయి. గాందర్‌బల్ జిల్లా లోని సోన్‌మార్గ్ ప్రాంతంలో ఓ సొరంగ మార్గం నిర్మాణ ప్రదేశంలో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ఓ వైద్యుడు, ఐదుగురు వలస కార్మికులు మృతి చెందారు.

ఈ ఘటనపై సమాచారం అందు కున్న భద్రతాబలగాలు ఘటనాస్థలానికి చేరుకుని ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. ఉగ్రవాదుల కోసం వేట ప్రారంభించాయి. ఈ దాడిని జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తీవ్రంగా ఖండించారు. ఇదో పిరికిపంద చర్యగా పేర్కొన్నారు."సోన్‌మార్గ్ ప్రాంతంలో స్థానికేతర కార్మికులపై దాడి దిగ్భ్రాంతికరం. ఇది దారుణ ఘటన. బాధితులు కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులో పనిచేస్తున్నారు. నిరాయుధులైన అమాయకులపై జరిగిన ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా" అని ఒమర్ అబ్దుల్లా ట్వీట్ చేశారు. 2 రోజుల క్రితమే షోపియాన్ జిల్లాలో బిహార్‌కు చెందిన వలస కార్మికుడిని ఉగ్రవాదులు పొట్టనపెట్టుకున్నారు.

## ప్రియాంకకు మద్దతుగా సోనియా ప్రచారం




**తిరువనంతపురం-నవభూమి బ్యూరో:** కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ వయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. తొలిసారి ప్రత్యక్ష రాజకీయాల్లో తలపడుతోన్న ప్రియాంకకు మద్దతుగా ఆమె తల్లి, కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ వయనాడ్‌లో ప్రచారం చేయనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ.. చాలా ఏళ్ల తర్వాత కేరళలో పర్యటించనున్నారు. అక్టోబర్ 22న రాహుల్, ప్రియాంకతో కలిసి ఆమె రోడ్‌షోలో పాల్గొననున్నట్లు రాష్ట్ర కాంగ్రెస్ పేర్కొంది. కేరళలో పాలక్కాడ్, చెలక్కర అసెంబ్లీ స్థానాలతోపాటు వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నిక నవంబర్ 13న జరగనుంది. నవంబర్ 23న ఫలితాలు వెల్లడి కానున్నాయి.


2019 లోక్‌సభ ఎన్నికల్లో సీపీఐ నేత పీపీ సునీర్‌పై 4.3లక్షల మెజార్టీతో రాహుల్ గాంధీ విజయం సాధించారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేసిన రాహుల్ గాంధీ.. సీపీఐ నాయకురాలు అన్నీ రాజాపై 3.6లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రాహుల్ రాజీనామాతో జరుగుతోన్న ఉప ఎన్నికలో ప్రియాంకను ఐదు లక్షల మెజార్టీతో గెలిపిస్తామని రాష్ట్ర కాంగ్రెస్ ధీమా వ్యక్తం చేస్తోంది.

## ఏపీలో కొత్తగా 4 లేన్ల హైవే

### కేంద్రం గ్రీన్ సిగ్నల్



**అమరావతి-నవభూమిబ్యూరో:** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. కేంద్రం నుంచి రాష్ట్రానికి సహకారం బాగా అందుతోంది. నిధుల కేటాయింపు దగ్గర నుంచి కొత్త ప్రాజెక్టుల వరకూ అన్నింటిలోనూ ఆంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యం దక్కుతోంది.ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి మరో శుభవార్త అందింది. విశాఖపట్నం- అరకు మార్గంలో నాలుగు లైన్ల రహదారికి కేంద్రం పచ్చజెండా ఊపింది. విశాఖ- అరకు రూట్లో పెందుర్తి - బౌడరా మధ్య ఎన్‌హెచ్-516బి విస్తరణకు కేంద్రం ఆమోదం తెలిపింది. పెందుర్తి నుంచి కొత్తవలస, శృంగవరపుకోట మీదుగా బౌడరా వరకూ ఈ రోడ్డు ఉంది. అయితే ఈ రోడ్డును నాలుగు లైన్లకు విస్తరించాలని గతంలోనే ప్రతిపాదనలు వెళ్లాయి. భారతమాల పరియోజన కింద అనుమతులు కూడా మంజూరయ్యాయి. అయితే టెండరు ప్రక్రియ నిలిచిపోయింది.



# పొంచి ఉన్న తుఫాను ముప్పు.. తెలంగాణలో కొనసాగనున్న వానలు..!

**హైదరాబాద్‌-నవభూమి:** తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఉత్తర అండమాన్ మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని.. దాని ప్రభావంతో రాగల 24గంటల్లో తూర్పు మధ్య బంగాళాఖాతాన్ని ఆనుకొని ఉన్న ఉత్తర అండమాన్ ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. ఈ నెల 22 నాటికి పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ బలపడి వాయుగుండంగా మారుతుందని పేర్కొంది. 23వ తేదీ నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంపై తుఫానుగా మారుతుందని పేర్కొంది. ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరానికి చేరుకునే అవకాశం ఉందని పేర్కొంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతం ఉత్తర తమిళనాడు తీరప్రాంతంలో ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతుందని.. ఎత్తుకు వెళ్లే కొలది నైరుతి దిశగా వంగి ఉందని వివరించింది. ఈ క్రమంలో రాష్ట్రంలో ఆదివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలుపడేందుకు అవకాశం ఉందని వివరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. అలాగే, ఈ నెల 25 వరకు పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం చెప్పింది.



# జగిత్యాల జిల్లాలో దారుణం.. అన్నను తల్వార్‌తో నరికి చంపిన తమ్ముడు



**జగిత్యాల -నవభూమి:** జగిత్యాల జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. ఆస్తి కోసం సొంత అన్ననే తమ్ముడు( దారుణంగా( హతమార్చాడు. ఈ విషాదకర సంఘటన మల్లాపూర్ మండలం ఒబులాపూర్‌లో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన పల్లెపు సాయిలు, పల్లెపు చందు ఇద్దరు అన్న దమ్ములు. కాగా, ఆస్తి విషయంలో ఇద్దరు సోదరుల మధ్య కొద్ది రోజులుగా గొడవలు జరుగుతున్నట్లు స్థానికులు తెలిపారు. మరోసారి ఆస్తి విషయంలో గొడవ తలెత్తడంతో కోపోద్రిక్తుడైన చందు గ్రామ శివారులో సాయిలును తల్వార్‌తో నరికి చంపాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# భక్తులతో కిటకిటలాడిన కొమురవెల్లి మల్లన్న ఆలయం



చేర్యాల, అక్టోబర్ 20 : ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి క్షేత్రం(ఆదివారం భక్తులతో( సందడిగా మారింది. మల్లన్న స్వామి మమ్మేలు స్వామి అంటూ భక్తులు చేసిన నామస్మరణలతో శైవక్షేత్రం పులకరించింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో మల్లన్న క్షేత్రానికి తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కొమురవెల్లి క్షేత్రానికి 10వేల మంది భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకున్నట్లు ఆలయ ఈవో ఏ.బాలాజీశర్మ తెలిపారు.శనివారం సాయంత్రం నుంచే కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ఆదివారం స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం, కేశఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. కొండపైన ఉన్న ఎల్లమ్మను దర్శించుకోవడంతో పాటు మట్టి పాత్రలతో అత్యంత భక్తిశ్రద్ధలతో బోనం తయారు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మరికొందరు రాతిగీరలు వద్ద ప్రదక్షణలు, కోడెల స్థంబం వద్ద కోడెలు కట్టి పూజలు నిర్వహించారు.

# ఆసిఫాబాద్ జిల్లాలో దారుణం.. రైలు ఢీకొని 170 గొర్రెలు, 10మేకలు మృతి



**కుమ్రంభీం ఆసిఫాబాద్‌ -నవభూమి:** రైలు ఢీకొని170 గొర్రెలు, 10మేకలు మృతి(చెందిన సంఘటన కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా(%ూంఅటుఋఝఱ ఎఅర్‌తీఅష్%) సిర్పూర్ టీ మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాత్రి వర్షం పడటంతో గొర్రెల కాపరులు నిద్రిస్తున్న సమయంలో..గొర్రెలు ఒక్కసారిగా పక్కనే ఉన్నా రైల్వే పట్టాలపై చేరుకున్నాయి. అంతలోనే గుర్తు తెలియని రైలు ఢీకొని శీర్ష గ్రామానికి చెందిన జడ భీమయ్య అనే వ్యక్తికి సంబంధించిన 170గొర్రెలు, 10మేకలు మృతి చెందాయి. ఉదయం చూసే సరికి రైల్వే పట్టాల పై చెల్లా చెదురుగా పడి ఉన్నాయి. గొర్రెలను చూసి కుటుంబ సభ్యులు కన్నింటి పర్యంతమయ్యారు. ఆర్థికంగా నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు విజ్ఞప్తి చేశారు.

# కేసీఆర్ ప్రభుత్వ విధానాలతోనే నిరుద్యోగుల సంఖ్య రెట్టింపు



**నిజామాబాద్‌ -నవభూమి:** బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కరించలేకపోయిందని ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ విధానాలతోనే నిరుద్యోగుల సంఖ్య రెట్టింపు అయిందని మండిపడ్డారు. ఇవాళ(ఆదివారం) నిజామాబాద్‌లో అభినందన సభ జరిగింది. ఈ సభలో కోదండరాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ...గ్రూప్ - 1 ఎగ్జామ్స్ మీద బీఆర్ఎస్‌కు మాట్లాడే నైతిక హక్కు లేదని ధ్వజమెత్తారు.

కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి తీసుకున్న చర్యలు ఏమి లేవని దుయ్యబట్టారు. నోటిఫికేషన్లు, ఉద్యోగాల భర్తీ మీద ఎన్నిసార్లు అడిగిన వివరాలు ఇవ్వలేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి చొరవ చూపుతుందని తెలిపారు. జీవో 55, 29 ల అమలు వెనుక కోర్టు సూచనలున్నాయన్న సంగతి తెలుసుకోవాలని చెప్పారు.తమ పార్టీ అప్పుడు, ఇప్పుడు నిరుద్యోగ సమస్యపై పోరాడుతూనే ఉందని తెలిపారు. తమ ఆందోళనలు, సూచనలను ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించిందని అన్నారు. ఉద్యోగాల భర్తీ మీద బీఆర్ఎస్ పార్టీ నేతలు అబద్ధాలు మాట్లాడుతున్నారని అన్నారు. నిరుద్యోగులను బీఆర్ఎస్ తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోంది. దీన్ని సహించేది లేదని హెచ్చరించారు.

# దారుణం.. బిర్యానీలో కప్ప కళేబరం



**హైదరాబాద్‌-నవభూమి:** హైదరాబాదీలకు చికెన్ బిర్యానీ అంటే ఎంత ఇష్టమో వేరే చెప్పాలా. చిన్న పార్టీ అయినా బిర్యానీ ఉండాల్సిందే. అందులోనూ హైదరాబాద్ బిర్యానీ అంటే ఇష్టపడేవారు కోకొల్లలు. బిర్యానీ తయారీ పద్ధతి, అందులో వాడే వంట మసాలాలే దానికి అంత రుచిని తీసుకువస్తాయి. సాధారణంగా బిర్యానీలో పుదీనా, కొత్తిమీర, దాల్చిన చెక్క, లవంగాలు సహా తదితర సుగంధ ద్రవ్యాలు వేస్తుంటారు. అయితే ఈ మధ్య కాలంలో కొందరు బల్లులు, జెర్రీలు, బొద్దింకలు, పురుగులు తదితర కీటకాలు వేసి చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో నిత్యం ఏదో ఓ చోట ఈ తంతు జరుగుతూనే ఉంది.

ఈ మధ్యే హైదరాబాద్‌లోని ప్రముఖ రెస్టారెంట్‌లోని బిర్యానీలో జెర్రి బయటపడిన ఘటన కలకలం రేపింది. ఇప్పుడు ఏకంగా కప్పను వేసి ఉడికించారు. హొటల్‌లో, రెస్టారెంటో అనుకునేరు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ట్రిపుల్‌ఐటీ మెస్‌లో. గచ్చిబౌలి ట్రిపుల్ ఐటీలోని మెస్‌లో వడ్డించిన చికెన్ బిర్యానీలో కప్ప కనిపించింది. దీంతో కంగుతిన్న విద్యార్థులు మెస్ ఇన్‌ఛార్జికి ఫిర్యాదు చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఫొటోను 'ఎక్స్'లో షేర్ చేయడంతో వైరల్‌గా మారింది. ఈ నెల 16న జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

**చర్యలు తీసుకోండి..**

ట్రిపుల్‌ఐటీలోని కదంబ మెస్‌లో విద్యార్థులకు అక్టోబర్ 17న బిర్యానీ పెట్టారు. అయితే.. ఓ విద్యార్థికి వడ్డించిన బిర్యానీలో చికెన్ ముక్కతోపాటు కప్ప కూడా వచ్చింది. అది చూసి ఒక్కసారిగా విద్యార్థి షాక్‌కి గురయ్యాడు. చికెన్‌తో పాటే ఆ కప్పను కూడా మసాలాతో కలిపి ధమ్ పెట్టినట్టుగా అర్థమవుతోంది. దీంతో సదరు విద్యార్థి మెస్ యాజమాన్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. క్యాంపస్ యాజమాన్యానికి ఫిర్యాదు చేశాడు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ ఘటనపై విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మెస్ నిర్వాహకుల నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమని మండిపడుతున్నారు.

కప్ప ఉన్న విషయాన్ని గుర్తించలేని నిర్వాహకులు ఉన్నారంటే అక్కడ పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన మెస్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. తమ ఆరోగ్యాలకు ఎవరు గ్యారంటీ ఇస్తారని ప్రశ్నిస్తున్నారు. బిర్యానీలో కప్ప ఉన్న ఫొటోను ఎక్స్ అకౌంట్లో షేర్ చేశారు. అనంతరం తెలంగాణ ఫుడ్‌సేఫ్టీ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. తరచూ ఇలాంటి ఘటనలు బయటపడుతుండటంతో హైదరాబాద్ సహా అనేక ప్రాంతాల్లో బయటి ఆహారం తినాలంటే ప్రజలు జంకుతున్నారు. ఇంట్లో వండుకుని తినే ఆహారం అన్ని విధాల శ్రేయస్కరమని నిపుణులు చెబుతున్నారు.

# గ్రూప్ 1 అభ్యర్థులకు అలెర్ట్.. పరీక్షల కోసం కీలక మార్గదర్శకాలు



**హైదరాబాద్‌-నవభూమి:** గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిర్వహణకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. గ్రూప్ - 1 ప్రిలిమ్స్ పరీక్షలు రేపటి(అక్టోబర్ 21) నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇందుకోసం అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు.ఈనెల 21 వ తేదీ నుంచి 27 వ తేదీ వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి. అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని అధికారులు తెలిపారు. ఈ పరీక్షలను గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన 31,383 మంది అభ్యర్థులు రాయనున్నారు. ఇప్పటికే 90శాతం మంది అభ్యర్థులు తుది పరీక్షల కోసం హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకున్నారు.

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో 46 పరీక్షా కేంద్రాల ఏర్పాటు చేశారు. హైదరాబాద్ జిల్లాలో 8, రంగారెడ్డి జిల్లాలో 11, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 27 పరీక్ష కేంద్రాలను కేటాయించారు. అన్ని కేంద్రాల వద్ద ఎలాంటి అవకతవకలు, అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నారు. పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించనున్నారు. పోలీస్ కమిషనర్లతో ప్రభుత్వం తగిన బందోబస్తు ఏర్పాటు చేసింది. పరీక్ష కేంద్రాల వద్ద స్వల్ప సంఘటనలు జరుగకుండా అత్యంత అప్రమత్తంగా పరీక్షల నిర్వహణ నిర్వహిస్తున్నట్లు అధికారులు వివరించారు. 2011 సంవత్సరం తర్వాత గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలు సోమవారం నుంచి జరగనున్నాయి. ప్రతి పరీక్ష హాల్, చీఫ్ సూపరింటెండెంట్ రూమ్, పరిసర ప్రాంతాలన్నింటిలోనూ సీసీ టీవీలను ఏర్పాటు చేశారు. టీజీపీఎస్సీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా సీసీలను పోలీసులు పర్యవేక్షిస్తారు.పరీక్షల నిర్వహణలో కచ్చితమైన నియమ నిబంధనలు పాటించేలా స్పష్టమైన మార్గదర్శకాలు పాటించేలా చర్యలు తీసుకున్నారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల బయోమెట్రిక్ హాజరు తీసుకోవడానికి ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం ఒకటిన్నర తర్వాత పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులను అనుమతించేది లేదని అధికారులు స్పష్టం చేశారు. దివ్యాంగులకు ప్రత్యేకంగా ఒక గంట సమయాన్ని అదనంగా కేటాయించారు. స్క్రైబ్‌ల సహాయంతో పరీక్షలు రాసే వారికి ప్రత్యేకంగా 4 కేంద్రాలను ఏర్పాటు చేశారు. అన్నిపరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక వైద్య శిబిరాల ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద నిరంతరం విద్యుత్ సరఫరా అందించేవిధంగా అధికారులు చర్యలు తీసుకున్నారు.

# రియల్ భరోసా

**(1వపేజీ తరువాయి)**నుంచి ఎఫ్టీఎల్, బఫర్ జోన్ల పరిధిలోని అక్రమ కట్టడాలను కూలుస్తోంది. ఈ కూల్చివేతల్లో పెద్ద పెద్ద అపార్ట్‌మెంట్లు, పెద్ద పెద్ద భవంతులు, విల్లాలు సైతం ఉన్నాయి. కోట్లాది రూపాయలు పెట్టి కొన్న విల్లాలు సైతం నేలమట్టం అయ్యాయి. అన్ని పర్మిషన్లు ఉన్నాయనుకొని కొనుగోలు చేసిన భవనాలు చివరకు హైడ్రా చేతిలో నేలమట్టం కాకతప్పలేదు. వందలాది సంఖ్యలో ఇళ్లను తొలగించడంతో అందరిలోనూ భయం మొదలైంది. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బిల్డర్ల మోసాల వల్ల చాలా మంది కోట్లాది రూపాయల ను నష్టపోయారు. హైడ్రా చర్యలతో ప్రజలు ఇప్పుడు ఆస్తులు కొనుగోలు చేసేందుకు భయాందోళనకు గురవుతున్నారు. దాంతో కంప్లీటుగా నగరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం పడిపోయింది. ఆస్తులు కొనుగోలు చేసేందుకు ప్రజలు ఎవరూ ముందుకు రావడంలేదు. ఫలితంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు కూడా ఆందోళనలో పడిపోయారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓ అప్పీల్ చేశారు. రియల్ వ్యాపారులకు భరోసానిచ్చారు. రేవంత్ ఆదేశాల మేరకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ప్రెస్‌మీట్ పెట్టారు. హైడ్రాపై పూర్తి స్పష్టతనిచ్చారు. చట్టబద్ధమైన అనుమతులతో వెంచర్లు ఏర్పాటు చేసుకున్న వారికి ఎలాంటి భయాందోళన అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు. చెరువుల వద్ద అనుమతులు ఉన్నా.. నిర్మాణాలు కూల్చివేస్తారని అనవసర ప్రచారం చేస్తున్నారని తెలిపారు.

చెల్లుబాటు అయ్యే అనుమతులు ఉంటే వారి జోలికి రామని చెప్పారు. సీఎం రేవంత్ ఆదేశాల మేరకు హైడ్రా కట్టుబడి పనిచేస్తున్నదని వివరించారు. మరోవైపు ఈ అంశంపై సీఎం రేవంత్ కూడా క్లారిటీ ఇచ్చారు. ప్రభుత్వ స్థలాలను, చెరువులను, కుంటలను, నాలాలను కబ్జా చేసిన వారికి మాత్రమే హైడ్రా ఓ భూతంలాంటిదని చెప్పుకొచ్చారు. వారి పట్ల హైడ్రా ఓ అంకుశంలా పనిచేస్తుందన్నారు. కేటీఆర్, హరీశ్ రావులు వారి ఫాంహౌజ్‌లను కాపాడుకునేందుకే పేదలను అడ్డు పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని దెబ్బతీయడానికి, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక మూలాలను ప్రశ్నార్థకం చేయడానికి చూస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి, హైడ్రా కమిషనర్ ఎట్టకేలకు కూల్చివేతలపై ఓ క్లారిటీ ఇవ్వడంతో రియల్ వ్యాపారుల్లో కొంత వరకు భరోసా వచ్చింది. ఇటు ప్రజల్లోనూ ఉన్న అనుమానాలు తొలగినట్లుగా తెలుస్తోంది.

# సామాన్యులకు ఊరట!

**(1వపేజీ తరువాయి)**అన్ని సిఫార్సులను ఆమోదించినట్లయితే.. రూ. 25,000 కంటే ఎక్కువ ఖరీదు చేసే రిస్ట్ వాచీలపై జీఎస్టీ 18 శాతం నుంచి 28 శాతానికి పెరగవచ్చు. ఇది కాకుండా రూ.15,000 కంటే ఎక్కువ ధర ఉన్న షూస్‌పై జీఎస్టీ కూడా 18 శాతం నుంచి 28 శాతానికి పెరగవచ్చు. 10,000 రూపాయల కంటే తక్కువ ధర కలిగిన సైకిళ్లు కూడా ఇప్పుడు 12 శాతానికి బదులుగా 5 శాతం %+ూ% పరిధిలోకి వస్తాయి. 20 లీటర్ల కంటే పెద్ద బాటిల్ వాటర్ బాటిల్స్ కూడా 18 శాతానికి బదులుగా 5 శాతం జీఎస్టీ శ్లాబ్‌లోకి వెళ్లవచ్చు. పుస్తకాలపై జీఎస్టీని కూడా 12 నుంచి 5 శాతానికి తగ్గించవచ్చు.

**పాపపు పన్ను పెంచాలని సిఫార్సు**

మంత్రుల బృందం సిన్ ట్యాక్స్‌ను పెంచాలని సిఫార్సు చేసింది. అలాంటి వస్తువులను 18 నుంచి 28 శాతం వరకు తీసుకోవాలని కోరారు. సిన్ గూడ్స్‌లో ఆల్కహాల్, పొగాకు, సిగరెట్‌లు ఉంటాయి. విలాసవంతమైన వస్తువులపై పన్నును పెంచడం ద్వారా ప్రభుత్వం తన ఆదాయాన్ని పెంచుకోవాలని భావిస్తున్నట్లు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. సామాన్యులు ఉపయోగించే వస్తువులపై కూడా పన్నులు తగ్గించాలని కోరుతున్నారు. ఇది కాకుండా, ఆరోగ్య బీమా, జీవిత బీమా నుండి %+ూ%ని తొలగించాలని కూడా సిఫార్సులు చేయబడ్డాయి. ఈ విషయంలో జీఎస్టీ కౌన్సిల్ తుది నిర్ణయం తీసుకోనుంది. జీఎస్టీ కౌన్సిల్ గత నెలలో జరిగిన సమావేశంలో 13 మంది మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేసింది.

# అమరావతి అప్పు జనవరిలోనే

**(1వపేజీ తరువాయి)**రీ-కనస్ట్రక్షన్ అండ్ డెవలప్మెంట్ (ఐ.బీ.ఆర్. డీ) రుణాలు, గ్యారంటీలను అందజేస్తుంది. ఈ ప్రాజెక్ట్ కోసం ఆసియా డెవలప్మెంట్ బ్యాంక్ (ఏడీబీ) 800 మిలియన్ డాలర్లు (రూ.6,800) కోట్లు సమకూరుస్తుంది! అమరావతి కేపిటల్ సిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం పేరుతో వరల్డ్ బ్యాంక్, ఆసియా డెవలప్మెంట్ బ్యాంక్ ఈ రుణాలు ఇస్తున్నాయి. వీటికి సంబంధించిన వివరాలను ప్రపంచ బ్యాంక్ తన వెబ్ సైట్ లో పొందుపరించింది! ఇదే సమయంలో.. ప్రోగ్రామ్ ఫర్ రిజల్ట్స్ ఫైనాన్సింగ్ (పీ ఫర్ ఆర్) విధానంలో రుణం సమకూరుస్తున్నట్లు ప్రపంచ బ్యాంక్ తెలిపింది. అయితే... ఈ అప్పును రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాల్సి ఉంటుందని.. కేంద్రం 9.33% మాత్రమే భరిస్తుందని తెలుస్తోంది! ఇదే సమయంలో... అప్పును డాలర్ల రూపంలో చెల్లించాలని అంటున్నారు. అవును... అమరావతికి ప్రతిపదించిన రూ.15,000 కోట్ల అప్పులో ప్రపంచ బ్యాంక్, ఆసియా డెవలప్మెంట్ బ్యాంక్ రూ.13,600 కోట్లు ఇవ్వనుండగా.. మిగిలిన రూ.1,400 కోట్లను కేంద్రం ఇవ్వనుందని అంటున్నారు. ఈ అప్పు కాలపరిమితి 50 ఏళు ఉండొచ్చని చెబుతున్నారు. అయితే... డాలర్ విలువకు అనుగుణంగా భారం పెరగనుందని అంటున్నారు! అందువల్లే అంతర్జాతీయ సంస్థల కంటే దేశీయ సంస్థల నుంచి తీసుకునే అప్పులే ఉత్తమనని నిపుణులు చెబుతున్నారు. మరోపక్క మొదటి దశను రాష్ట్ర ప్రభుత్వం ఎంత వేగంగా పూర్తి చేయగలదో.. రెండో దశకు కూడా వరల్డ్ బ్యాంక్ ముందుకు రావొచ్చని, ఫేజ్-2 నిధులు ఈ వేగంపై ఆధారపడి ఉంటాయని అంటున్నారు.

# పంతాలకు పోవద్దు

**(1వపేజీ తరువాయి)**1:50 చొప్పున అర్హత సాధిస్తే.. ఓసీ వర్గాలు 1:65శాతం మేర అర్హత సాధించాయి. జీవో 29 రాజ్యాంగ స్ఫూర్తికి, రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు వ్యతిరేకం. గ్రూప్-1 అభ్యర్థులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారు. పరీక్షలు రీ షెడ్యూల్ చేయకుంటే ఆత్మహత్యే శరణ్యమని వాపోతున్నారు. జీవో 29 వల్ల రాష్ట్రంలో మొత్తం రిజర్వేషన్ల వ్యవస్థనే రద్దు చేయబోతున్నారనే చర్చ మొదలైంది. తక్షణమే జీవో 29 ఉపసంహరించుకోవాలి" అని బండి సంజయ్ లేఖలో పేర్కొన్నారు.

# లోగో మారింది

**(1వపేజీ తరువాయి)** ప్రజెంటేషన్ ఏర్పాటు చేశారు. మూసీ మీద క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. అయితే.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చూసిన వారు ఒకింత ఆశ్చర్యానికి ఆందోళనకు గురయ్యారు. మూసీ మీద పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్న క్రమంలో స్క్రీన్ మీద కేవలం కేటీఆర్ ఫొటో మాత్రమే కనిపించింది. కేసీఆర్ ఫొటో ఎక్కడా కనిపించలేదు. కేటీఆర్, బీఆర్ఎస్ లోగో మాత్రమే దర్శనం ఇచ్చాయి. దీనిని గమనించిన కార్యకర్తలు, కేసీఆర్ అభిమానులు ఒకింత ఆందోళనకు గురయ్యారు. మరోవైపు.. బీఆర్ఎస్ భవన్ వద్ద ఉండే పార్టీ లోగోలోనూ కేటీఆర్ పిక్ దర్శనమిచ్చింది. ఎప్పుడూ కూడా బీఆర్ఎస్ లోగోలో ఇండియా మ్యాప్‌తోపాటు కేసీఆర్ ఫొటో ఉండేది. కానీ.. ఎప్పుడూ లేని విధంగా ఈసారి భారతదేశం మ్యాప్‌తో పాటు కేటీఆర్ ఫొటో కనిపించింది. దీంతో అసలు కేసీఆర్‌కు ఏమైంది..? అన్న ప్రశ్న మొదలైంది. ముందు నుంచి బీఆర్ఎస్‌లో టైగర్‌లా జీవించిన కేసీఆర్ ఇప్పుడు ఎందుకు కనిపించడం లేదు..? పార్టీలోనూ ఈ మార్పులకు గల కారణా లేంటి..? అనేది ఎవరికీ అర్థం కాకుండా ఉంది. రాజకీయ చాణక్యుడు అయిన కేసీఆర్.. రాజకీయాలకు విరామం ప్రకటించారా అన్న ప్రచారమూ జరుగుతోంది. అందుకే.. కేటీఆర్ మరింత యాక్టివ్ అయ్యారా అన్న సందేహాలూ వినిపిస్తున్నాయి.

# మతవిద్వేషాలు రెచ్చగొట్టిన హొటల్ యజమాని,మేనేజర్ అరెస్ట్

**(1వపేజీ తరువాయి)**కుమ్మరిగూడలోని ఓ ప్రార్థన మందిరంపై దాడి చేసినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. దీంతో హొటల్ నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. ప్రాథమికంగా లభ్యమైన ఆధారాల ప్రకారం మెట్రో పోలిస్ హొటల్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు వేదికగా మారిందని, పోలీసుల అనుమతులు లేకుండా నెలరోజులుగా అక్కడ మత విద్వేష ప్రసంగాలు జరిగినట్టు తేలిన నేపథ్యంలో చర్యలు తీసుకోవాలని ఉత్తర మండలం డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్, సికింద్రాబాద్ ఆర్డీవోకు సిఫారసు చేశారు. దీంతో సికింద్రాబాద్ తహసీల్దార్ పాండునాయక్, పోలీసు అధికారులతో కలిసి గురువారం హొటల్‌ను సీజ్ చేశారు. గదుల్లో ఉన్న వారిని ఖాళీ చేయించారు. హొటల్‌లోని రికార్డులను స్వాధీనం చేసుకున్నారు.

# భద్రతా మండలిలో 'భారత్'కు శాశ్వత సభ్యత్వం ఉండాలి

**(1వపేజీ తరువాయి)**మీడియా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చిన ఆయన.. భారత్‌కు శాశ్వత సభ్యత్వం ఉండాల్సిందేనన్నారు.

ఐరాస భద్రతా మండలిలో సంస్కరణలు అవసరమని భారత్ ఎప్పటి నుంచో వాదిస్తోంది. సమకాలీన భౌగోళిక రాజకీయ పరిణామాలను ఐరాసలో ప్రతిబింబించడం లేదని ఉద్ఘాటిస్తోంది. ఈ క్రమంలో శాశ్వత సభ్యత్వానికి అర్హమైన దేశమని భారత్ చేస్తున్న వాదనతో అగ్రదేశాలు కూడా ఏకీభవిస్తున్నాయి.

అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌లు ఇప్పటికే భారత్‌కు మద్దతుగా నిలవగా.. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ కూడా ప్రాతినిధ్యం ఉండాల్సిందేనని అన్నారు. ప్రస్తుతం భద్రతా మండలిలో అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా, చైనాలు శాశ్వత సభ్యదేశాలుగా ఉన్నాయి.

# కడప జిల్లాలో పెట్రోల్ దాడికి గురైన విద్యార్థిని మృతి

### గంటల వ్యవధిలో నిందితుడి అరెస్ట్

**కడప-నవభూమిబ్యూరో:** కడప జిల్లా బద్వేల్లో పెట్రోల్ దాడికి గురైన విద్యార్థిని మృతి చెందింది. తనను పెళ్లి చేసుకోవడానికి నిరాకరిస్తోందన్న కోపంతో ఇంటర్ విద్యార్థినిపై ప్రేమోన్మాది విఘ్నేశ్ శనివారం పెట్రోల్ పోసి నిప్పంటించాడు.

అనంతరం బాధితురాలిని కడప రిమ్స్కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఆమె చనిపోయింది. ఈ దారుణానికి పాల్పడ్డ నిందితుడు విఘ్నేశ్ ను పోలీసులు గంటల వ్యవధిలో శనివారం రాత్రి అరెస్ట్ చేశారు.

కడప జిల్లా బద్వేలులో గోపవరం మండలంలోని సెంచరీ ప్లైవుడ్ సమీపంలో ఇంటర్ విద్యార్థినిపై పెట్రోల్ పోసి విఘ్నేశ్ అనే యువకుడు నిప్పంటించాడు. విద్యార్థినికి 80 శాతం కాలిన గాయాలు కాగా, తనకు సాయం చేయాలని ఆర్తనాదాలు చేసింది. అది గమనించిన కొందరు పోలీసులకు సమాచారం అందించారు. బాధితురాలికి చికిత్స అందించేందుకు శనివారం నాడు కడప రిమ్స్‌కు తరలించారు. మరోవైపు ఘటనపై సీఎం చంద్రబాబాబు సీరియస్ అయ్యారు. నిందితుడ్ని సాధ్యమైనంత త్వరగా అరెస్ట్ చేయాలని పోలీసులను ఆదేశించారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో 4 ప్రత్యేక బృందాలతో పోలీసులు గాలింపు చేపట్టి నిందితుడు విఘ్నేశ్ను అరెస్ట్ చేశారు. ప్రేమ వేధింపులే ఈ ఘటనకు కారణమని పోలీసులు చెబుతున్నారు.

**అసలేం జరిగింది..**


కడప జిల్లా బద్వేల్ సమీపంలోని రామాంజనేయనగర్కు చెందిన ఇంటర్ విద్యార్థిని స్థానిక ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ ఫస్టియర్ చదువుతోంది. అదే ఏరియాకు చెందిన వాడు కావడంతో విఘ్నేశ్తో పరిచయం ఉంది. తనను ప్రేమించాలని కొన్నేళ్ల నుంచి నిందితుడు విఘ్నేశ్ యువతి వెంట పడి వేధింపులకు గురిచేస్తున్నాడు. కొన్ని నెలల కిందట యువకుడికి వివాహం అయినట్లు సమాచారం. అయినా యువతిని ప్రేమ పేరుతో వేధిస్తూ, తనను పెళ్లి చేసుకోవాలని టార్చర్ చేస్తున్నాడు. ఈ క్రమంలో ఆమెతో మాట్లాడాలని, రాకపోతే తాను ఆత్మహత్య చేసుకుంటానని బ్లాక్ మెయిల్ చేశాడు. అతడికి మరోసారి సర్దిచెబుతామని ఇంటర్ విద్యార్థిని ఆటోలో వెళ్లింది.

పై విఘ్నేశ్ అనే యువకుడు శనివారం మధ్యాహ్నం పెట్రోల్ దాడికి పాల్పడ్డాడు. విద్యార్థిని ఆమెను సెంచరీ ప్లైఉడ్ సమీపంలోని నిర్మానుష్య ప్రాంతానికి మాట్లాడదామని పిలిపించి పెట్రోల్ పోసి నిప్పంటించి పరారయ్యాడు. హైవేపై తీవ్రంగా గాయపడిన విద్యార్థినిని గుర్తించిన స్థానికులు కడప రిమ్స్కు తరలించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. విద్యార్థిని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు బద్వేల్ గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. అటు, ఈ ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అధికారులతో మాట్లాడి విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. గోపవరం మండలంలోని సెంచరీ ప్లైవుడ్ సమీపంలో పొదలచాటుకు తీసుకెళ్లిన విఘ్వేశ్ మరోసారి పెళ్లి ప్రస్తావన తీసుకురాగా, అందుకు విద్యార్థిని నిరాకరించింది. ఆవేశానికి లోనైన నిందితుడు విఘ్నేశ్ ప్లాన్ ప్రకారం తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ విద్యార్థినిపై పోసి నిప్పంటించాడు. అనంతరం అక్కడి నుంచి ప్రేమోన్మాది పరారయ్యాడు.

8వ తరగతి నుంచే తమ కుమార్తెను ప్రేమ పేరుతో నిందితుడు విఘ్నేశ్ వేధిస్తున్నాడని బాధితురాలి తల్లిదండ్రులు ఆరోపించారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 | హైదరాబాద్ సోమవారం 21 । అక్టోబర్ । 2024

## ఒకే రోజు 20 విమానాలకు బాంబు బెదిరింపులు..!





**న్యూఢిల్లీ-నవభూమి:** ఈ మధ్య కాలంలో ఎయిర్‌పోర్టులకు, విమానాలకు, ప్రభుత్వ కార్యాలయాలకు బాంబులు పెట్టామంటూ బెదిరింపు మెయిల్స్, కాల్స్ చేసేవారి సంఖ్య పెరిగిపోతున్నది. ఎప్పుడూ ఏదో ఒక చోట బాంబు బెదిరింపు కాల్స్ వస్తూనే ఉన్నాయి. తాజాగా ఇవాళ కూడా దేశంలో పలు విమానాలకు బాంబు బెదిరింపు కాల్స్ వచ్చాయి.ఒకే రోజు ఏకంగా 20 విమానాలకు బాంబు బెదిరింపు కాల్స్ రావడం గమనార్హం. ఆదివారం (అక్టోబర్ 20) ఒక్కరోజే దేశంలోని 20 విమానాలకు ఆయా విమానాల్లో బాంబులు పెట్టినట్లు బెదిరింపు కాల్స్ వచ్చాయి. ఈ విషయాన్ని పౌరవిమానయాన శాఖ వర్గాలు వెల్లడించాయి. బాంబు బెదిరింపు కాల్స్ నేపథ్యంలో సంబంధిత అధికారులు ఆయా విమానాల్లో తనిఖీలు చేసి బాంబులు లేవని నిర్ధారించినట్లు తెలిపారు.బెదిరింపు కాల్స్ అందుకున్న విమానాల్లో ఇండిగో, విస్తారా, ఎయిరిండియా, ఆకాశ ఎయిర్ విమానయాన సంస్థలకు చెందిన విమానాలు ఉన్నాయని పౌరవిమానయాన శాఖ వర్గాలు వెల్లడించాయి. బాంబు బెదిరింపు కాల్స్ వచ్చిన 20 విమానాల్లో ఆరు ఇండిగో విమానాలు, ఆరు విస్తారా, ఆరు ఎయిర్ ఇండియా విమానాలు ఉన్నట్లు తెలిపారు.

## సన్యాసిగా భారత్‌లో జీవిస్తున్న బంగ్లాదేశ్ వ్యక్తి.. ఎయిర్‌పోర్ట్‌లో అరెస్ట్



**పాట్నా: -నవభూమి:** బంగ్లాదేశ్ వ్యక్తి బౌద్ధ సన్యాసిగా భారత్‌లో జీవిస్తున్నాడు. పలు పేర్లతో పలు దేశాల పాస్‌పోర్ట్‌లు అతడి వద్ద ఉన్నాయి. థాయ్‌లాండ్ వెళ్లేందుకు ఎయిర్‌పోర్ట్‌కు వచ్చిన ఆ వ్యక్తిని సెక్యూరిటీ సిబ్బంది అనుమానించి అరెస్ట్ చేశారు. అతడ్ని ప్రశ్నించగా ఎనిమిదేళ్లుగా అక్రమంగా భారత్‌లో ఉంటున్నట్లు బయటపడింది. బంగ్లాదేశ్ పౌరుడైన బాబు జో బారువా అలియాస్ రాజీవ్ దత్తా, బీహార్‌లోని గయాలో ఎనిమిదేళ్లుగా ఉంటున్నాడు. బౌద్ధ సన్యాసిగా నటిస్తూ గయాలోని ఆశ్రమంలో నివసిస్తున్నాడు. శుక్రవారం థాయ్‌లాండ్ వెళ్లేందుకు గయా విమానాశ్రయానికి చేరుకున్నాడు. ఆ వ్యక్తిని అనుమానించిన భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. అతడ్ని ప్రశ్నించగా బంగ్లాదేశ్ జాతీయుడిగా తేలింది.

## వినియోగదారులకు షాకే.. త్వరలో భారీగా పెరగనున్న సీఎన్‌జీ ధర..!




**న్యూఢిల్లీ-నవభూమి:** సీఎన్‌జీ వాహనదారులకు త్వరలో షాక్ తగలబోతున్నది. రాబోయే రోజుల్లో సీఎన్‌జీ ధర రూ.4 నుంచి రూ.6 వరకు పెరగనున్నది. అయితే, ఎక్సైజ్ సుంకం తగ్గించడంతో పెరుగుతున్న సీఎన్‌జీ ధరలను నియంత్రించేందుకు ప్రయత్నిస్తున్నట్లుగా సంబంధితర వర్గాలు పేర్కొన్నాయి. సీఎన్‌జీ సరఫరాలో ప్రభుత్వం 20శాతం కోత విధించింది. న్యాచురల్ గ్యాస్ భారత్‌లోని అరేబియా సముద్రం నుంచి బంగాళాఖాతం వరకు భూగర్భం, సముద్ర గర్భం నుంచి పైపుల ద్వారా సరఫరా అవుతున్నది. సీఎన్‌జీ ఓ రకమైన ముడిపదార్థం. ఆటోమొబైల్స్, ఇండ్లలో వంట గ్యాస్‌ని ఉపయోగించేందుకు సీఎన్‌జీగా మారుస్తారు. గెలసీ ఫీల్డ్ నుంచి ఉత్పత్తి చేసిన గ్యాస్ నగరాల్లోని రిటైల్ గ్యాస్ సరఫరాదారులకు పంపిస్తారు. ఈ గ్యాస్ సరఫరాలో ఏటా ఐదుశాతం కోత విధిస్తూ వస్తున్నారు.

దేశీయ వంటగ్యాస్ సరఫరా నిలకడగా ఉన్నది. దాంతో పెరిగే అవకాశం లేదు. కానీ, సరఫరాదారులు తక్కువగా సరఫరా అవుతున్నందున సీఎన్‌జీని కొనుగోలు ఖరీదుకానున్నది. దాంతోనే రాబోయే రోజుల్లో ధరలు పెరగనున్నట్లు తెలుస్తున్నది. త్వరలోనే మహారాష్ట్ర, జార?ండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఆ తర్వాత ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ క్రమంలో పెరుగుతున్న ధరలను కట్టడి చేసేందుకు ప్రభుత్వం జీఎన్‌జీపై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. ముంబయి, ఢిల్లీతో పాటు పలు నగరాల్లోనూ సీఎన్‌జీపై ఆధారపడి వాహనాలు నడుస్తున్నాయి. ఈ క్రమంలో ధరల ప్రభావం ఓటర్లపై ప్రభావం పడకుండా చూడాలని ప్రభుత్వం భావిస్తుందని.. ఈ క్రమంలోనే సెంట్రల్ ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించే ఆలోచనలు ఉన్నట్లు చర్చ జరుగుతున్నది.

## మహారాష్ట్ర ఎన్నికలకు బీజేపీ తొలి జాబితా.. 99 మందిలో దేవేంద్ర ఫడ్నవీస్, చంద్రశేఖర్ పేర్లు




**ముంబై -నవభూమి:** త్వరలో జరుగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాను బీజేపీ విడుదల చేసింది.99 మంది అభ్యర్థులను ఆ పార్టీ ఆదివారం ప్రకటించింది. డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, మహారాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాన్కులే తొలి జాబితాలో ఉన్నారు. దేవేంద్ర ఫడ్నవీస్ నాగ్‌పూర్ సౌత్‌వెస్ట్ స్థానం నుంచి పోటీ చేయనుండగా, కమ్తీ నుంచి చంద్రశేఖర్ బరిలోకి దిగారు. ఘట్కోపర్ వెస్ట్ నుంచి రామ్ కదమ్, చిక్లి స్థానం నుంచి శ్వేతా మహాలే పాటిల్, భోకర్ సీటులో అశోక్ చవాన్ కుమార్తె శ్రీజయ, కంకవ్లీ నుంచి నితీష్ రాణే పోటీ చేయనున్నారు.కాగా, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా మూడోసారి విజయంతో హ్యాట్రిక్ సాధించిన బీజేపీ, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కూడా గెలిచేందుకు గట్టిగా కృషి చేస్తున్నది. మహాయుతి కూటమి ప్రభుత్వంలో భాగమైన సీఎం ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన, డిప్యూటీ సీఎం అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీతో కలిసి పోటీ చేయనున్నది. 288 మంది సభ్యులున్న మహారాష్ట్ర అసెంబ్లీకి ఒకే దశలో నవంబర్ 20న పోలింగ్ నిర్వహిస్తారు. నవంబర్ 23న ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు.

బామ్మను చంపి శివలింగానికి రక్తార్పణ.. ఆపై ఆత్మహత్యకు వ్యక్తి యత్నం %ఎబఝఋఅ ఝఋఎతీఅటఱఎవ% ఎ ఒక వ్యక్తి త్రిశూలంతో తన బామ్మను చంపాడు. ఇంటి పక్కనే ఉన్న శివాలయంలోని శివలింగానికి ఆమె రక్తాన్ని అర్పించాడు. ఆ తర్వాత ఇంటికి వచ్చి అదే త్రిశూలంతో పొడుచుకుని ఆత్మహత్యకు యత్నించాడు. మూఢ నమ్మకాల వల్ల ఆ వ్యక్తి నానమ్మను నరబలి ఇచ్చినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

## బామ్మను చంపి శివలింగానికి రక్తార్పణ.. ఆపై ఆత్మహత్యకు వ్యక్తి యత్నం

**ముంబై - నవభూమి:** ఒక వ్యక్తి త్రిశూలంతో తన బామ్మను చంపాడు. ఇంటి పక్కనే ఉన్న శివాలయంలోని శివలింగానికి ఆమె రక్తాన్ని అర్పించాడు. ఆ తర్వాత ఇంటికి వచ్చి అదే త్రిశూలంతో పొడుచుకుని ఆత్మహత్యకు యత్నించాడు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మూఢ నమ్మకాల వల్ల ఆ వ్యక్తి నానమ్మను నరబలి ఇచ్చినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. నన్‌కట్టి గ్రామానికి చెందిన 30 ఏళ్ల గుల్షన్ గోస్వామి తన నానమ్మ అయిన 70 ఏళ్ల రుక్మిణి గోస్వామితో కలిసి శివాలయానికి దగ్గరగా ఉన్న ఇంట్లో నివసిస్తున్నాడు. అతడు ప్రతిరోజూ ఆ శివాలయంలో పూజలు చేసేవాడు.కాగా, అక్టోబర్ 19న శనివారం సాయంత్రం గుల్షన్ తన నానమ్మ రుక్మిణిని త్రిశూలంతో పొడిచి చంపాడు. ఆ తర్వాత శివాలయానికి వెళ్లి శివలింగానికి ఆమె రక్తాన్ని అర్పించాడు.

# చైనా, తైవాన్ మధ్య యుద్ధమేఘాలు..




**న్యూఢిల్లీ-నవభూమి:** డ్రాగన్ దేశం మరోసారి కూన తైవాన్ మీదకు కత్తులు దువ్వుతోంది. మరోసారి ఇరు దేశాల మధ్య యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. చైనాకు పక్కనే ఉన్న పసికూనపై చైనా ఎందుకు ఈ తీరుగా వ్యవహరిస్తున్నదా అనేది అంతుబట్టని అంశం. మొత్తంగా ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీయగా.. ఇప్పుడు చైనా తైవాన్‌ల మధ్య కూడా యుద్ధం మొదలయ్యే అవకాశం కనిపిస్తోంది. దీంతో పరిస్థితులు ఎటువైపు వెళ్తాయో తెలియకుండా ఉంది. వాటికి వాతలే.. రూ.22వేల కోట్ల అదనపు ఆదాయం ఇప్పటికే యుద్ధం కోసం చైనా సిద్ధమైంది. అందులోభాగంగానే ఆరు రోజులక్రితం చైనా తైవాన్ చుట్టూ భారీ సైనిక విన్యాసాలు ప్రదర్శించింది. ఈ విన్యాసాలలో యుద్ధనౌకలు, ఫైటర్ జెట్‌లు పాల్గొన్నాయి. వీటిలో 25 విమానాలు, ఏడు నేవీ నౌకలు, మరో నాలుగు నౌకలు పాల్గొన్నట్లు తైవాన్ చెప్పింది. కొన్ని రోజుల క్రితం తైవాన్ అధ్యక్షుడు విలియం లై. చైనా చేస్తున్న తీవ్రంగా ప్రతిఘటిస్తామని అనౌన్స్ చేశారు. తమపై చైనా నియంత్రణను అంగీకరించేది లేదని వ్యాఖ్యలు చేశారు. దాంతో కోపానికి పోయిన చైనా ఈ సైనిక విన్యాసానికి దిగినట్లు తెలిసింది. ! ఈ క్రమంలో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ తన సైన్యానికి కీలక ఆదేశాలు ఇచ్చారు. తాజా ఆదేశాలతో తైవాన్, చైనా మధ్య మరోసారి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తే అవకాశాలు లేకపోలేదని తెలుస్తోంది. యుద్ధానికి సిద్ధం కావాలని జిన్‌పింగ్ తన సైన్యానికి ఆదేశాలు ఇవ్వడమే ఈ ఆందోళనకు కారణమైంది. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ రాకెట్ ఫోర్స్‌కు చెంది బ్రిగేడ్‌ను అధ్యక్షుడు జిన్‌పింగ్ ఇటీవల సందర్శించారు. ఈ సందర్భంగా యుద్ధానికి సిద్ధంగా ఉండాలని, ఆ మేరకు సన్నాహాలను ప్రారంభించాలని ఆదేశాలిచ్చారు. దళాలు పటిష్టమైన పోరాట సామర్థ్యాలను కలిగి ఉండేలా చూడాలన్నారు. దేశ భద్రతను కాపాడాలని పేర్కొన్నారు. దీంతో ఇరు దేశాల మధ్య మరోసారి యుద్ధం తప్పదన్న సంకేతాలు వెలువడ్డాయి. న్యూజిలాండ్ కు తొలి టెస్టు గెలుపు అమెరికా తర్వాత ఆర్థిక, రక్షణ రంగాల్లో చైనా బలంగా ఉంది. కానీ.. పక్కనున్న కూన అయిన తైవాన్ దేశంపై యుద్ధానికి తహతహలాడడం చర్చకు దారితీసింది. చైనాలోని కనీసం పదో వంతు కూడా బలం లేని తైవాన్ దేశంపై చైనా కూడా ఇంత మొండిగా వ్యవహరించడంపైనా ప్రపంచ దేశాలు వ్యతిరేకిస్తున్నాయి. మరోవైపు.. తైవాన్ చిన్న దేశమే అయినప్పటికీ చైనాతో ఢీ అంటే ఢీ అంటుండడం మరింత ఆసక్తిని రేపింది. ఏ బలాన్ని చూసుకొని అలా రెచ్చిపోతోందా..? అంత ధైర్యం ఎక్కడిదా అన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.

## మద్యం మజా...జస్ట్ మూడు రోజుల్లోనే ?



**న్యూఢిల్లీ-నవభూమి:** మందు తాగని వాడు ఏమై పుడతాడో మహాకవి గురజాడ అప్పారావు గారు ఎక్కడా చెప్పలేదు. ఆయన పొగ తాగని వాడు దున్నపోతై పుట్టున్ అని చెప్పి వదిలేశారు. సో మందు విషయంలో ఎవరి చాయిస్ వారికి ఇచ్చేశారు అన్న మాట. అయినా సరే పొగతాగని వాడే దున్నపోతై పుడితే మందు తాగని వాడు ఇంకా ఎలా పుడతారో అన్న కంగారూ భయాలు ఉంటాయి కదా. సో అలా మందుకు బానిస కానివారు ఎవరూ అన్న చర్చ ఉండనే ఉంది. ఇది కల్చర్, ఇది ఫ్యాషన్ ఇది ఒక నాగరికత. ఇది ఒక హాబీ. ఇలా ఎన్ని చెప్పుకున్నా కూడా మందు గ్లాస్ ని చూస్తే వచ్చే కిక్కే వేరు. వాటికి వాతలే.. రూ.22వేల కోట్ల అదనపు ఆదాయం దానికి మన రాజకీయ పార్టీల అధినేతలు కూడా బాగానే సహకరిస్తున్నారాయే. పొద్దల్లా కష్టపడి సాయంత్రం వేళకు ఇంత చుక్క వేసుకోవాలని ఉంటుంది కదా ఆ మందుని కూడా నాణ్యతతో ఇవ్వకుండా ఎలా అని ఎన్నికల వేళ గొంతు చించుకుని విపక్షాలు జనం ముందే చెప్పాయి. తాము అధికారంలోకి వస్తే నాణ్యమైన మందుని ఇస్తామని ప్రామిస్ కూడా చేశాయి. ఇపుడు ఇస్తున్నాయి. కూడా. విషయానికి వస్తే ఈ నెల 16 నుంచి ఏపీలో కొత్త లిక్కర్ పాలసీ రూపంలో తెరచుకున్న మందు షాపులు మహా కిక్కే ఇస్తున్నాయి. అవి లక్ష్మీ కళతో ఉట్టిపడుస్తున్నాయి. చూడాలి కానీ ప్రతీ షాపూ కిటకిటలాడుతోంది. అదేమి మోజో అదేమి వ్యామోహమో లేక అదేమి ఆకర్షణో తెలియదు కానీ మద్యం దుకాణాలు మాత్రం బ్రహ్మాండంగా కొత్త కళతో వెలిగిపోతున్నాయి. మరి మద్యం ద్వారా ఆదాయం ఎలా వస్తోంది. అమ్మకాలు ఎలా సాగుతున్నాయన్న ఆసక్తి ఉంటుంది. కదా ఈ లెక్కలు తీస్తే మందు కిక్కి ఒక్క లెక్కన షాకించ్చేలాగానే ఉందిట. కేవలం మూడు రోజుల వ్యవధిలో జరిగిన మద్యం అమ్మకాలు ఏపీవ్యాప్తంగా చూసుకుంటే కనుక అక్షరాలా 541 కోట్ల రూపాయలు జరిగాయని లెక్కలు చెబుతున్నాయి. అంటే సగటున రోజుకు నూటాభై నుంచి రెండు వందల కోట్ల దాకా మద్యం అమ్మకాలు జరిగాయన్న మాట. దసరా పండుగ వెళ్లిపోయింది అయినా కొత్త సరదా పండుగగా మారి మద్యం దుకాణాలకు కాసుల పంట కురిపిస్తోంది అని అంటున్నారు. ఇక కేవలం మూడు రోజుల వ్యవధిలో 7,843 మంది మద్యం వ్యాపారులు స్టాక్ ని తీసుకుని వెళ్ళారు అని అంటున్నారు. స్టాక్ అయిపోయింది అని ఒక్కసారి కాదు రెండు మూడు సార్లు తీసుకెళ్ళిన వ్యాపారులూ ఉన్నారు అంటే కనుక ఏ విధంగా మద్యం సేల్ అవుతుందో ఊహించుకోండి అనే అంటున్నారు. ఇక కొత్త లిక్కర్ పాలసీని అమలు చేసిన తరువాత చూస్తే కనుక ఇప్పటి వరకూ 6 లక్షల 77 వేల 511 కేసుల లిక్కర్ అమ్ముడైందని ఎక్సైజ్ శాఖ అధికార వర్గాల లెక్కలు చెబుతున్నాయి. అంతే కాదు ఇందులో చూస్తే కనుక ఒక లక్షా 94 వేల 261 కేసుల బీర్లు అమ్మడయ్యాయని చెబుతున్నారు. ఇక మందు షాపులను పక్కన పెడితే . రాష్ట్రంలోని బార్లకు కేవలం ఈ మూడు రోజులలోనే ఎక్సైజ్ శాఖ నుంచి 77 కోట్ల విలువైన అమ్మకాలు జరిపిందని కూడా అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఇదే తీరున మద్యం ఊపు కొనసాగితే ఏపీకి కాసుల పంటే అని చెబుతున్నారు. అంతా బాగానే ఉంది కదా ఇంతలా తాగుతున్నారు కదా మరి హెల్త్ సంగతి ఏంటి అంటే ఆ ఒక్కటీ అడక్కు అనే అనుకోవాలి. తాగేవాడు స్పృహ ఉండే తాగుతున్నాడు. అది వాడి బలహీనత. మరి దానిని సొమ్ము చేసుకుంటున్నారు అంటే ఏమో నైతికంగా తప్పు ఒప్పు చెప్పేవారు ఎవరు. అది అంతే. ఇది ఇంతే. దట్సాల్.

## మహా కుంభమేళాలో భక్తులకు ఏడంచెల భద్రత..



**ముంబై - నవభూమి:** కుంభమేళాలో పాల్గొనడం హిందువుల కల. జనవరి 13న మహా కుంభమేళా మొదలై.. ఫిబ్రవరి 26 వరకు సాగనున్నది. ప్రపంచం నలుమూలల నుంచి హిందువులు మహా కుంభమేళాకు తరలిరానున్నారు. ఇప్పటికే సన్నాహాలు మొదలయ్యాయి. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. మహా కుంభమేళాకు అంతర్జాతీయ స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు భారీ భద్రతా చర్యలు చేపడుతున్నారు. ఈ సారి ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఏడు అంచెల్లో భద్రత కల్పించనున్నారు. ఇందులో 37వేల మందికిపైగా పోలీసులను మోహరించనున్నారు. జాతర సమయంలో 10 రకాల భద్రతా కార్యకలాపాలను సైతం నిర్వహించనున్నారు. భక్తుల భద్రతపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు. కుంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు శరవేగంగా సన్నాహాలు జరుగుతున్నాయి. ఇటీవల, సీఎం యోగి స్వయంగా ప్రయాగ్‌రాజ్‌ను సందర్శించి మహా కుంభానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. భద్రతకు సంబంధించి అధికారులతో ముఖ్యమైన సమావేశం నిర్వహించి సన్నాహాలను సమీక్షించారు. ప్రతి స్థాయిలో భక్తుల భద్రతకు సంబంధించి కచ్చితమైన మార్గదర్శకాలు జారీ చేశారు. సీఎం యోగి ఆదేశాల మేరకు అధికారులు మహాకుంభానికి ఏడు అంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా తక్షణమే కాకుండా సకాలంలో స్పందించేలా ఏర్పాట్లుండాలని ఆదేశించారు.

ఏడంచెల భద్రత ఇలా..

కుంభోత్సవాలకు యూపీ ప్రభుత్వం ఏడెంచల భద్రత కల్పిస్తున్నది. తొలి రౌండ్‌లో ఆరిజిన్ పాయింట్ వద్ద తనిఖీలు చేపడుతారు. రెండోరౌండ్‌లో రైళ్లు, బస్సులు, ప్రైవేటు వాహనాలను తనిఖీ చేస్తారు. మూడోరౌండ్ రాష్ట్ర సరిహద్దుల వద్ద సమగ్రంగా తనిఖీలు జరుగుతాయి. నాల్గో రౌండ్‌లో జోన్ సరిహద్దులు, టోల్ ప్లాజాల వద్ద సోదాలు సాగుతాయి. ఐదోరౌండ్‌లో ప్రయాగ్‌రాజ్ కమిషనరేట్ సరిహద్దులో తనిఖీలు చేస్తారు. ఆరవ అంచెలో ఔటర్ ఫెయిర్ ఏరియాలో తనిఖీలు, ఏడో రౌండ్‌లో ఇంటీరియర్, ఐసోలేషన్ కార్డెన్ సెర్చ్‌లు కొనసాగుతాయి. 2025 మహా కుంభానికి హాజరయ్యే భక్తుల భద్రత కోసం మొత్తం 37,611 మంది పోలీసులు విధులు నిర్వర్తించనున్నారు. వీరిలో మహా కుంభమేళా ప్రాంతానికి 22,953 మంది పోలీసులు, కమిషనరేట్‌కు 6,887 మంది, జీఆర్‌పీకి చెందిన 7,771 మంది పోలీసులను నియమించనున్నారు.

అదే సమయంలో మహిళా భక్తుల భద్రత కోసం 1,378 మంది మహిళా పోలీసులను నియమించనున్నారు. గత కుంభమేళా కంటే ఈ సారి భారీ సంఖ్యలో పోలీసులను మోహరిస్తున్నారు. 2013 మహాకుంభమేళాలో 22,998 మంది పోలీసులను మోహరించగా.. గతంలో పోలిస్తే 14,713 మందిని అదనంగా నియమించనున్నారు. 2019 అర్ధ కుంభ్‌మేళాలో 27,550 మంది పోలీసులతో పోలిస్తే 10,061 మంది పోలీసులను అదనంగా వినియోగిస్తున్నారు. ఇందులో సివిల్ పోలీసులు 18479 మంది, మహిళా సిబ్బంది 1,378 మంది, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది 1,405 మందిని వినియోగించనున్నారు. ఇక సాయుధ పోలీసులు 1158, మౌంటెడ్ పోలీస్ 146 మంది, రవాణా శాఖ నుంచి 230 మంది, ఎల్ఐయుకు 510 మంది, వాటర్ పోలీస్ 340 మంది, హోంగార్డులు 13,965 మందిని మోహరిస్తారు. ఇంటెలిజెన్స్ యూనిట్ నిమిషానికో నివేదిక అందించనున్నది.

భద్రత వ్యూహం సిద్ధం

మహాకుంభ్ 2025 భద్రత పరంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, నిర్భయంగా యాత్రను పూర్తి చేసుకొని తిరిగి వెళ్లేలా ఏర్పాట్లు చేశారు. క్రౌడ్ మేనేజ్‌మెంట్‌తో పాటు, ప్రయాగ్‌రాజ్‌కు చేరుకునే ప్రతి వ్యక్తి కార్యకలాపాలకు సంబంధించి భద్రతా సిబ్బంది పూర్తి నిఘా వేసి ఉంచనున్నారు. వివిధ విభాగాల పోలీసులు స్థానిక నిఘా విభాగాలతో నిరంతరం టచ్‌లో ఉంటూ పర్యవేక్షిస్తారు. కుంభమేళ సమయంలో 10 రకాల బందోబస్తును కూడా నిర్వహిస్తారు. దీంతో భక్తులు అడుగడుగునా రక్షణ లభించనున్నది. ఇంటెలిజెన్స్ ఆధారిత ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ అండ్ కమాండ్ సెంటర్ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో కూడిన సీసీటీవీ కెమెరాల ద్వారా ఫొటోలు, గుర్తింపు, టీఎస్‌పీ (టెక్నికల్ సర్వీస్ ప్రొవైడర్) ద్వారా పర్యవేక్షణ జరుగనున్నది.

## ఢిల్లీ ఐఏఎస్ కోచింగ్ ఇన్‌స్టిట్యూట్ ఘటనపై రేపు 'సుప్రీం' విచారణ..!



**న్యూఢిల్లీ -నవభూమి:** దేశ రాజధాని ఢిల్లీలోని ఓ ఐఏఎస్ కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో ముగ్గురు విద్యార్థుల మృతికి సంబంధించిన కేసుపై సర్వోన్నత న్యాయస్థానం విచారణ చేపట్టనున్నది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ధర్మాసనం సోమవారం విచారణ జరుపనున్నట్లు కోర్టు వెబ్‌సైట్ పేర్కొంది. సెప్టెంబర్ 20న కోచింగ్ సెంటర్ తరహా ఘటనలను నిరోధించేందుకు తీసుకున్న మధ్యంతర చర్యలను వివరించాలని.. మరణాలకు కారణాలపై దర్యాప్తు చేయాలని కేంద్ర ప్రభుత్వం నియమించిన ఉన్నతస్థాయి కమిటీని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఢిల్లీలోని ఓల్డ్ రాజేంద్రనగర్‌లో జూలై 27న సంభవించిన వరదల కారణంగా రావూస్ అకాడమీ బేస్‌మెంట్‌లో మునిగి ముగ్గురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు.ముగ్గురు యూపీఎస్సీకి సిద్ధమవుతున్నారు. మృతుల్లో తెలంగాణకు చెందిన తాన్యా సోని, కేరళకు చెందిన నవీన్ డాల్విన్, యూపీకి చెందిన శ్రేయా యాదవ్ ఉన్నారు. ఈ ఘటనపై ఆగస్టు 5న సుప్రీంకోర్టు విచారణ జరిపిన విషయం తెలిసిందే. విచారణ సమయంలో కోచింగ్ సెంటర్లు డెత్ ఛాంబర్లుగా మారాయని.. ఈ ఘటన అందరి కళ్లు తెరిపించేలా ఉందని వ్యాఖ్యానించింది. కోచింగ్ ఇన్‌స్టిట్యూట్లు భద్రతా ప్రమాణాలు, గౌరవప్రదమైన జీవితానికి సంబంధించిన ప్రాథమిక నిబంధనలకు పూర్తి అనుగుణంగా ఉండే వరకు ఆన్‌లైన్‌లో నిర్వహించాలని ఆదేశించింది. వాస్తవానికి దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే అభ్యర్థుల జీవితాలతో కోచింగ్ సెంటర్లు ఆటలాడుకుంటున్నట్లు విమర్శలున్నాయి. ఈ ఘటనపై ఢిల్లీ ప్రభుత్వానికి సీఎస్ నివేదికను సమర్పించారు.రాజేంద్ర నగర్‌లోని రావూస్ కోచింగ్ ఇనిస్టిట్యూట్ డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా బ్లాక్ చేసిందని.. ఇన్‌స్టిట్యూట్‌లో రెస్క్యూ సిస్టమ్ లేదని పేర్కొన్నారు. కోచింగ్ సెంటర్ నడుస్తున్న భవనం పార్కింగ్ ఎత్తు చుట్టుపక్కల ఆస్తుల కంటే తక్కువగా ఉందని నివేదిక తెలిపింది. భారీ వరద రాకుండా పార్కింగ్ ప్రాంతం, గ్రౌండ్‌ఫ్లోర్‌లోకి వర్షపు నీరు చేరకుండా ప్రహరీ గోడలు ఏర్పాటు చేశారన్నారు. వరదలతో నీరు ప్రహరీ గోడలను దాటి గ్రౌండ్ ఫ్లోర్‌లోకి వచ్చిందని.. ఇందులో ముగ్గురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయినట్లుగా ఎండీసీ నివేదిక పేర్కొంది. ఢిల్లీ హైకోర్టులోనూ ఈ అంశంపై విచారణ జరిగింది. విద్యార్థుల మృతిపై తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మన్మోహన్ నేతృత్వంలోని బెంచ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసింది.

## మేం కేవలం ఐదు సీట్లు మాత్రమే అడుగుతున్నాం : ఆర్పీఐ అధ్యక్షుడు రాందాస్ అథవాలే




**న్యూఢిల్లీ-నవభూమి:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అక్కడి రాజకీయాల్లో వేడి రాజుకుంది. అధికార, ప్రతిపక్ష పార్టీలు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వ్యూహ, ప్రతివ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నాయి. అధికార మహాయుతి, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటములలోని పార్టీల మధ్య సీట్ల పంపకంపై కసరత్తు ముమ్మరంగా సాగుతోంది. ఈ నేపథ్యంలో మహాయుతిలో భాగమైన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు, కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే కీలక వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో తాము ఎక్కవ సీట్లు కోరడం లేదని, కేవలం ఐదు సీట్లు మాత్రమే అడుగుతున్నామని అన్నారు. అయితే ఈ ఎన్నికల్లో కూటమి గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేస్తే మాత్రం రాష్ట్రంలో తమకు ఒక మంత్రి పదవి కావాలని కోరుతున్నామని ఆయన చెప్పారు. ఈ విషయమై తాము ఇవాళ ఉదయం మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో, ఇతర బీజేపీ నేతలతో చర్చించామని చెప్పారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రమేగాక వచ్చే మహానగర పాలక ఎన్నికల్లో, జిల్లా పంచాయతీ ఎన్నికల్లో కూడా తమకు కావాల్సినన్ని సీట్లు దక్కుతాయని అథవాలే ఆశాభావం వ్యక్తంచేశారు.కాగా, మహారాష్ట్రలో నవంబర్ 20న ఒకే విడతలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. నవంబర్ 23న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో అధికార కూటమి పార్టీలకు ప్రతికూలంగా ఫలితాలు రావడంతో ప్రతిపక్ష కూటమి గెలుపుపై ధీమాగా ఉన్నది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in


## కాంగ్రెస్‌ను వీడిన నేత యూ టర్న్.. పుట్టుకతోనే కాంగ్రెస్ వాడినంటూ ట్విస్ట్

**న్యూఢిల్లీ-నవభూమి:** హర్యానా మాజీ మంత్రి కెప్టెన్ అజయ్ సింగ్ యాదవ్ రెండు రోజుల కిందట కాంగ్రెస్ పార్టీని వీడారు. పార్టీ అధ్యక్ష పదవి నుంచి సోనియా గాంధీ వైదొలగిన తర్వాత తన పట్ల నీచంగా వ్యవహరించారని ఆరోపించారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సభ్యత్వంతోపాటు ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీ) విభాగం చైర్మన్ పదవికి కూడా గురువారం ఆయన రాజీనామా చేశారు.కాగా, కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన అజయ్ సింగ్ యాదవ్ శనివారం యూ టర్న్ తీసుకున్నారు. పుట్టుకతోనే తాను కాంగ్రెస్ వాదినని, తన చివరి శ్వాస వరకు అదే విధంగా ఉంటానని తెలిపారు. గతాన్ని మరిచి పార్టీ కోసం పని చేయాలని తన కుమారుడు, మాజీ ఎమ్మెల్యే చిరంజీవి రావు తనకు చెప్పినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం వరుస ట్వీట్లు చేశారు.38 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి తాను సేవ చేశానని, పార్టీలో తన సత్తా చాటానని అజయ్ సింగ్ యాదవ్ తెలిపారు. నెహ్రూ-గాంధీ వంశంతో తన కుటుంబానికి 70 ఏళ్లకు పైగా అనుబంధం ఉందని చెప్పారు. 'నా నాయకులు దివంగత రాజీవ్ గాంధీ, సోనియా గాంధీతో కలిసి పనిచేశా. నా పట్ల వారి అభిమానాన్ని మరిచిపోలేను. నేను పుట్టుకతో కాంగ్రెస్ వాదిని. నా చివరి శ్వాస వరకు కాంగ్రెస్ వాదిగానే ఉంటా' అని పేర్కొన్నారు.మరోవైపు ఓబీసీ శాఖ కోసం తాను చేసిన కృషిని కాంగ్రెస్ హైకమాండ్ మెచ్చుకోలేదని, అందుకే కలత చెందినట్లు అజయ్ సింగ్ యాదవ్ తెలిపారు. కొన్ని పరుష పదాలు ఈ కఠినమైన నిర్ణయం తీసుకునేలా చేశాయని చెప్పారు.



## ఈ చట్టాలతో ప్రజలకు న్యాయం చేరువవుతుందా?

బ్రిటిష్ వారు నిష్క్రమించి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మన ఊరు హెడ్ కానిస్టేబుల్ మారతాడా అన్న అనుమానం కన్యాశుల్కం నాటకంలో ఒక జట్కాబండి వాడు వ్యక్తం చేశాడు. దేశంలో ఎవరు అధికారంలోకి వచ్చినా వ్యవస్థల స్వభావం మారదనే చారిత్రక సత్యం ఈ వాక్యాల్లో ప్రస్ఫుటమయింది. న్యాయవ్యవస్థ పలుకుబడి గల వారికి అనుకూలంగా మారడం, సాక్ష్యాలను తారుమారు చేయడం గురించి వందేళ్ల క్రితమే గురజాడ తన కన్యాశుల్కం నాటకంలో చెప్పారు. సమాజంలో శక్తిమంతులే చివరకు గెలుపు సాధిస్తారని ఆయన స్పష్టం చేశారు. కన్యాశుల్కం రాయడానికి ముందే 1825లో మెకాలే తొలి భారతీయ శిక్షా స్మృతిని రూపొందించారు. 1872లో జేమ్స్ స్టీఫెన్ భారతీయ సాక్ష్యాధార చట్టాన్ని లిఖించారు. రాజ్యాంగాన్ని లిఖించుకున్న ఏడు దశాబ్దాల తర్వాత స్వతంత్ర భారతంలో తొలిసారి మనం రూపొందించుకున్న కొత్త నేర చట్టాలు ఎంత వరకు ఆధునిక నాగరిక సమాజానికి, ప్రజాస్వామ్య ఆకాంక్షలకు అనుగుణంగా ఉన్నాయన్న విషయంపై ఇప్పుడు సర్వత్రా చర్చలు జరుగుతున్నాయి.జూలై 1 నుంచి అమలులోకి వచ్చిన ఈ నేర చట్టాల ప్రధాన లక్ష్యం పారదర్శకత, జవాబుదారీ విధానం, సమర్థత, ఆధునికీకరణను ప్రవేశపెట్టడం ద్వారా ప్రజలకు న్యాయాన్ని చేరువగా చేర్చడమే అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ప్రజలను శిక్షించడానికి తాము ప్రాధాన్యతనీయడం లేదని, వారికి న్యాయం అందించడమే తమ ప్రాధాన్యత అని ఆయన అన్నారు. అయితే ఈ చట్టాల ఉద్దేశాలు మాత్రం వలసవాద మనోభావాలనే ప్రతిఫలిస్తున్నాయని, చాల చోట్ల భాషను మార్చారు కాని సారాన్ని మార్చలేదని అనేకమంది న్యాయ, రాజ్యాంగ నిపుణుల నుంచి వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి.స్వాతంత్ర్య పూర్వం మహాత్మాగాంధీ, లోకమాన్య తిలక్ వంటి స్వాతంత్ర్య సమర యోధుల్ని ఐపీసీలోని సెక్షన్ 124 ఏ ప్రకారం రాజద్రోహ నేరం క్రింద అరెస్టు చేసి నిర్బంధించారు. 'నేటి కాలానికి అనుగుణంగా లేని అలాంటి వలస వాద చట్టాలు మనకు అవసరమా?' అని రెండేళ్ల క్రితం అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీరమణ ప్రశ్నించడమే కాదు, సెక్షన్ 124ఏ అమలును నిలిపివేస్తూ చరిత్రాత్మక తీర్పును వెలువరించారు. అప్పటి నుంచీ దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో ఈ సెక్షన్‌ను అమలు చేయడం ఆగిపోయింది. జూలై 1 నుంచి అమలులోకి వచ్చిన భారతీయ న్యాయసంహితలో సెక్షన్ 124ఏను అయితే తొలగించారు కాని దాని స్థానంలో సెక్షన్ 152ను ప్రవేశపెట్టారని, ఈ సెక్షన్‌లో గతంలోని రాజద్రోహ క్లాజు కంటే ఎక్కువ కఠినమైన, ప్రమాదకరమైన నిబంధనలున్నాయని, పైగా శిక్షను మూడేళ్లనుంచి ఏడేళ్లకు పెంచారని పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ (పియుసిఎల్) తెలిపింది.కొత్త నేరచట్టాల్లో వలసవాదం కాలం నాటి కంటే ఎక్కువ క్రూరమైన, ప్రజా వ్యతిరేకమైన నిబంధనలను చేర్చారని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కూడా ఆందోళన వ్యక్తం చేసింది. ఇవాళ రాజద్రోహం అన్న పదానికి అర్థం లేకపోయినా దేశ ద్రోహాన్ని మాత్రం తీవ్రంగా పట్టించుకోవాలని, దేశ సమగ్రత, సమైక్యత, సార్వభౌమికతకు ఎవరు నష్టం కలిగించినా చర్యలు తీసుకోవాల్సిందేనని కేంద్రం వాదించవచ్చు కాని సెక్షన్ 124ఏను దుర్వినియోగపరిచినట్లే, సెక్షన్ 152ను కూడా దుర్వినియోగపరచరన్న హామీ ఎవరు ఇవ్వగలరు? గతంలో ముఖ్యమంత్రి ఇంటి ముందు హనుమాన్ చాలీసాను పఠించడాన్ని కూడా రాజద్రోహం క్రింద పరిగణించినట్లు ప్రజలు వ్యక్తం చేసే ఏ నిరసనను అయినా దేశ ద్రోహం క్రింద పరిగణించరన్న గ్యారంటీ ఉన్నదా? 'దేశ భద్రతా ప్రయోజనాలు, సమగ్రత గురించి మాత్రమే కాదు, ప్రజల పౌర హక్కుల గురించి కూడా న్యాయస్థానానికి అవగాహన ఉన్నది. ఈ రెండింటి మధ్యా సమతుల్యం పాటించడం అవసరం. అది చాలా క్లిష్టమైన పని' అని జస్టిస్ రమణ తన తీర్పులో కొన్ని ముఖ్యమైన వ్యాఖ్యలు చేశారు. ఈ సమతుల్యం పాటించగలిగిన పరిపక్వత మన వ్యవస్థలకు ఉన్నదా అన్నదే చర్చనీయాంశం.కొత్త నేర చట్టాల్లో రాజద్రోహం తన పేరును, సెక్షన్‌ను మార్చుకుని ప్రవేశించడం, ఊపా, మోకా వంటి ఉగ్రవాద చట్టాలు వేరుగా కాకుండా తొలిసారి ఐపీసీలో భాగం కావడం, ఎన్‌కౌంటర్ మరణాలను, కస్టడీ మరణాలను నిర్వచించకపోవడం, పోలీసులకు జవాబుదారీ విధానం, బాధ్యతను నిర్ణయించకుండా, వారు అధికార దుర్వినియోగానికి విచ్చలవిడిగా పాల్గొనేందుకు మరింత వీలు కల్పించడం, సెక్షన్ 187 క్రింద పోలీసు కస్టడీ రిమాండ్ కాలాన్ని 15 రోజుల నుంచి 90రోజుల వరకు పెంచే అవకాశం ఉండడం విమర్శలకు తావిస్తున్నాయి. సెక్షన్ 113 క్రింద టెర్రరిస్టు చట్టం పోలీసులకు ఊపా కంటే విచ్చలవిడి అధికారాలను కల్పిస్తోందని న్యాయనిపుణులు అంటున్నారు. జస్టిస్ మాలిమత్ నుంచి మాజీ హోం సెక్రటరీ పద్మనాభయ్య వరకు ఎందరో సూచించిన పోలీసు సంస్కరణలను కొత్త నేర చట్టాల విషయంలో పరిగణనలోకి తీసుకున్నట్లు దాఖలాలు లేవు. ఊపా క్రింద అనేకమంది మేధావులు, విద్యార్థులు, ఆదివాసీలు, ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారందర్నీ ఏళ్లతరబడి విచారణ లేకుండా జైలులో బంధించడం, చివరకు 3శాతం మందికి కూడా శిక్ష పడకపోవడం గురించి మానవ హక్కుల సంఘాలు అనేక సందర్భాల్లో ప్రస్తావించాయి. కొత్త నేరాల చట్టాల్లో కూడా నిర్విచక్షణగా అరెస్టులు చేయకుండా పోలీసు అధికారులపై ఆంక్షలు విధించే నిబంధనలు ఏమీ లేవు. ఒక ఖైదీ జైలు శిక్షను తగ్గించాలంటే కేంద్ర ప్రభుత్వ ఆమోదం ఉండాల్సిందేనన్న సెక్షన్ చేర్చడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా కనిపిస్తోంది. విద్వేష నేరాలు, మూక ఊచకోత అన్న పదాలకు ఈ చట్టాల్లో తావివ్వకపోవడం కూడా విమర్శలకు తావిస్తోంది. 'బెయిల్ అనేది నిబంధన కావాలి, జెయిల్ అనేది మినహాయింపు కావాలి, నేరం రుజువుకానంతవరకూ ఎవరైనా అమాయకుడే' అన్న కనీస మౌలిక సూత్రాలకు కొత్త నేర చట్టాలు కూడా తిలోదకలిచ్చాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.అయినప్పటికీ కొత్త నేర చట్టాల్లో చెప్పుకోదగ్గ మార్పులు లేకపోలేదు. మహిళలు, పిల్లల సంరక్షణకు సంబంధించి ఎన్నో చర్యల్ని చేపట్టారు. చిన్న చిన్న నేరాలు చేసిన వారితో జైళ్లను నింపకుండా కమ్యూనిటీ సేవను ఒక శిక్షగా చేర్చారు. శాస్త్ర సాంకేతిక రంగాలకు నేర విచారణలో కీలక పాత్రను పోషించారు. డిజిటల్, ఎలెక్ట్రానిక్ సాక్ష్యాలకు ప్రాధాన్యత కల్పించారు. ఫోరెన్సిక్ సైన్స్‌కు ప్రాధాన్యత నిచ్చారు. ఖైదీల పరివర్తన, పునరావాసానికి వీలు కల్పించారు. సాక్షులకు భద్రత కల్పించాలని పేర్కొన్నారు. కాని వీటన్నింటినీ ఎలా చేయాలో మాత్రం వివరించలేదు. పోలీసు కస్టడీలో హింసించకుండా టెక్నాలజీ ద్వారా నేర విచారణ జరిపించాలంటే పోలీసులకు శిక్షణ అవసరం. వారికే కాదు, న్యాయవాదులకూ, ప్రాసిక్యూటర్లకూ ఆధునిక టెక్నాలజీ వినియోగంలో శిక్షణ నీయాల్సిన అవసరం ఉన్నది.


# ప్రజలను రక్షించే సాహస వీరులు పోలీసులు



**అక్టోబర్ 21 పోలీసు అమరవీరుల సంస్మరణ దినం**

విదేశీ అరాచక శక్తులనుండి, శత్రుమూకల నుండి ఉగ్రవాదుల నుండి మన దేశాన్ని రక్షించే మొనగాళ్లు మన సైనికులు. దేశం లోపల ప్రజల శాంతి భద్రతలను సంరక్షిస్తూ ప్రజల జీవితాలకు, ఆస్తులకూ రక్షణ కల్పిస్తూ, నేరాలు, విధ్వంసాలూ జరక్కుండా పౌరులను, వారి ఆస్తులను రక్షించడం, నేరాలను నిరోధించడం, దర్యాప్తు చేయడం, వారి అధికార పరిధిలో చట్టాలు, నిబంధనలను అమలు చేయడం, గుంపు నియంత్రణ, రాత్రిళ్ళు పెట్రోలింగ్, అత్యవసర కాల్‌లు, సంఘటనలకు ప్రతిస్పందించడం, నేరాలను పరిశోధించడం, అనుమానితులను ఇంటర్వ్యూ చేయడం, సాక్ష్యాలను సేకరించడం, అరెస్టులు చేయడం, కోర్టులో సాక్ష్యమివ్వడం వంటివే కాకుండా తుఫానులు, వరదలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు వాటి నుండి పౌరులను కాపాడే ధైర్యవంతులు, సాహస వంతులే పోలీసులు. వారి సేవలు గురించి చెప్పడం అంత సులభం కాదు. వీళ్ళు వివిధ సందర్భాలలో ప్రజల ధన,మాన, ప్రాణాలను కాపాడుతారు. ఎండ , వాన, పగలు, రాత్రనే తేడా లేకుండా ఇరవై నాలుగు గంటలూ కంటిమీద కునుకు లేకుండా వారి కుటుంబాలకు దూరంగా, వ్యక్తిగత సంతోషాలను కూడా పక్కకు పెడుతూవిధులు నిర్వహిస్తారు. వారి విధి నిర్వహణలో భాగంగా ఎందరో అసువులు బాసారు. ఇటువంటి పోలీసుల అమరవీరులను స్మరించుకుంటూ వారి త్యాగాలను గుర్తు చేసుకునే రోజే పోలీసు అమరవీరుల సంస్మరణ దినం. దీనిని ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 న జరుపుకుంటారు.

ఈ రోజు ప్రాముఖ్యత :




సరిహద్దు భద్రతాదళం, ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ వంటి ప్రత్యేక భద్రతాదళాలు ఏర్పడక ముందు సరిహద్దులను రక్షించే బాధ్యతను కేంద్ర రిజర్వు పోలీస్ ఫోర్స్ (సి.ఆర్.పి.ఎఫ్) బలగాలు నిర్వర్తించేవి. 1959వరకు టిబెట్‌తో భారతదేశం యొక్క 2,500 మైళ్ల పొడవైన సరిహద్దును నిర్వహించడానికి పోలీసు సిబ్బంది బాధ్యత వహించేవారు. మిలటరీ ఎత్తుగడలకు చైనా సరిహద్దులోని భారత భూభాలైన లడఖ్, సియాచిన్ ప్రాంతాలు కీలకమైనవి. లడఖ్ నుండి మూడు గూఢచార పార్టీలు లానక్ వైపు వెళ్లారు. అయితే ఈ పార్టీలలో రెండు మా త్రమే తిరిగి వచ్చాయి. మరుసటి రోజు ఉదయం, ఇంటెలిజెన్స్ బ్యూరో మరియు సి.ఆర్.పి.ఎఫ్ వ్యక్తులతో కూడిన 20 మంది సిబ్బంది తప్పిపోయిన పార్టీ కోసం వెతకడానికి డి.సి.ఐ.ఒ శ్రీ కరమ్ సింగ్ నాయకత్వంలో మిగతా సిబ్బంది అంతా కాలినడకన అనుసరించగా వారు గుర్రంపై వెళ్లారు. చైనా రక్షణ బలగాలు సియాచెన్ భూభాగాన్ని ఆక్రమించేందుకు మధ్యాహ్నం సమయంలో, చైనా సైన్యం కాల్పులు జరిపింది. కవర్ లేకుండా ఉన్న సింగ్ పార్టీపై గ్రెనేడ్లు విసిరింది. సీఆర్పీఎఫ్ దళం హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో దీటుగా ఎదురొడ్డి పోరాడింది. ఆ పోరాటంలో పది మంది భారత జవాన్ల ప్రాణాలను కోల్పోయారు. ఏడుగురిని బంధించారు. మిగిలిన వ్యక్తులకు గాయాలయ్యాయి, వారు అదృష్టవశాత్తూ తప్పించుకోగలిగారు. ఈ ఘటనలో పది మంది మృతి చెందగా, మరో ఏడుగురికి గాయాలయ్యాయి, తర్వాత వారిని ఖైదీలుగా తీసుకున్నారు. పూర్తి మూడు వారాల తర్వాత మాత్రమే చైనీయులు అమరవీరుల మృతదేహాలను దేశానికి అప్పగించారు. హాట్ స్ప్రింగ్స్ అంటే వేడి నీటిబుగ్గ అని అర్థం. కానీ భారత జవాన్ల రక్తం తడిచిన హాట్ స్ప్రింగ్స్ నెత్తుటి బుగ్గగా మారి పవిత్రస్థలంగా రూపు దిద్దుకుంది. అనంతరం లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్‌లో పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. దేశాన్ని చుట్టుముట్టిన విస్తృతమైన ఆగ్రహంతో పాటు, చివరి వరకు పోరాడిన వీర జవాన్లకు అఖండమైన కృతజ్ఞతలు వ్యక్తమయ్యాయి. జనవరి 1960లో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌ల వార్షిక సమావేశంలో దేశవ్యాప్తంగా విధినిర్వహణలో అసువులుబాసిన పోలీసులను స్మరిస్తూ ప్రతి ఏడాది అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటించడం ఈ పవిత్ర స్థలం నుంచే ఆరంభమైంది.


**పోలీసు స్మారక చిహ్నం:**

దేశంలోని పోలీసు సిబ్బంది త్యాగాలు, జాతీయ భద్రతతోపాటు సమగ్రత పరిరక్షణలో వారు పోషిస్తున్న కీలక పాత్రకు గుర్తింపుగా న్యూఢిల్లీలోని చాణక్యపురిలో నిర్మించిన జాతీయ పోలీసు స్మారక చిహ్నాన్ని (ఎన్‌పిఎం) ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ 2018లో పోలీసు సంస్మరణ దినోత్సవం నాడు జాతికి అంకితం చేశారు. ఈ స్మారక చిహ్నం పోలీసు బలగాలకు జాతీయ గుర్తింపు నివ్వడంతోపాటు ఆత్మగౌరవం, ఐక్యతా సంకల్పం, ఉమ్మడి చరిత్ర, కర్త్యవ దీక్ష స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది. దేశ రక్షణలో ప్రాణాలు పణంగా పెట్టే వారి అంకిత భావాన్ని మరింత పటిష్టం చేస్తుంది. ఈ స్మారక చిహ్నంలో భాగంగా మధ్యలో 'ప్రధాన శిల్పం'తోపాటు 'వాల్ ఆఫ్ వాలర్' (పరాక్రమ కుడ్యం), మ్యూజియం కూడా ఏర్పాటు చేశారు. ప్రధాన శిల్పం 30 అడుగుల ఎత్తయిన ఏకఖండ గ్రానైట్ సమాధి రూపంలో నిర్మితమైంది. ఈ శిల్పం పోలీసు సిబ్బంది శక్తిసామర్థ్యాలతోపాటు వారిలో మొక్కవోని దీక్షను, నిస్వార్థ సేవాభావాన్ని సూచిస్తుంది. అలాగే అమర వీరుల పేర్లు చెక్కిన 'పరాక్రమ కుడ్యం' స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచి విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు సిబ్బంది ధైర్యసాహసాలకు, త్యాగానికి సుస్థిర ప్రతీకగా నిలుస్తుంది. మరోవైపు పోలీసు వ్యవస్థ పరిణామం, దేశవ్యాప్తంగా ఆ వ్యవస్థ పనితీరును ప్రదర్శించేదిగా మ్యూజియంను రూపుదిద్దారు. ఈ స్మారక చిహ్నం ఒక యాత్రాస్థలం మాత్రమేగాక పోలీసు సిబ్బందితోపాటు పౌరులకూ గౌరవప్రద ప్రదేశం.

**జనక మోహన రావు దుంగ**
**8247045230**

### అసలేంటి జీవో 29.. గ్రూప్ 1 అభ్యర్థుల ఆందోళనలకు కారణం అదేనా..?

# సుప్రీంకోర్టు నిర్ణయంపై ఉత్కంఠ




జీవో 29ను రద్దు చేయాలంటున్న గ్రూప్ వన్ అభ్యర్థులు.. పాత జీవో 55 ప్రకారమే పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. అటు ప్రభుత్వం మాత్రం నిబంధనలపై వెనక్కి తగ్గేదే లేదంటోంది. జీవో 29 ప్రకరామే పరీక్షలు ఉంటాయని చెబుతోంది. ఇంతకూ జీవో 29 వర్సస్ 55 వివాదం ఏంటి..? ఏ జీవోలో ఏముంది..? హైకోర్టు క్లియరెన్స్ ఇవ్వడంతో సోమవారం నుండి గ్రూప్-1 పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది ప్రభుత్వం. అటు విద్యార్థులు మాత్రం పట్టువీడ్డం లేదు. ప్రభుత్వం రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయడం లేదంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో సుప్రీంకోర్టు ఏం చెబుతుందోనన్న ఆసక్తి నెలకుంది. ఈ నేపథ్యంలో ఈ జీవో వివాదం ఏంటనే చర్చ మొదలయింది.2024లో జీవో 29 తెచ్చిన రేవంత్ ప్రభుత్వం..

కేసీఆర్ ప్రభుత్వం 2022లో జారీ చేసిన గ్రూప్-1 నోటిఫికేషన్‌ను కోర్టు తీర్పుతో 2024 రద్దు చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. ఆ సమయంలో కొత్త నోటిఫికేషన్‌ను జారీ చేస్తూ..జీవో 29ను తీసుకువచ్చింది. గత ప్రభుత్వం అమలు చేసిన జీవో 55లో 1:50 నిష్పత్తిలో మెయిన్స్‌లో అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఈ క్రమంలో 40 శాతం అభ్యర్థులను మెరిట్ ప్రకారం ఎంపిక చేస్తే.. 60 శాతం అభ్యర్థుల ఎంపికలో రిజర్వేషన్లను వర్తింపు చేస్తారు. దీంతో మెరిట్ ఉన్న రిజర్వుడు అభ్యర్థులు ఓపెన్ కోటాలో ఎంపికవుతారు. మెరిట్ తక్కువ ఉన్న అభ్యర్థులకు..రిజర్వుడు కేటగిరిలో అవకాశం లభిస్తోంది. దీనివల్ల అటు ఓపెన్ కోటాలోనూ..ఇటూ రిజర్వుడు కోటాలో కూడా రిజర్వేషన్లు ఉన్న అభ్యర్థులకు ప్రయోజనం కలుగుతుంది.జీవో 29తో అవకాశాలు కోల్పోతామంటున్న రిజర్వుడు అభ్యర్థులు

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 29 ప్రకారం..రిజర్వేషన్లతో సంబంధం లేకుండా మెయిన్స్‌లో మెరిట్ ప్రకారం అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. ఉద్యోగాల కేటాయింపులోనే రిజర్వేషన్లు వర్తింపు జేస్తారు. అందువల్ల ఓపెన్ కేటగిరీలో ఎంపికైన రిజర్వుడు అభ్యర్థులను కూడా రిజర్వేషన్ కేటగిరీ కిందనే పరిగణిస్తున్నారు. దీనివల్ల రిజర్వుడ్ కేటగిరీలో ఉన్నవారికి తీవ్ర అన్యాయం జరుగుతోందని అభ్యర్థుల వాదన.రిజర్వుడ్ అభ్యర్థులకు సంబంధించి రాజ్యాంగ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రభుత్వం ఈ జీవోను తీసుకువచ్చిందని ఆరోపిస్తున్నారు అభ్యర్థులు. తమ పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీర్పు వచ్చేవరకూ పరీక్షను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తున్నారు. అటు ప్రభుత్వం మాత్రం పరీక్షల నిర్వహణకే మొగ్గు చూపుతోంది. మరి సుప్రీంకోర్టు ఏం చెబుతుందో చూడాలి.

తెలంగాణలో గ్రూప్-1 వివాదం కొనసాగుతూనే ఉంది. అక్టోబర్ 21 నుంచి మెయిన్స్ పరీక్షలు జరగనుండగా.. ఎగ్జామ్స్ వాయిదా వేయాలంటూ అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జీవో 29ను రద్దు చేయాలని రేవంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. అలాగే గ్రూప్-1పై కోర్టుల్లో ఉన్న కేసులు కొలిక్కివచ్చాకే పరీక్షలు నిర్వహించాలని కోరుతున్నారు. ఈ క్రమంలోనే జీవో 29, జీవో 55 ఏం చెబుతోంది? దీనిని అభ్యర్థులు ఎందుకు వ్యతిరేకిస్తున్నారనే వివరాల్లోకి వెళితే..

జీవో 55..జీవో-55 ప్రకారం.. 1 ఉద్యోగానికి రిజర్వేషన్ సహా అన్ని కేటగిరీల నుంచి 50 మందిని ఎంపిక చేస్తారు. మిగతా రిజర్వుడ్ పోస్టులకు ఆయా అభ్యర్థులకే అవకాశం కల్పిస్తారు. రిజర్వుడ్ అభ్యర్థులకు వారి కోటాతోపాటు ఓపెన్ కోటాలోనూ ఉద్యోగం పొందేందుకు అవకాశం ఉంటుంది.

గ్రూప్-1 వాయిదా లేనట్లే.. క్లారిటీ ఇచ్చిన సీఎం రేవంత్!

తెలంగాణలో మరోసారి గ్రూప్ -1 వాయిదా వివాదం వేళ సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేసినట్లు తెలుస్తోంది. మరో వారంలో జరగబోయే మెయిన్స్ పరీక్షలను యధాతథంగానే నిర్వహించాలని అధికారులకు సూచించినట్లు సమాచారం. కాగా గురువారం మీడియా సమావేశంలో గ్రూప్-1 అంశంపై ముఖ్యమంత్రి స్పందించకపోవడం చర్చనీయాంశమైంది.

తరువాత మాట్లాడుదామంటూ దాటవేయడం..

ఈ మేరకు గ్రూప్-1 వాయిదా వేస్తున్నారా? అభ్యర్థుల డిమాండ్స్ పరిగణలోకి తీసుకుంటున్నారా? అని మీడియా అడిగిన ప్రశ్నలకు.. దాని గురించి తరువాత మాట్లాడుదామంటూ సీఎం దాటవేయడం హాట్ టాపిక్ గా మారింది. అంతేకాదు గ్రూప్-1 పోస్ట్‌పోన్ చేయాలంటూ ఉదయమే గాంధీ భవన్ వెళ్లి పీసీసీ చీఫ్‌ను కలిసిన నిరుద్యోగులకు సాయంత్రంలోగా క్లారిటీ ఇస్తామని పీసీసీ చీఫ్ హామీపై ఏమంటారని అడిగినా సీఎం ఎలాంటి రెస్పాన్స్ ఇవ్వలేదు. దీంతో అభ్యర్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్ కార్యాచరణపై మరో కీలక నిర్ణయం తీసుకోబోన్నారనే అనే అంశం ఉత్కంఠగా మారింది.

కొత్త వారికి ఛాన్స్ ఇవ్వాలని డిమాండ్..

ఈ మేరకు జీవో 29 రద్దు చేసి, పాతజీవో .55 ప్రకారమే పరీక్షలు నిర్వహించాలని అభ్యర్థులు తమ డిమాండ్లను లేవనెత్తుతున్నారు. పాత నోటిఫికేషన్‌లోని 503 పోస్టుల్లో కొత్త అభ్యర్థులకు అవకాశం ఇవ్వొద్దని నిరసనలు చేపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిన 60 పోస్టుల్లో మాత్రమే కొత్త వారికి ఛాన్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అంతేకాదు ప్రిలిమ్స్‌లో తప్పుల్ని సవరించి, రిజర్వేషన్లపై కోర్టుల్లో పెండింగ్ కేసుల్ని తేల్చాలంటున్నారు. పాత నోటిఫికేషన్ ప్రకారమే రిజర్వేషన్లు, ఓపెన్ కేటగిరి ఉండాలని ప్రభుత్వం ముందు డిమాండ్స్ పెడుతున్నారు.

మెయిన్స్‌కు 31,382 మంది అర్హత..


గత ప్రభుత్వంలో పేపర్ లీక్‌తో ఇప్పటికే పలు మార్లు గ్రూప్-1 రద్దు కాగా.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. ఈ ఏడాది 2024 ఫిబ్రవరి 22న నోటిఫికేషన్ విడుదల చేయగా 563 పోస్టులకు జూన్ 9న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించింది. మొత్తం 3.02 లక్షల మంది పరీక్షకు హాజరయ్యారు. ఇందులో మెయిన్స్‌కు 31,382 మంది అర్హత సాధించారు. ఇందులో భాగానే అక్టోబర్ 21 నుంచి 27 వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించి ప్రభుత్వం షెడ్యూల్ రిలీజ్ చేసింది. అయితే గ్రూప్-1 మెయిన్స్ రీ షెడ్యూల్ చేయాలని అభ్యర్థుల డిమాండ్ చేస్తున్నారు.

# ఎలాంటి దానధర్మాలకు పుణ్యమెక్కువ?

**భక్తి**



ఒకవ్యక్తి దైవప్రవక్త ముహమ్మద్ (స)వారి వద్దకు వచ్చి,'ఎలాంటి దానధర్మాల వల్ల పుణ్యం లభిస్తుంది?' అని అడిగాడు.దానికాయన,:'నువ్వు ఆరోగ్యంగా ఉండి,సంపదపట్ల ప్రేమ,దాన్ని కూడబెట్టాలన్న ఆశకూడా ఉండి,ఇప్పుడు గనక దైవమార్గంలో (సత్కార్యాలు,దానధర్మాలకు) ఖర్చుపెడితే పేదరికాన్ని ఎదుర్కోవలసి వస్తుందేమోనన్నభయం కలిగిన స్థితిలో, నువ్వుదానధర్మాలు చేసినట్లయితే ఎక్కువ పుణ్యఫలం లభిస్తుంది.కాబట్టి ఆలోచిస్తూకూర్చొని,సాకులు వెదుకుతూ చివరికి మరణ సమయం సమీపించి,ప్రాణం గొంతులోకి వచ్చినప్పుడుదానధర్మాలను గురించి ఆలోచించడం,ధన సంపదల విషయంలో హితవులు చేయడం,ఫలానా వారికింత,ఫలానా వారికింత అని వీలునామాలు రాయడం సమంజసం కాదు.ఎందుకంటే,అప్పుడిక ఆ సంపద నీ ఆధీనంలో కాకుండా ఫలానా ఫలానా వారి ఆధీనంలోకే వెళ్ళిపోతుంది.' అని చెప్పారు.అంటే,సాధారణంగా మనుషుల బలహీనత ఏమిటంటే,వారు అన్నివిధాలా ఆరోగ్యంగా,సలక్షణంగా ఉన్నప్పుడు,మృత్యువు కళ్ళముందు కనబడకుండా అదృశ్యంగా ఉన్నప్పుడు దైవమార్గంలో, దానధర్మాలకు, సత్కార్యాలకు ఖర్చుపెట్టాలంటే ప్రాణం ఒప్పదు.వెనకాముందు



ఆలోచిస్తారు,సంకోచిస్తారు.పిసినారితనం వహిస్తారు.షైతాన్ వారి మనసుల్లో దూరి కుశంకలు రేకెత్తిస్తాడు.'నువ్వుగనక పేదసాదలు, పుణ్యం,సత్కార్యం అంటూ ఖర్చుచేస్తూపోతే అంతాఅయిపోతుంది.చివరికి ఏమీ మిగలదు.రిక్తహస్తాలతో ఇతరులముందు యాచించాల్సిన దుస్థితి దాపురిస్తుంది.'అంటూనూరిపోస్తాడు.దీంతో వాళ్ళచెయ్యి ఆగిపోతుంది.మంచి పనులకు మనసు ఒప్పదు.కాని మృత్యువు కళ్ళముందు నిలబడినప్పుడు,జీవితంపైఆశ సన్నగిల్లినప్పుడు చివరి దశలో దానధర్మాలు గుర్తుకొస్తాయి.

అందుకే ప్రవక్తమహనీయులు ఇలాంటి వైఖరి సరి కాదని ఉపదేశించారు.అందం,ఆరోగ్యం,కలిమి,యవ్వనం,సమస్యలు,బాధ్యతలు,భవిష్యత్తు అన్నీ ముందున్నప్పటికీ,దైవప్రసన్నతకోసం,పరలోక పుణ్యఫలాపేక్షతో, కరుణామయుని వాగ్దానాలపై పరిపూర్ణవిశ్వాసంతో ఆస్థితిలో మనస్ఫూర్తిగా దైవమార్గంలో అగత్యపరులైన నిస్సహాయ ప్రజలకోసం ఖర్చుపెట్టడం దేవుని దృష్టిలో అన్నిటికన్నా అమూల్యమైన,స్వీకారయోగ్యమైన సత్కార్యం.ఇలాంటి వారే సాఫల్యం పొందుతారని పవిత్ర ఖురాన్ చెబుతోంది.

అందుకని,కాటికి కాళ్ళు జాపేవరకు ఆగకుండా,సత్కార్యాల్లో తొందరపడాలి.దానధర్మాలతో సహా మనుషులు మంచిమనసుతో ఆచరించే సత్కార్యాలన్నీ ప్రళయదినాన వారికి రక్షణగా నిలుస్తాయి.ప్రళయదినపు ఎండ ప్రచండత నుండి నీడనిచ్చి కాపాడతాయి.దానధర్మాలు దేవుని ఆగ్రహాన్ని చల్లబరుస్తాయి.నీచమైన చావునుండి రక్షిస్తాయి. కనుక బాధ్యతల బాదరబందీలో ఉంటూనే సత్కార్యాలు ఆచరించాలి.ఏసమస్యా లేనప్పుడు ఆచరించడం గొప్పకాదు.సమస్యల సుడిగుండాన్ని ఈదుతూనే వక్రమార్గం పట్టకుండా ధర్మబద్దంగా సంపాదించి సత్కార్యాల్లో వ్యయ పరచాలి.ఇదే అసలైన సత్కార్యం.దైవం అందరికీఇలాంటి సద్బుద్ధిని ప్రసాదించాలని కోరుకుందాం.

- యండీ॥ఉస్మాన్ ఖాన్

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
5 హైదరాబాద్ సోమవారం 21 । అక్టోబర్ । 2024





# జుట్టు రాలిపోతుంటే...

**పోషకాహారం:** జుట్టు రాలడానికి ప్రధాన కారణం వెంట్రుకల కుదుళ్లు బలహీనమవడమే. కుదుళ్లు బలంగా ఉండాలంటే విటమిన్లు, మినరల్స్, ప్రొటీన్లు ఉండే పోషకాహారం తీసుకోవాలి. రోజూ ఆకుకూరలు, గుడ్లు, చేపలు, నట్స్, మొలకలు, పండ్లు ఉండేలా డైట్ ప్లాన్ చేసుకోవాలి. **మసాజ్:** వెంట్రుకల కుదుళ్లు బలంగా ఉండేందుకు వాటికి తగినంత రక్త ప్రవాహం అందేందుకు మాడు మీద మసాజ్ చేసుకోవాలి. ప్రతిరోజూ కనీసం పదిహేను నిమిషాలు కొబ్బరినూనెతో తలమీద సున్నితంగా మర్దన చేసుకోవాలి. దీని వల్ల కుదుళ్లు



ఉత్తేజితమై శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. **గుడ్లు:** జుట్టు రాలడాన్ని అరికట్టి వెంట్రుకలకు పోషణ అందించడంలో గుడ్లు ప్రముఖ పాత్ర పోషిస్తాయి. ఒక గిన్నెలో కోడిగుడ్డు తెల్ల సొన వేసి నురుగు వచ్చేలా బాగా గిలకొట్టాలి. దీనిని వెంట్రుకల కుదుళ్లకు చేరేలా తలకు పట్టించాలి. కనీసం ఇరవై నిమిషాలు ఆరనివ్వాలి. తరవాత గోరువెచ్చని నీటితో కడిగి మైల్డ్ షాంపూతో తలస్నానం చేయాలి. ఇలా వారానికి ఒకసారి చేస్తే జుట్టు ఒత్తుగా పెరుగుతుంది.

# లాభాల విరిబాల

'నాకు నచ్చిందే చేస్తాను' అంటుంటారు చాలామంది. కానీ, పరిస్థితులకు తలొగ్గి వచ్చిన ఉద్యోగంలో కుదురుకుంటారు. అమెరికాకు చెందిన వియన్నా హింట్జ్ కూడా అలాగే అనుకుంది. కానీ, పరిస్థితులు ఆమెను ఉద్యోగినిగా మార్చేశాయి. మనసు చంపుకొని కొన్నాళ్లు విధులు నిర్వర్తించింది. కానీ, ఏదో వెలితి. అసంతృప్తితో రోజులు భారంగా గడవసాగాయి. ఇక లాభం లేదనుకొని ఓ మానసిక వైద్యుణ్ని కలిసింది. హింట్జ్ కథంతా విని 'ఉద్యోగం మానేసి.. నీకు నచ్చిన వ్యాపారం చేస్తే గానీ, నీ మానసిక స్థితి బాగుపడదు' అని హెచ్చరించాడు. మార్కెటింగ్ అండ్ అడ్వర్టయిజ్‌మెంట్ రంగంలో చేస్తున్న ఉద్యోగానికి తక్షణం రాజీనామా చేసింది హింట్జ్.

ఒడుదొడుకులకు గురైంది. ఇష్టమున్న చోట కష్టాలు ఎంతకాలం ఉంటాయి? హింట్జ్ విషయంలోనూ అదే జరిగింది. మరింత ధైర్యంగా ముందడుగు వేసింది. పూల పరిమళాలు ఒకే చోట ఉంటే లాభం లేదనుకుంది. ఓల్డ్ ట్రక్ ఒకటి కొనుగోలు చేసింది. దానికి 'మెయిన్ స్ట్రీట్' అని పేరుపెట్టింది. బండి నిండా విరులు నింపింది. నచ్చిన దోవలకు ఆ పూలతావిని మోసుకెళ్లింది. సీజనల్ పూలు గంపలు గంపలు తీసుకెళ్లింది. రెండు నెలలు గడిచాయి.. హింట్జ్ పూల రథం ఎప్పుడొస్తుందా అని అందరూ ఎదురుచూసే పరిస్థితి వచ్చింది. ఎగబడి ఆమె దగ్గర పూలు కొనుగోలు చేయడం మొదలైంది. వాడిన తరులు వికసించినట్టు%ొ% హింట్జ్ వ్యాపారానికి వసంతం వచ్చింది. ఇబ్బడిముబ్బడిగా అమ్మకాలు కొనసాగాయి. నెల తిరిగేసరికి గల్లాపెట్టెలో పదమూడు లక్షల రూపాయల లెక్క



చిన్నప్పటి నుంచి ఆమెకు పూలంటే వల్లమాలిన ప్రేమ. విరిబాలలను చూడగానే ఆమె ముఖం వికసించేది. తనకు కావాల్సిన ఆనందం పూదోటలో ఉందని నిశ్చయానికి వచ్చింది. పూల వ్యాపారం మొదలుపెట్టింది. పూలున్న చోటే ముళ్లూ ఉంటాయి కదా! కోటి ఆశలతో కుసుమాలు తాకగానే.. ఆమెకు ముళ్లు గుచ్చుకున్నాయి. మొదటి ఆరు నెలలు వరుసగా నష్టాలే ఎదురయ్యాయి. అయినా ఆమె పట్టుదల ఆవిరి కాలేదు. కొమ్మకు పూసిన పూలన్నీ.. పూజకు అంకితం కాలేవుగా! అలాగే ఆమె వ్యాపారం కూడా మొదట్లో

తేలింది. మూడు నెలల్లో ఏకంగా అరకోటి దాకా ఆర్జించింది. మొత్తానికి మనసు చంపుకొని చేసిన కార్పొరేట్ ఉద్యోగానికి చరమగీతం పాడటమే.. తన విజయానికి శంఖారావం అంటున్నదామె. ఉద్యోగార్జితం కన్నా రెండింతలు సంపాదిస్తూ యంగ్ ఆంత్రప్రెన్యూర్లకు ఆదర్శంగా నిలిచింది వియన్నా హింట్జ్. తెలిసిన వాళ్లంతా ఆమెను లాభాల విరి'బాల' అని పొగడ్తలతో ముంచెత్తుతున్నారు.

# నేచురల్ హెయిర్ కలర్స్

హెయిర్‌డైస్ వేసుకున్నప్పుడు అవి జుట్టుకు సరిపడకపోవడం, కేశాల సహజమైన కాంతి కోల్పోవడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతుంటాయి. వీటికి విరుగుడుగా శిరోజాలకు ఆరోగ్యాన్ని, సహజమైన రంగును ఇచ్చేవి ఉన్నాయి. వాటిలో...

బ్రౌన్ కలర్ రావాలంటే...

టేబుల్ స్పూన్ కాఫీ గింజలు లేదా పొడిని కప్పు నీటిలో వేసి బాగా మరిగించి 20 నిమిషాల సేపు చల్లారనివ్వాలి. జుట్టు కాస్త నలుపు రంగు రావాలంటే కాఫీ డికాషన్‌లో పావు టీ స్పూన్ లవంగాల పొడిని కూడా కలిపి మరిగించాలి. ఈ డికాషన్‌ని వడకట్టి, తలకు షాంపూతో స్నానం చేశాక ఈ మిశ్రమాన్ని జుట్టుకంతా పట్టించాలి. 20 నిమిషాల తర్వాత జుట్టును కడిగేసుకోవాలి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే జుట్టు రంగు, ఆరోగ్యం మెరుగుపడుతుంది. డైస్ వాడకం వల్ల కేశాల కు కలిగే హాని కూడా తగ్గుతుంది.



బీట్‌రూట్‌ను పేస్ట్ చేసి, నీళ్లలో కలిపి మరిగించాలి. చల్లారిన తర్వాత వడకట్టిన నీటిని రాత్రి పడుకోబోయేముందు మాడుకు పట్టించి, వేళ్లతో మసాజ్ చేసుకోవాలి. మరుసటిరోజు ఉదయం తలస్నానం చేయాలి. వారానికి రెండు సార్లు ఇలా చేస్తూ ఉంటే కురులకు కొద్దిగా పర్పుల్ కలర్ వస్తుంది. హెయిర్ కలర్స్ వాడే యువతరపు జుట్టుకు ఇది మంచి ఆప్షన్. చుండ్రు సమస్య కూడా తగ్గిపోతుంది. ముదురు రంగు బంతిపూలను రెండు కప్పుల నీళ్లలో వేసి, కప్పు మిశ్రమం అయ్యేవరకు మరిగిం చాలి. ఈ నీటిని మాడునుంచి శిరోజాలకు పూర్తిగా పట్టించాలి. గంట తర్వాత శుభ్రపరుచుకోవాలి. తలలో అక్కడక్కడా తెల్లబడిన వెంట్రుకలు ఎర్రగా అవుతాయి. డై వాడేవారి జుట్టు పొడిబారి వెంట్రుకులు బిరుసు అవుతుంటాయి. నివారణకు టేబుల్ స్పూన్ పెరుగులో పెసరపిండి కలిపి, రోజంతా అలాగే ఉంచాలి. తర్వాత రోజు మిశ్రమాన్ని మాడుకు, శిరోజాలకు పట్టించి, గంట తర్వాత తలస్నానం చేయాలి. ఇలా వారానికి ఒకసారి చేస్తే హెయిర్ డై/కలర్‌లలో ఉండే రసాయనాల ప్రభావం తగ్గడమే కాకుండా వెంట్రుకలు మ ృదువుగా అవుతాయి.

# కూరగాయలతో పచ్చడి



**కావల్సినవి:** క్యారెట్, క్యాప్సికం, ఉల్లిపాయ – ఒక్కోటి చొప్పున, క్యాబేజీ తరుగు – రెండు పెద్ద చెంచాలు, పచ్చిమిర్చి – ఐదు, వెల్లుల్లి తరుగు – పెద్ద చెంచా, ఆవనూనె – పావుకప్పు, ఉప్పు– తగినంత, ఆవపిండి – రెండు చెంచాలు, ఎండుమిర్చి – మూడు, నిమ్మకాయ – ఒకటి, ఆవాలు – చెంచా. **తయారీ:** క్యారెట్, క్యాప్సికం, ఉల్లిపాయని సన్నగా తరిగి ఈ ముక్కలకు క్యాబేజీ కూడా కలపాలి. వీటిపై ఆవపిండీ, తగినంత ఉప్పూ వేసి మరోసారి కలపాలి. తరవాత నిలువుగా తరిగిన పచ్చిమిర్చి ముక్కలు వేయాలి. ఇప్పుడు బాణలిలో నూనె వేడిచేసి ఆవాలూ, ఎండుమిర్చీ, వెల్లుల్లి ముక్కలు వేయించి.. ఈ కూరముక్కలపై వేయాలి. చివరగా నిమ్మరసం కలిపితే చాలు. ఇందులో పచ్చిమిర్చి వేస్తాం కాబట్టి కారం అవసరంలేదు.

# తిన్న ఆహారం జీర్ణం కాలేదా ? ఈ చిట్కాలు పాటించండి..!



తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోతే ఎవరికైనా ఇబ్బందిగానే ఉంటుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలు అజీర్ణం కారణంగానే వస్తాయి. ఇవి వచ్చాయంటే ఎవరైనా మరిన్ని ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. ఈ క్రమంలో కొందరికి జీర్ణాశయంలో మంట పుడుతుంది కూడా. ముఖ్యంగా పొట్ట పై భాగంలో ఇలా అనిపిస్తుంది. కొవ్వు పదార్థాలు, ఫ్రై చేయబడిన ఆహారం, ఇతర జంక్ ఫుడ్స్ తినడం కారణంగా ఎవరికైనా అజీర్ణ సమస్య వస్తుంది. అలాగే వేళ తప్పించి భోజనం చేయడం, మద్యపానం, ధూమపానం, బాక్టీరియా ఇన్‌ఫెక్షన్ తదితర కారణాల వల్ల కూడా కొందరిలో అజీర్ణ సమస్య వస్తుంటుంది. అయితే కింద సూచించిన పలు చిట్కాలు పాటిస్తే అజీర్ణ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. మరి ఆ చిట్కాలు ఏమిటో ఇప్పుడు చూద్దామా..!

1. అజీర్ణ సమస్యకు అల్లం చక్కని పరిష్కారాన్ని చూపుతుంది. ఒక గ్లాస్ నీటిలో కొద్దిగా అల్లం ముక్కలు వేసి ఆ నీటిని బాగా మరిగించాలి. అనంతరం అల్లంలో ఉండే సారం ఆ నీటిలోకి చేరుతుంది. అప్పుడు ఆ నీటిని వేడిగా ఉండగానే తాగేయాలి. ఇలా చేయడం వల్ల ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. అజీర్ణ సమస్య బాధించదు. అలాగే అల్లం ముక్కలను దంచి రసం తీసి ఆ రసాన్ని సేవించినా చాలు, సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది.
2. ఒక గ్లాస్ నీటిలో కొద్దిగా బేకింగ్ సోడాను కలిపి తాగితే అజీర్ణ సమస్య బాధించదు. నీటికి బదులుగా తేనె, నిమ్మరసంలను కూడా ఉపయోగించవచ్చు.
3. ఒక గ్లాస్ నీటిలో 1 టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్‌ను కలిపి తాగితే అజీర్ణ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. అవసరం అనుకుంటే ఆ మిశ్రమంలో తేనె కూడా కలుపుకోవచ్చు.
4. ఒక గ్లాస్ నీటిలో కొన్ని సోంపు గింజలను వేసి బాగా మరిగించాలి. అనంతరం ఆ నీటిని వడకట్టి వేడిగా ఉండగానే తాగాలి. దీంతో ఆహారం త్వరగా జీర్ణమవుతుంది.
5. గుప్పెడు వాము తీసుకుని అందులో కొంత ఉప్పు వేసి బాగా నలిపి ఆ మిశ్రమాన్ని తినాలి. వెంటనే నీరు తాగాలి. దీంతో గ్యాస్, అసిడిటీ, అజీర్ణం తగ్గుతాయి.



# అందానికి ఆజ్యం

భారతీయుల ఆహారంలో నెయ్యికి ఉన్న ప్రాధాన్యం తెలిసిందే. ఆరాధనలోనూ నెయ్యికి అగ్రాసనమే. ఆజ్యం, ఘృతం దీనికి పర్యాయపదాలు. మనం ఇష్టంగా ఆరగించే నెయ్యిలో ఫ్యాటీ ఆమ్లాలు, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఈ కారణంగానే దీన్ని వందల ఏండ్లుగా భారతీయ సంప్రదాయ సౌందర్య సాధనాల్లో విరివిగా ఉపయోగిస్తున్నారు. ఆజ్యం అందం పెరగడానికీ ఉపకరిస్తుందన్నమాట!

వెంట్రుకలు మృదువుగా, మెరుస్తూ ఉంటాయి.

**వయసు పెరుగుదలకు అడ్డుకట్ట**

నెయ్యిలోని యాంటీ ఆక్సిడెంట్లు వృద్ధాప్య ఛాయలతో పోరాడతాయి. నెయ్యిని పూసుకొంటే ముఖం మీద ముడతలు, గీతలు తగ్గిపోతాయి.

**కంటికింద వలయాలు**

కండ్ల కింద ఏర్పడే నల్లటి వలయాలు, చర్మం సాగుదలను అరికట్టాలంటే కొద్ది మొత్తంలో నెయ్యిని పడుకునే ముందు కండ్ల కింద రుద్దుకోవాలి.



**మాయిశ్చరైజర్‌గా**

నెయ్యి చర్మానికి సహజ మాయిశ్చరైజర్‌గా ఉపయోగపడుతుంది. ఇందులో ఉన్న ఫ్యాటీ ఆమ్లాలు పొడిబారిన చర్మానికి పోషణనిస్తాయి. తేమనిస్తాయి. కొంచెం నెయ్యి తీసుకుని ముఖానికి, శరీరానికి సున్నితంగా మర్దనా చేస్తే సరి. పొడిబారిన చర్మం మళ్లీ హైడ్రేట్ అయిపోతుంది.

**పెదవులకు పూతగా**

మృదువైన పెదవుల కోసం నెయ్యిని పల్చటి పొరలా పూసుకోవాలి. ఇలా చేస్తే పొలుసులు బారిన పెదవులకు హైడ్రేషన్ లభించి తేమతో ఉంటాయి.

**హెయిర్ కండిషనర్**

నెయ్యిని కొద్ది పరిమాణంలో తీసుకోవాలి. దాన్ని గోరువెచ్చగా వేడిచేయాలి. మాడు, వెంట్రుకలకు పట్టించి ఓ గంటపాటు ఉండనివ్వాలి. తర్వాత షాంపూతో కడిగేసుకోవాలి. ఇలా చేయడం వల్ల కురులకు, మాడుకు మంచి పోషణ లభిస్తుంది.

**చర్మం పైపొరకు రక్షణగా..**

చర్మం పైపొర సంరక్షణలో, దాన్ని మృదువుగా ఉంచడంలోనూ నెయ్యి సహకరిస్తుంది.

**పాదాలకు మలాం**

పొడిబారిన, పగుళ్లిచ్చిన మడమలకు పడుకునే ముందు నెయ్యి రాసుకోవాలి. తర్వాత సాక్స్ వేసుకోవాలి. అలా రాత్రంతా ఉంచాలి. దీంతో మొండి చర్మం నుంచి ఉపశమనం లభిస్తుంది.

**మేకప్ రిమూవర్**

మేకప్ తొలగించుకోవడానికి నెయ్యి సహజమైన రిమూవర్‌గా పనికివస్తుంది. ముఖానికి నెయ్యిని ఐప్లై చేసి మేకప్ పోయేవరకు సున్నితంగా మర్దనా చేయాలి. తర్వాత గోరువెచ్చటి తడిగుడ్డతో తుడుచుకోవాలి. దీంతో చర్మం శుభ్రపడుతుంది. మాయిశ్చరైజ్ కూడా అవుతుంది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in





## టెక్ మహీంద్రా లాభం రెండింతలు

**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25).. సెప్టెంబరుతో ముగిసిన రెండో త్రైమాసికానికి (క్యూ2) టెక్ మహీంద్రా ఏకీకృత నికర లాభం రెండింతలకు పైగా పెరిగి రూ.1,250 కోట్లకు చేరుకుంది. ఆస్తుల విక్రయం ద్వారా ప్రత్యేక ఆదాయం సమకూరడం ఇందుకు దోహదపడింది. గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో ఇదే కాలానికి టెక్ మహీంద్రా లాభం రూ.493.9 కోట్లుగా నమోదైంది. సమీక్షా త్రైమాసికంలో ఆదాయం వార్షిక ప్రాతిపదికన 3.49 శాతం వృద్ధితో రూ.13,313.2 కోట్లకు పెరిగింది. కాగా, జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికంతో పోలిస్తే కంపెనీ లాభం 46.81 శాతం, రెవెన్యూ 2.36 శాతం వృద్ధి చెందాయి. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను సంస్థ తన వాటాదారులకు ఒక్కో షేరుకు రూ.15 మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది. డివిడెండ్ చెల్లింపులకు అర్హులైన వాటాదారులను గుర్తించేందుకు నవంబరు 1ని రికార్డు తేదీగా నిర్ణయించింది.ఐటీ సేవల రంగంలో డిమాండ్ కాస్త నెమ్మదించినప్పటికీ, మా వ్యూహాత్మక మెరుగుదల ప్రయత్నాల్లో వృ ద్ధి గ తి ని కొనసాగించగలిగామని టెక్ మహీంద్రా సీఈఓ మోహిత్ జోషి అన్నారు. వ్యాపారాన్ని క్రమంగా కదం తొక్కించడంతో పాటు 15 శాతం నిర్వహణ లాభాల మార్జిన్ సాధన కోసం మోహిత్ జోషి ఈ ఏప్రిల్‌లో ఫోర్టియస్ పేరుతో మూడేళ్ల వ్యూహాత్మక ప్రణాళికను ఆవిష్కరించారు. గడిచిన మూడు నెలల్లో కంపెనీ 60.3 కోట్ల డాలర్ల విలువైన కొత్త డీల్స్‌ను దక్కించుకుంది. నికరంగా 6,653 మందిని ఉద్యోగంలో చేర్చుకుంది. దాంతో మొత్తం ఉద్యోగుల సంఖ్య 1,54,273కు చేరుకుంది.




## ఎఫ్‌వో ట్రేడింగ్ నష్టాల్లో తెలంగాణ టాప్.. సగటున ఒక్కొక్కరికి రూ.1.97 లక్షలు లాస్



**హైదరాబాద్- నవభూమి:** గడిచిన ఆర్థిక సంవత్సరంలో ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్‌వో) ట్రేడింగ్‌లో వ్యక్తిగత నష్టాల్లో తెలంగాణ తొలిస్థానంలో నిలిచింది. ఆ తర్వాతి స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉన్నట్టు సెబీ ఇటీవల విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. తెలంగాణలో ట్రేడర్లు సగటున రూ.1.97 లక్షలు నష్టపోగా..అదే ఏపీలో రూ.1.45 లక్షల నష్టాలను చవిచూశారు. రూ.1.37 లక్షల నష్టంతో తమిళనాడు మూడో స్థానంలో నిలువగా, ఆ తర్వాత కర్ణాటక రూ.1.35 లక్షలతో నిలిచింది.

ఐటీ ఉద్యోగులే అధికం: సూర్యదేవ్

దక్షిణ భారతదేశంలో ఐటీ రంగంలో పనిచేసే ఎకువ ఆదాయం పొందే ఉద్యోగులు ఎఫ్‌వో ట్రేడింగ్ చేస్తున్నారని స్టాక్ మార్కెట్ నిపుణుడు సూర్యదేవ్ బండారి తెలిపారు. ఉత్తర, పశ్చిమ ప్రాంతాల ప్రజలు అనుభవ జ్ఞులు కావడం వల్ల దక్షిణ భారతీయుల కంటే ఎకువ జాగ్రత్తగా ఉన్నారని వెల్లడించారు. తక్కువ సమయంలో ఎక్కువగా సంపాదించాలనే అత్యాశతోపాటు మార్కెటింగ్‌పై అవగాహన లేని దక్షిణ భారతీయులు ఎక్కువ నష్టాలు చవిచూస్తున్నారని తెలిపారు.

# జీఎస్టీ: కోత కొన్నింటికి.. వాటికి వాతలే..



**న్యూఢిల్లీ-నవభూమి:** ఒక దేశం ఒకే పన్ను విధానం పేరుతో జీఎస్టీని తీసుకురావటం తెలిసిందే. కనిష్టంగా 5 శాతం.. గరిష్ఠంగా 28 శాతం.. కొన్నింటికి మాత్రం 28 శాతం జీఎస్టీతో పాటు సెస్ ను వడ్డించటం తెలిసిందే. తాజాగా జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై మంత్రివర్గ ఉప సంఘం సమావేశమైంది. ఈ సందర్భంగా పలు వస్తువులు.. వస్తు సేవలపై వేస్తున్న జీఎస్టీ రేట్లకు కోత పెట్టాలని నిర్ణయించారు. అదే సమయంలో మరికొన్నింటిపై ఇప్పటికే వడ్డిస్తున్న జీఎస్టీకి అదనంగా వాతలు వేయాలని డిసైడ్ చేశారు. మొత్తంగా తగ్గింపులు.. హెచ్చుల కూడికలు.. తీసివేతల అనంతరం తేలిందేమంటే.. రూ.22 వేల కోట్ల అదనపు ఆదాయానికి కేంద్రం ప్లాన్ చేసింది. తాజాగా మంత్రి వర్గం చేసిన సూచనల్ని జీఎస్టీ కమిషన్ ఓకే చేయాల్సి ఉంటుంది. మంత్రి వర్గ ఉప సంఘం ఒక నిర్ణయాన్ని తీసుకున్న తర్వాత కాదనే ప్రసక్తి దాదాపుగా ఉండనట్లే. ఇక.. దేశ ప్రజలకు మేలు చేసే కోతల విషయానికి వస్తే.. 20 లీటర్ల ప్యాకేజ్డ్ వాటర్ బాటిళ్లపై ఇప్పటివరకు18 శాతం జీఎస్టీని వసూలు చేస్తున్నారు. దానిని 5 శాతానికి తగ్గించాలని డిసైడ్ చేశారు. అదే సమయంలో నోట్ బుక్స్ మీద ఇప్పటివరకు వసూలు చేస్తున్న 12 శాతం జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలని నిర్ణయించారు. ఇక.. రూ.10వేల లోపు ధరలున్న సైకిళ్లపై ఇప్పటివరకు వసూలు చేస్తున్న 12 శాతం జీఎస్టీని 5 శాతానికి తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. న్యూజిలాండ్ కు తొలి టెస్టు గెలుపు క్యాన్సర్ ఔషధాలపై ప్రస్తుతం 12 శాతంగా ఉన్న జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలని నిర్ణయించారు. స్నాక్స్ (నమికిన్స్ ) 18 శాతం జీఎస్టీ ఉంది. దానిని 12 శాతానికి తగ్గించాలని డిసైడ్ చేశారు. ఇలా ఊరట కలిగించే అంశాలు ఉన్నట్లే.. మంట పుట్టే నిర్ణయాలు కూడా లేకపోలేదు. రూ.15 వేల కంటే ఎక్కువ విలువ ఉన్న షూస్.. రూ.25 వేల కంటే ఎక్కువ ధర ఉన్న వాచ్ ల మీద ఇప్పటివరకు ఉన్న 18శాతం జీఎస్టీని 28 శాతానికి పెంచుతూ నిర్ణయాన్ని తీసుకున్నారు. 18 శాతం జీఎస్టీ శ్లాబులో ఉన్న హెయిర్ డ్రైయర్లు.. హెయిర్ కర్లర్లు.. బ్యూటీ.. మేకప్ సామాగ్రిపై ఉన్న జీఎస్టీని 28 శాతం శ్లాబులోకి చేర్చాలని డిసైడ్ చేశారు. సుదీర్ఘంగా సాగిన ఈ భేటీలో 100 వస్తువులకు సంబంధించిన జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలని ప్రతిపాదించారు. మొత్తంగా వివిధ రకాల వస్తువులపై విధిస్తున్న సగటు జీఎస్టీ రేటు 15.3 శాతానికి తక్కువగా చేరింది. దీంతో.. జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరించాలని డిసైడ్ చేశారు. ఈ సమావేశంలోజీవిత బీమా.. ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీని రద్దు చేయాలన్న డిమాండ్లు పెద్ద ఎత్తున వెల్లువెత్తుతున్న నేపథ్యంలో.. ఈ సమావేశంలో కీలక నిర్ణయం వెలువడుతుందని భావించారు. అయితే.. ఈ అంశంపై ఎక్కువసేపు చర్చ జరిగినప్పటికీ.. చివరకు తుది నిర్ణయాన్ని మండలి.. మంత్రుల టీంకు ఆ బాధ్యతను అప్పజెప్పారు. బిహార్ డిప్యూటీ ముఖ్యమంత్రి సామ్రాట్ చౌధరికి ఈ బాధ్యతను కట్టబెట్టారు. కొందరు కొత్త సభ్యులు కూడా ఈ టీంలో చేరతారని.. అక్టోబరు చివరి నాటికి నివేదిక సమర్పిస్తారని కేంద్ర ఆర్థిక మంత్రి చెప్పారు. ఈ అంశంపై నవంబరులో జరిగే భేటీలో తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఆన్ లైన్ గేమింగ్.. కాసినోలపై వచ్చే ఆదాయం ఆర్నెల్లలో 412 శాతం పెరిగింది. దీని కారణంగా ఖజానాకు రూ.6909 కోట్లకు దీని ఆదాయం చేరనుంది.

## టర్మ్ ఇన్సూరెన్స్‌పై నో జీఎస్టీ.. సీనియర్ సిటిజన్లు తీసుకునే ఆరోగ్య బీమా పై కూడా..!



**న్యూఢిల్లీ-నవభూమి:** ఆరోగ్య బీమా పాలసీదారులకు జీఎస్టీ కౌన్సిల్ త్వరలో శుభవార్తను అందించబోతున్నది. హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం వసూళ్లపై జీఎస్టీని ఎత్తివేయాలని వస్తున్న డిమాండ్‌పై జీఎస్టీ కౌన్సిల్ మంత్రివర్గ ఉపసంఘం దృష్టి సారించింది. ఇందుకు సంబంధించి శనివారం ఉపసంఘం సమావేశమై టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలు, సీనియర్ సిటిజన్ల హెల్త్ బీమా ప్రీమియంపై జీఎస్టీని మినహాయింపు నివ్వాలని ఉపసంఘం సూచించింది. ఈ ఉపసంఘం సూచనలపై వచ్చే నెలలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో జీఎస్టీ కౌన్సిల్ సమావేశమైన తుది నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. టర్మ్ ఇన్సూరెన్స్‌తోపాటు రూ.5 లక్షల వరకు తీసుకునే ఆరోగ్య బీమాపై 18 శాతం జీఎస్టీని విధిస్తున్నారు. బీమా ప్రీమియంపై జీఎస్టీ ఎత్తివేతతో గండిపడనున్న ఆదాయాన్ని పూడ్చుకోవడానికి ఉపసంఘం..పలు వస్తువులపై జీఎస్టీని పెంచాలని సూచించింది. ముఖ్యంగా లగ్జరీ ఉత్పత్తులపై జీఎస్టీని 18 శాతం నుంచి 28 శాతానికి పెంచడం వల్ల రూ.22 వేల కోట్ల ఆదాయం సమకూరనున్నదని పేర్కొంది.

## హైదరాబాద్‌కు దక్షిణాన గోల్ఫ్ సిటీ: మంత్రి శ్రీధర్‌బాబు



**హైదరాబాద్- నవభూమి:** ప్రొఫెషనల్ గోల్ఫర్స్ అసోసియేషన్ ఆఫ్ అమెరికా(పీజీఏ).. స్థానిక భాగస్వామి స్టోన్‌క్రాఫ్ట్‌తో కలిసి హైదరాబాద్‌కు దక్షిణాన విస్తారమైన గోల్ఫ్ సిటీని నిర్మించేందుకు ముందుకొచ్చిందని మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. ప్రతిపాదిత ఫోర్త్‌సిటీలో దీన్ని ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. దీని నిర్మాణం పూర్తయితే వచ్చే పదేండ్లలో 10వేల మందికి ఉపాధి లభించే అవకాశం ఉందని పేర్కొన్నారు. అమెరికాలోని టెక్సాస్‌కు చెందిన పీజీఏ ప్రతినిధి బృందం శనివారం సచివాలయంలో మంత్రి శ్రీధర్‌బాబుతో భేటీ అయింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ సహకారంతో గోల్ఫ్ కోర్టులు, నివాస సముదాయాలు, హొటళ్లు, వినోద పరిశ్రమల ఏర్పాటుకు పీజీఏ, స్టోన్‌క్రాఫ్ట్ సంస్థలు సంసిద్ధత వ్యక్తంచేశాయని చెప్పారు. పీజీఏ ప్రస్తుతం ముంబైలో గోల్ఫ్‌సిటీ నిర్మాణం చేపడుతోందని, హైదరాబాద్‌లో భారీ పెట్టుబడులు పెట్టేందుకు అంగీకరించిందని తెలిపారు.

హబ్‌లో పానాసోనిక్ ఇన్నోవేషన్ చాలెంజ్..హైదరాబాద్ సిటీబ్యూరో, అక్టోబర్ 19(నమస్తే తెలంగాణ): పానాసోనిక్ ఇండియా సహకారంతో ఇన్నోవేషన్ చాలెంజ్‌ను నిర్వహిస్తున్నామని టీ హబ్ నిర్వాహకులు తెలిపారు. ప్రారంభ దశలో ఉన్న స్టార్టప్‌లను ప్రోత్సహించేలా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ఈ నెల 25లోగా దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు ఈ లింకు లో సంప్రదించాలని సూచించారు. ఎంపిక చేసిన స్టార్టప్‌లకు మెంటర్‌షిప్ మద్దతుతో పాటు తనవంతుగా సహాయ సహకారాలు అందించనున్నట్లు చెప్పారు.

## ప్రయాణికుల సేఫ్టీకి ప్రాధాన్యం.. ఎయిర్ లైన్స్ సీఈఓలతో భేటీలో బీసీఏఎస్ గైడ్ లైన్స్..!

**న్యూఢిల్లీ-నవభూమి:** జాతీయ, అంతర్జాతీయ రూట్లలో తిరిగే పలు విమాన సర్వీసులకు బాంబు బెదిరింపు హెచ్చరికలు రావడంతో బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ (బీసీఏఎస్) అలర్టయింది. దేశీయ విమానయాన సంస్థల సీఈఓలతో శనివారం బీసీఏఎస్ డైరెక్టర్ జనరల్ జుల్ఫీకర్ హసన్ సమావేశమైనట్లు సమాచారం. పౌర విమానయాన శాఖకార్యాలయంలో ఈ సమావేశంలో ప్రయాణికుల భద్రతకు తగు మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిసింది.సోషల్ మీడియాలో బాంబు బెదిరింపు హెచ్చరికలు ఆందోళనకరంగా మారిన నేపథ్యంలో ప్రయాణికులకు అసౌకర్యం కలుగకుండా, క్యారియర్లకు నష్టం వాటిల్లకుండా ఈ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని బీసీఏఎస్ అధికారులను ఆయా సంస్థల సీఈఓలను కోరింది. ఇందుకు ప్రామాణిక నిర్వహణా (ఎస్వోపీ) విధానాన్ని అమలు చేయాలని సీఈఓలను కోరినట్లు బీసీఏఎస్ అధికారులు చెప్పారు. బాంబు బెదిరింపు హెచ్చరికలు వస్తున్న నేపథ్యంలో తీసుకుంటున్న చర్యలపై వివరించాలని ఆయా విమానయాన సంస్థల సీఈఓలను బీసీఏసీ కోరినట్లు తెలుస్తున్నది.

## ఐసీఐసీఐ -హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులకు లబ్ధి..

# రిలయన్స్- టీసీఎస్‌లకు నష్టం..!




**న్యూఢిల్లీ-నవభూమి:** గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈలోని టాప్-10 కంపెనీల్లో నాలుగు కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.81,151 కోట్లు వృద్ధి చెందింది. వాటిల్లో ప్రైవేట్ బ్యాంకులు ఐసీఐసీఐ బ్యాంకు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులు భారీగా లాభ పడ్డాయి. గతవారం బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్ 151.61 పాయింట్ల నష్టంతో ముగిసింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, భారతీ ఎయిర్ టెల్, ఐసీఐసీఐ బ్యాంకు, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) మార్కెట్ క్యాపిటలైజేషన్ పుంజుకున్నది. రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ఇన్ఫోసిస్, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), ఐటీసీ, భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) కలిసి రూ.76,622.05 కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ కోల్పోయాయి. ఐసీఐసీఐ బ్యాంకు మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.28,495.14 కోట్ల లాభంతో రూ.8,90, 191,38 కోట్లకు చేరుకున్నది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎం-క్యాప్ రూ.23,579.11 కోట్లు వృద్ధి చెంది రూ.12,82,848.30 కోట్ల వద్ద ముగిసింది. ఎస్బీఐ ఎం-క్యాప్ రూ.17,804.61 కోట్లు పెంచుకుని రూ.7,31,773.56 కోట్ల వద్ద నిలిచింది. భారతీ ఎయిర్ టెల్ ఎం-క్యాప్ రూ.11,272.45 కోట్లు పుంజుకుని రూ.9,71,707.61 కోట్ల వద్ద ముగిసింది.మరోవైపు, ఇన్ఫోసిస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.23,314.31 కోట్ల నష్టంతో రూ.7,80,126.10 కోట్ల వద్ద స్థిర పడింది. రిలయన్స్ ఎం-క్యాప్ రూ.16,645.39 కోట్ల పతనంతో రూ.18,38,721.14 కోట్ల వద్ద నిలిచింది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) ఎం-క్యాప్ రూ.15,248.85 కోట్ల నష్టంతో రూ.6,38,066.75 కోట్లకు చేరుకున్నది.టీసీఎస్ ఎం-క్యాప్ రూ.10,40 2.01 కోట్ల పతనంతో రూ.14,91,321.40 కోట్లకు చేరుకున్నది. ఎల్ఐసీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.8,760.12 కోట్లు కోల్పోయి రూ.5,91,418.91 కోట్ల వద్ద ముగిసింది. ఐటీసీ ఎం-క్యాప్ రూ.2,251.37 కోట్ల నష్టంతో రూ.6,08,682.29 కోట్ల వద్ద ముగిసింది. గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ టాప్-10 సంస్థల్లో రిలయన్స్ మొదటి స్థానంలో కొనసాగుతున్నది. తర్వాతీ స్థానాల్లో టీసీఎస్, హెచ్ డీఎఫ్ సీ బ్యాంక్, భారతీ ఎయిర్ టెల్, ఐసీఐసీఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హిందూస్థాన్ యూనీ లివర్, ఐటీసీ, ఎల్ఐసీ నిలిచాయి.

## పోస్టాఫీస్‌లో అద్భుతమైన స్కీమ్..

## రోజుకు రూ.50 పెట్టుబడితో రూ.30 లక్షలు పొందే ఛాన్స్..!




**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలో ప్రజల కోసం అనేక రకాల సేవింగ్ స్కీమ్స్ అందుబాటులో ఉన్నాయి. పిల్లల నుంచి పెద్దల వరకు అందరికీ వివిధ రకాల స్కీమ్స్‌లో చేరి డబ్బులు పొదుపు చేసుకునే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వం ద్వారా కొన్ని సేవింగ్ స్కీమ్స్ అమలవుతుండగా.. మరికొన్ని పోస్టాఫీస్‌లు, బ్యాంకుల ద్వారా ప్రజలకు అందుబాటులోకి ఉన్నాయి. చాలా పథకాలు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం పొందేవి ఉన్నాయి.ముఖ్యంగా వృద్ధాప్యంలో ఆర్థిక సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు పోస్టాఫీస్‌లో ఒక అద్భుత పథకం ఉంది. ఆ పథకం పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం. ఆ పథకం పేరు గ్రామ్ సురక్ష స్కీమ్. ఇది కేవలం సేవింగ్స్ మాత్రమే కాకుండా హెల్త్, లైఫ్ అస్యూరెన్స్ పాలసీ కావడం దీని ప్రత్యేకత. 1955లో ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ స్కీమ్‌లో చేరిన వ్యక్తి 80 ఏళ్ల వయస్సు వచ్చిన తర్వాత దాని ఫలాలు అందుకుంటాడు.ఈ స్కీమ్ ద్వారా వచ్చే బోనస్‌తోపాటు మొత్తం నగదు అందిస్తారు. పాలసీ టర్మ్ పూర్తి కాకుండానే బీమా చేసిన వ్యక్తి మరణించినట్లయితే మొత్తం డబ్బులను నామినీకి లేదా కుటుంబ సభ్యులకు ఇస్తారు. ఈ స్కీమ్‌లో చేరేందుకు 19 నుంచి 55 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న వాళ్లు అర్హులు. 19 నుంచి 55 ఏళ్ల మధ్య ఉండే ఎవరైనా ఈ స్కీమ్ లో చేరవచ్చు.ఈ స్కీమ్‌లో ప్రీమియం కట్టేందుకు మూడు రకాల ఆప్షన్‌లు ఉన్నాయి. 3 నెలలు, 6 నెలలు లేదా ఏడాదికి ఒకసారి ప్రీమియం చెల్లింపులు చేసుకోవచ్చు. అదేవిధంగా ప్రీమియం చెల్లింపు కోసం గరిష్ఠ వయస్సును మూడు స్థాయిల్లో ఎంచుకోవచ్చు. ఈ మేరకు 55 ఏళ్లు, 58 ఏళ్లు, 60 ఏళ్లు వచ్చే వరకు ప్రీమియం చెల్లించే వెసులుబాటు ఉంది. ఈ ప్రీమియంలో నచ్చిన ఆప్షన్ ఎంపిక చచేసుకోవచ్చు.అంతేగాక ఈ పథకం ద్వారా రుణం తీసుకునే అవకాశం కూడా ఉంది. పాలసీ తీసుకున్న నాలుగేళ్ల తర్వాత రుణం పొందే అవకాశం ఉంది. ఈ రుణంపై 10 శాతం వడ్డీ ఉంటుంది. ఈ స్కీమ్ ద్వారా చాలా బెనిఫిట్స్ ఉన్నాయి. ఒకవేళ మీరు 19 ఏళ్ల వయసులో రూ.10 లక్షల మొత్తానికి పాలసీ తీసుకున్నారని అనుకుందాం. దానికి 55 ఏళ్ల వరకు ప్రీమియం చెల్లిస్తే.. చివర్లో 31.60 లక్షల రూపాయల రిటర్న్ లభిస్తుంది.అదే రూ.10 లక్షల మొత్తానికి 58 ఏళ్ల వరకు ప్రీమియం చెల్లిస్తే రూ.33.4 లక్షల వరకు వస్తుంది. అలాగే 60 ఏళ్ల వరకు ప్రీమియం చెల్లిస్తే 34.60 లక్షల రూపాయల మెచ్యూరిటీ పొందొచ్చు. 55 ఏళ్ల మెచ్యూరిటీ కోసం నెలకు రూ.1,515 రూపాయలు ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. ఆ రూ.1,515 రూపాయలను నెలకు లెక్కచేస్తే రోజుకు రూ.50 మాత్రమే అవుతుంది. ఒకవేళ 58 ఏళ్లకు పెట్టుకున్నట్లయితే అదే అమౌంట్ రూ.1463కి తగ్గుతుంది.అదేవిధంగా 60 ఏళ్ల వరకు పెట్టుకున్నట్లయితే ఇంకా తగ్గి రూ.1,411 చెల్లించాల్సి ఉంటుంది. మొత్తంగా అలా ఈ స్కీమ్ ద్వారా రోజుకు 50 రూపాయలు పెట్టి చివర్లో రూ.30 లక్షలు పొందవచ్చు. ఇప్పటికే ఎంతో మంది ఈ స్కీమ్ లో చేరారు.

## ఉగాండాలో భారతీయ బిలియనీర్ కుమార్తె అరెస్ట్.. ఐరాసకు చేరుకున్న కేసు

**న్యూఢిల్లీ-నవభూమి:** భారత సంతతికి చెందిన పారిశ్రామికవేత్త, వ్యాపారవేత్త పంకజ్ ఓస్వాల్( కుమార్తె వసుంధర ఓస్వాల్ (26) ఉగాండాలో అక్రమంగా అరెస్టయ్యారు. ఈ విషయం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. అక్టోబర్ 1 నుంచి ఉగాండా పోలీసుల కస్టడీలో ఆమె ఉన్నారు. దీంతో పంకజ్ ఓస్వాల్ తన కుమార్తె నిర్బంధానికి వ్యతిరేకంగా ఐక్యరాజ్యసమితిలో అప్పీల్ దాఖలు చేశారు. ఉగాండా అధ్యక్షుడికి ఓ లేఖ రాశారు. అందులో వసుంధరకు ప్రాథమిక హక్కులు, న్యాయపరమైన ప్రాతినిధ్యం, ఆమె కుటుంబంతో సంబంధాలు నిరాకరించబడుతు న్నాయని పేర్కొన్నారు. వసుంధర ఓస్వాల్ ఉగాండాలోని ఓస్వాల్ గ్రూప్ ఎక్స్‌ట్రా న్యూట్రల్ ఆల్కహాల్ ప్లాంట్‌ను సందర్శిస్తున్న క్రమంలో అరెస్టయ్యారు.ఆ సమయంలో వారెంట్ లేదా గుర్తింపు కార్డు లేనప్పటికీ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్‌గా నటిస్తున్న సాయుధ వ్యక్తులు ఆమెను అదుపు లోకి తీసుకున్నారు. ఈ నిర్బంధ సమయంలో కంపెనీ లాయర్ రీటా నాగబయ రార్‌తో సహా వసుంధర సహచరులు కూడా అరెస్టయ్యారు. వసుంధరపై నేరారోప ణలు, ఆర్థికపరమైన నేరాలు సహా పలు ఆరోపణల కింద అదుపులోకి తీసుకున్నారు. పంకజ్ ఓస్వాల్ యునైటెడ్ నేషన్స్ వర్కింగ్ గ్రూప్ ఆన్ ఆర్బిట్రరీ డిటెన్షన్ కి అప్పీల్ దాఖలు చేశారు. ఈ విషయంపై ఆలస్యం చేయకుండా వెంటనే విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

అసలు వసుంధర ఓస్వాల్ ఎవరు?వసుంధర ఓస్వాల్ భారతీయ బిలియనీర్ పంకజ్ ఓస్వాల్ కుమార్తె. 1999లో జన్మించిన వసుంధర బాల్యం భారతదేశంలోనే కాకుండా ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్‌లలో గడిచింది. వసుంధర స్విస్ యూనివర్సిటీ నుంచి ఫైనాన్స్‌లో ఆనర్స్ పట్టభద్రురాలైంది. దీంతో పాటు వసుంధర ఓస్వాల్ ప్రో ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్నారు. ఓస్వాల్ గ్రూప్ గ్లోబల్ బిజినెస్‌లో భాగంగా ఉంది. దీంతోపాటు ఆమె ఇండస్ట్రీస్‌లో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆమె తండ్రి పంకజ్ ఓస్వాల్ భారతదేశంలో కూడా వారి వ్యాపారాన్ని విస్తరించారు.

వసుంధర తల్లి విజ్ఞప్తి..వసుంధర తల్లి రాధిక ఓస్వాల్ తన కుమార్తెతో మాట్లాడేందుకు అనుమతించాలని ఉగాండా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తన చిన్న కుమార్తెకు విదేశాలలో జైలు శిక్ష విధించబడిందని ఆమె అన్నారు. మానవ హక్కుల న్యాయవాది చెర్రీ బ్లెయిర్ వసుంధర కేసును స్వీకరించారు.

## టయోటా గ్లాన్జా ఫెస్టివ్ ఎడిషన్ లాంచింగ్.. ఇవీ డిటెయిల్స్..!




**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రముఖ కార్ల తయారీ సంస్థ టయోటా.. తన పాపులర్ హ్యాచ్ బ్యాక్ మోడల్ గ్లాన్జా స్పెషల్ ఎడిషన్ కారును భారత్ మార్కెట్లలో ఆవిష్కరించింది. 'గ్లాన్జా ఫెస్టివ్ ఎడిషన్' పేరుతో లిమిటెడ్ యూనిట్లు మాత్రమే తీసుకొస్తోంది. రూ.20,567 విలువైన కాంప్లిమెంటరీ విడి భాగాలతతో ఈ నెలాఖరు వరకూ బుక్ చేసుకున్న వారికి కార్లు డెలివరీ చేస్తుంది. ప్రస్తుత ఫెస్టివ్ సీజన్ నేపథ్యంలో ఈ నెల ప్రారంభంలో టయోటా తన అర్బన్ క్రూయిజర్ హై రైడర్, టైసార్ ఫెస్టివ్ ఎడిషన్ కార్లను ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. మారుతి సుజుకి బాలెనో రీబ్రాండెడ్ వర్షన్ 'టయోటా గ్లాన్జా' దేశంలోనే అతితక్కువ ధరకు లభిస్తున్న కారు. ఈ కారు ధర రూ.6.68 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి రూ.9.99 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకు పలుకుతుంది.టయోటా గ్లాన్జా ఫెస్టివ్ ఎడిషన్ క్రోమ్ అండ్ బ్లాక్ బాడీ సైడ్ మౌల్డింగ్స్, రేర్ రిఫ్లెక్టర్, విస్తరించిన ఫెండర్‌తోపాటు రేర్ డోర్ అండ్ ఓఆర్వీఎంఎస్ కోసం క్రోమ్ ఇన్‌సర్ట్స్, ప్రత్యేకంగా 3డీ ఫ్లోర్ మ్యాట్స్, డోర్ విజర్స్, బ్లాక్ అండ్ సిల్వర్ రంగుల్లో నెక్ కుషన్స్, వెల్ కం డోర్ ల్యాంప్ తదితర ఫీచర్లు ఉంటాయి.టయోటా గ్లాన్జా ఫెస్టివ్ ఎడిషన్ కారు 1.2 లీటర్ల పెట్రోల్ ఇంజిన్ విత్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ అండ్ ఏఎంటీ ట్రాన్స్ మిషన్ ఆప్షన్లతో వస్తోంది. కొనుగోలు దారులు ఐదు కలర్ ఆప్షన్లతోపాటు ఈ,ఎస్,జీ, వీ ట్రిమ్స్ ఎంచుకోవచ్చు. దేశవ్యాప్తంగా టయోటా షోరూమ్‌ల వద్ద గ్లాన్జా ఫెస్టివ్ ఎడిషన్ కార్ల బుకింగ్స్ ప్రారంభం అయ్యాయి.

## ఫ్లిప్‌కార్ట్‌లో సేల్స్ ప్రారంభం.. ఐ ఫోన్ 15 ధర ఎంతంటే..?



**న్యూఢిల్లీ-నవభూమి:** పండగల వేళ.. వివిధ కంపెనీలు తమ ఉత్పత్తులపై భారీగా డిస్కౌంట్ ఇస్తూ ఆఫర్లు ప్రకటిస్తుంటాయి. దీపాల పండగ.. దీపావళి. ఈ పండగ మరికొద్ది రోజుల్లో రానుంది. ఈ పండగను పురస్కరించుకుని సెల్ ఫోన్ల కంపెనీలు భారీగా ఆఫర్స్ ప్రకటిస్తుంటాయి. అయితే దీపావళి సేల్.. అక్టోబర్ 20వ తేదీ రాత్రి నుంచి ఫ్లిప్‌కార్డ్‌లో ప్రారంభమవుతుంది. ఇక ఈ సేల్‌లో ఐఫోన్ 15 చాలా చౌకగా లభిస్తుంది. ఈ ఫోన్ రూ. 50 వేల కంటే తక్కువ ఖర్చుతో కొనుగోలు చేయవచ్చు. అసలు అయితే ఈ సెల్ ఫోన్ ధర రూ. 66, 900. కానీ బ్యాంక్ ఆఫర్లతోపాటు ఎక్స్ఛేంజ్ ఆఫర్లతో కలిపి.. ఈ సెల్ ఫోన్ రూ. 50 వేల కంటే తక్కువ ధరతో కొనుగోలు చేయవచ్చు. ఎంపిక చేసిన క్రెడిట్, డెబిట్ కార్డ్‌లపై బ్యాంకులు డిస్కౌంట్లు అందిస్తోంది. దీని ద్వారా ఐఫోన్ కొనుగోలు చేసి.. కొన్ని వేల రూపాయలను ఆదా చేసుకోవచ్చు. అలాగే మీ వద్ద పాత స్మార్ట్‌ఫోన్ ఉంటే.. దానిని ఎక్స్ఛేంజ్ బోనస్ కింద విక్రయించవచ్చు. దీంతో ఈ పండగ వేళ.. ఫ్లిప్ కార్డు ఎంపిక చేసిన బ్యాంక్ కార్డుల ద్వారా ఐ ఫోన్ 15ను కొనుగోలు చేయవచ్చు.

ఈ ఐఫోన్‌లో ప్రత్యేకతలు..ఈ ఫోన్‌లో A 16 బయోనిక్ చిప్ సెట్ ఉంటుంది. ఇది చాలా వేగవంతంగా పని చేస్తుంది. గేమ్స్ ఆడుతున్నా, మల్టీ టాస్కింగ్ చేస్తున్నా లేకుంటే ఏదైనా యాప్ రన్ చేస్తున్నా ఈ ఐఫోన్ చాలా వేగంగా పని చేస్తుంది. ఈ ఫోన్‌లో 6.1 అంగుళాల సూపర్ రెటినా ఎక్స్‌డిఆర్ డిస్‌ప్లే సైతం ఉంది. అలాగే ఐఫోన్ 15లో 48ఎంపీ ప్రధాన కెమెరాతోపాటు 12 ఎంపీ అల్ట్రా వైడ్ కెమెరా ఉంది. దీంతో మీరు అతి తక్కువ వెలుతురులో కూడా చాలా మంచి ఫోటోలను తీయవచ్చు.అలాగే ఈ ఫోన్‌లో మరిన్నీ ఫీచర్లు ఉన్నాయి. ల్యాండ్ స్కేప్‌తోపాటు గ్రూప్ ఫొటోలను సైతం తీసేందుకు ఈ ఫోన్ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. అదే విధంగా ఇందులో 12MP సెల్ఫీ కెమెరా ఉంది. ఇది కూడా చాలా ఉపయోగపడుతుంది. ఈ ఫోన్ 5Gని కూడా సపోర్ట్ చేస్తుంది. దీంతో చాలా వేగంగా ఇంటర్నెట్‌ని పొందవచ్చు. ఈ సెల్ ఫోన్‌లో బ్యాటరీ సైతం మన్నికగా చాలా కాలం వస్తుంది. MagSafe ఛార్జింగ్ సపోర్ట్‌గా ఉంటుంది. దీంతో ఈ ఐఫోన్ 15ను చాలా సులభంగా ఛార్జ్ చేయవచ్చు. ఎన్నీ ప్రత్యేకతలున్న ఈ ఐఫోన్‌ను దీపావళి వేళ.. ఫ్లిప్‌కార్డు సేల్స్ ద్వారా కొనుగోలు చేయవచ్చు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
7 హైదరాబాద్ సోమవారం 21 । అక్టోబర్ । 2024




## అదరగొట్టిన యూకో బ్యాంక్




**న్యూఢిల్లీ–నవభూమి:** ప్రభుత్వ రంగంలోని యూకో బ్యాంక్. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబరుతో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో ఆకర్షణీయమైన ఫలితాలను ప్రకటించింది. జులై–సెప్టెంబరు త్రైమాసికంలో బ్యాంక్ నికర లాభం ఏకంగా 50 శాతం వృద్ధితో రూ.603 కోట్లుగా నమోదైంది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో బ్యాంక్ నికర లాభం రూ.402 కోట్లుగా ఉంది. త్రైమాసిక సమీక్షా కాలంలో బ్యాంక్ మొత్తం ఆదాయం కూడా రూ.5,866 కోట్ల నుంచి రూ.7,071 కోట్లకు పెరిగింది. ఈ కాలంలో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 20 శాతం వృద్ధితో రూ.1,917 కోట్ల నుంచి రూ.2,301 కోట్లకు పెరిగింది. సెప్టెంబరు త్రైమాసికంలో అంచనాలకు తగ్గట్టుగానే బ్యాంక్ పనితీరును కనబరిచిందని, ఈ కాలంలో నికర వడ్డీ మార్జిన్ (ఎన్ఐఎం) 2.84 శాతం నుంచి 3.10 శాతానికి పెరిగిందని యూకో బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ అశ్వనీ కుమార్ వెల్లడించారు.కాగా రానున్న త్రైమాసికాల్లో కూడా ఇదే జోరును కొనసాగించవచ్చని అంచనా వేస్తున్నట్లు ఆయన తెలిపారు. వచ్చే ఏడాది మార్చినాటికి ఆర్‌బీఐ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉండటంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి బ్యాంక్ ఎన్ఐఎం 2.9–3 శాతం ఉండొచ్చని అంచనా వేస్తున్నట్లు

## పేలుడు ప్రాంతంలో పౌడర్ మిశ్రమం, వైర్‌లు



**న్యూఢిల్లీ–నవభూమి:** దేశరాజధానిలోని ప్రశాత్ విహార్ ఏరియాలో ఉన్న సీఆర్‌పీఎఫ్ కార్యాలయం సమీపంలో శనివారం ఉదయం జరిగిన పేలుడు ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుగుతోంది. ఘటనా స్థలంలో తెల్లడి పౌడర్ మిశ్రమాన్ని కనుగొన్నట్టు అధికారులు తెలిపారు. ఈ పౌడర్ శాంపిల్స్‌ను ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరీ, ఎన్ఎస్‌జీ బృందాలు సేకరించాయని చెప్పారు. పేలుడు పదార్థాల చట్టం కింద ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కేసును అధికారికంగా స్పెషల్ సెల్‌కు బదిలీ చేయనున్నారు.

విచారణపై.. స్పెషల్ సెల్, ఎన్ఐఏ, సీఆర్‌పీఎఫ్, ఎఫ్ఎస్ఎస్, ఎన్ఎస్‌జీ బృందాలు ఘటనా స్థలిలో ఆధారాలు సేకరిస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం ఆ ప్రాంతంలో కొన్ని వైర్లు కనిపించాయి. వీటిని బాంబు పేలుడుకు ఉపయోగించారా, లేక అంతకుముందు అక్కడ పడేసి ఉన్నాయా అనే దానిపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. తెల్లటి పౌడర్ మిశ్రమం ఏమై ఉంటుందనే దానిని కూడా విశ్లేషిస్తున్నారు. దీనికి మండించే స్వభావం ఎక్కువగా, పేలుడు తీవ్రత తక్కువగా ఉండే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఆధునిక పరిజ్ఞానంతో ఏరియా మొత్తాన్ని ఎన్ఎస్‌జీ మ్యాపింగ్ చేస్తోంది. బాంబు పెట్టిన వ్యక్తిని గుర్తించేందుకు సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు.ఘటనపై ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి సమాజిక మాధ్యమం 'ఎక్స్'లో స్పందించారు. ఢిల్లీలో శాంతి భద్రతలతకు జవాబుదారీ కేంద్రానిదేనని అన్నారు. ఢిల్లీలో సెక్యూరిటీ సిస్టమ్‌ను తాజా పేలుడు ఘటన బహిర్గతం చేస్తోందన్నారు. శాంతి భద్రతల బాధ్యత బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వానిదేని, కానీ బీజేపీ ఆ పని వదిలేసి ఢిల్లీలో ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వానికి అడుగడుగునా అడ్డుకునే ప్రయత్నాలే చేస్తోందని ఆరోపించారు. ఆ కారణంగానే 1990 ముంబై పేలుళ్ల నాటి పరిస్థితే ఇవాళ్ల ఢిల్లీలో తలెత్తిందన్నారు. బహిరంగంగానే బుల్లెట్ కాల్పుల ఘటనలు చోటుచేసుకుంటున్నాయని, గ్యాంగ్‌స్టర్లు డబ్బులు దోచుకుంటున్నారని, నేరస్థుల నైతికస్థైర్యం పెరిగిందని తప్పుపట్టారు.

## సీఎం తనయుడి అపచారం... అధికారిపై వేటు



**న్యూఢిల్లీ–నవభూమి:** ద్వాదశ జ్యోతిర్లాంగాలలో ఒకటైన ఉజ్జయిని మహాకాళేశ్వర్ ఆలయ గర్భగుడిలో పూజలు చేసి వివాదంలో చిక్కుకున్న మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే తనయుడు శ్రీకాంత్ షిండే వ్యవహారంలో ఆలయ నిర్వహకులు చర్యలు తీసుకున్నారు. దర్శనం ఏర్పాట్లను పర్యవేక్షించే అధికారిని విధుల నుంచి తొలగించారు. ఆలయ గర్భగుడిలోకి ప్రవేశంపై ఏడాదిగా నిషేధం అమలులో ఉంది. కల్యాణ్ లోక్‌సభ నియోజకవర్గం ఎంపీ శ్రీకాంత్ షిండే అక్టోబర్ 17వ తేదీ సాయంత్రం తన భార్య, మరో ఇద్దరితో కలిసి ఆలయ గర్భగుడిలో పూజలు చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అయింది. దీంతో విపక్షాల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. సాధారణ భక్తులు గంటల తరబడి దర్శనానికి క్యూలలో ఉంటారని, వీపీఐలను మాత్రం నిషేధం అమల్లో ఉన్నా గర్భగుడిలోకి అనుమతిస్తారని కాంగ్రెస్ ఎమ్మెల్యే మహేష్ పర్మార్ విమర్శించారు. ఈ నేపథ్యంలో ఆలయ నిర్వాహకులు చర్యలకు దిగారు. 'దర్శనం ఏర్పాట్లు చూసే ఇన్‌చార్జి వినోద్ చౌక్సేను విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా విధుల నుంచి తొలగించాం. ముగ్గురు సెక్యూరిటీ సిబ్బందికి షోకాజ్ నోటీసులు పంపాం. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కారాదని కఠినమైన ఆదేశాలిచ్చాం" అని ఆలయ నిర్వాహకులు తెలిపారు. గర్భగుడిలో ఏ ఒక్కరికీ ప్రవేశానికి అనుమతి లేదని ఆలయ కమిటీ ఛైర్మన్, ఉజ్జయిని కలెక్టర్ నీరజ్ కుమార్ చెప్పారు. జరిగిన ఘటనను అనధికారికంగా జరిగిన ఎంట్రీగా పేర్కొన్నారు. తక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా టెంపుల్ అడ్మినిస్ట్రేషన్‌ను ఆదేశించామని తెలిపారు.

## గవర్నర్‌ను వెంటనే రీకాల్ చేయాలి..



**న్యూఢిల్లీ–నవభూమి:** సమైక్యతకు భంగం కలిగించేలా, తమిళ తాయి గేయంలో కొన్ని పంక్తులను ఉద్దేశపూర్వకంగా తొలగించి కోట్లాది తమిళ ప్రజల మనస్సులను గాయపరిచిన గవర్నర్ ఆర్ఎన్. రవిని తక్షణం రీకాల్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఉప ముఖ్య మంత్రి ఉదయనిధి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ ఖాతాలో శుక్రవారం ఓ ట్వీట్ చేశారు. 'తమిళ తాయ్' గేయం రూపకల్పన సమయంలో కొన్ని పంక్తులు కొన్ని వర్గాల ప్రజల మనోభావాలను గాయపరిచే విధంగా ఉన్నాయని గుర్తించిన దివంత కలైంజర్ కరుణానిధి.. వాటిని తొలగించారు. కానీ, డీడీ తమిళ్(%ణణ ఖుఎఅశ్రీ%) ఆధ్వర్యంలో జరిగిన హిందీ మాసోత్సవంలో పాల్గొన్న గవర్నర్... తమిళ తాయి గేయంలో ఏకంగా 'ద్రావిడ నల్‌తిరునాడు' అనే పదాలనే తొలగించి ఆలపించారు.ఏ ఒక్కరినీ మనోభావాలను గాయపరచరాదన్నది ద్రవిడం. ఇతరుల మనసులను గాయపరచి సంతోషపడటం ఆర్య సంస్కృతి. దీనికి ఓ మంచి ఉదాహరణే గవర్నర్ చర్య. దువ్వెన దాచిపెట్టినంత మాత్రాన వివాహం ఆగిపోదు.

కొన్ని పంక్తులను తొలగించడం వల్ల ద్రావిడం పడిపోదు. ఆర్యులు దీన్ని అర్థం చేసుకోలేరు. అన్నా మార్గంలో పయనిస్తున్న మన నేత ఎంకే స్టాలిన్‌కు గౌరవ మర్యాదలు, పరువు గురించి ఇతరులు పాఠం చెప్పాల్సిన పనిలేదు. సమైక్యతకు విచ్ఛిన్నం కలిగించేలా నడుచుకుంటున్న గవర్నర్‌ను తక్షణం కేంద్రం రీకాల్ చేయాలి' అని ఉదయనిధిస్టాలిన్ డిమాండ్ చేశారు.

# గ్యాంగ్‌స్టర్ ..స్టార్ హీరో : జైలు కోర్టు ఖర్చులకే కోట్లు గంగలో



**న్యూఢిల్లీ–నవభూమి:**గ్యాంగ్‌స్టర్ వర్సెస్ సల్మాన్! ఎపిసోడ్స్ గురించి తెలిసిందే. జైలు, కోర్టు ఖర్చుల కోసం కోట్లు ఖర్చు చేస్తున్నారనేది మీకు తెలుసా? సల్మాన్ ఖాన్, గ్యాంగ్ స్టర్ బిష్ణోయ్ వైరం గొడవల నేపథ్యంలో.. జైలు, కోర్టుల పేరుతో ఆ కుటుంబాలు అన్ లిమిటెడ్ గా డబ్బు ఖర్చు చేస్తున్నారనేది ముంబై మీడియా చెబుతున్న మాట. ముఖ్యంగా సల్మాన్ ఖాన్ తన సెక్యూరిటీ కోసం వ్యక్తిగతంగా కోట్లు ఖర్చు చేస్తుంటే, అతడి భద్రత కోసం ప్రభుత్వం లక్షల్లో వెచ్చిస్తోంది. మరోవైపు గ్యాంగ్ స్టర్ లారెన్స్ బిష్ణోయ్ జైల్లో బాగా ఉండటం కోసం అతడి కుటుంబం ఏడాదికి 40లక్షలు ఖర్చు చేస్తోందని సమాచారం. పూర్తి వివరాల్లోకి వెళితే... ఎన్‌సిపి నాయకుడు బాబా సిద్ధిఖీ హత్య తర్వాత సల్మాన్ ఖాన్‌కు వై ప్లస్ భద్రత కల్పించారు. ఇటీవల అతడి భద్రతను ఒక లేయర్ పెంచారు. సల్మాన్‌ఖాన్ భద్రత కోసం ప్రభుత్వం ప్రతినెలా ఎంత ఖర్చు పెడుతోంది, ఏటా ఎంత ఖర్చు పెడుతోంది? అనే లెక్కలు చూస్తే షాక్ తినకుండా ఉండలేం. నిజానికి ప్లస్ భద్రత అంటే సల్మాన్ ఖాన్ చుట్టూ దాదాపు 25 మంది భద్రతా సిబ్బంది ఉంటారు. ఇందులో దాదాపు 2 నుంచి 4 మంది ఎన్ఎస్‌జి కమాండోలు, పోలీసు భద్రతా సిబ్బందిని కలుపుకుని దాదాపు 25 మంది భద్రతా సిబ్బంది రెండు షిఫ్టులలో పని చేస్తారు. ఈ భద్రతా బృందానికి 2 నుండి 3 వాహనాలు ఉన్నాయి. ఇందులో బుల్లెట్ ప్రూఫ్ వాహనం కూడా ఉంది. రూ.22వేల కోట్ల అదనపు ఆదాయం దీనిని బట్టి సల్మాన్ భద్రతకు ఖర్చు ఎంతో నిపుణులు విశ్లేషిస్తున్నారు. వారి అభిప్రాయం ప్రకారం ప్లస్ సెక్యూరిటీ ఖర్చు ప్రతి నెలా దాదాపు 12 లక్షలు. అంటే మొత్తం ఏడాదికి దాదాపు 1.5 కోట్లు ఖర్చు చేస్తారు. పోలీసు అధికారుల ప్రకారం ఏ ప్లస్ భద్రతా బృందంతో ఎంత మంది వ్యక్తులు ఉన్నారు అనే సమాచారాన్ని భద్రతా కోణం నుండి స్పష్టంగా చెప్పడం కుదరదు. నిపుణుల అభిప్రాయం ప్రకారం ... ఇటీవల సల్మాన్ ఖాన్ భద్రతపై ఖర్చు కోట్లలో ఉంది. వై ప్లస్ భద్రత, ముంబై పోలీసు సిబ్బంది, సల్మాన్ ఖాన్ వ్యక్తిగత సెక్యూరిటీ గార్డుల మోహరింపు, సల్మాన్ భద్రతపై వార్షిక వ్యయం మొత్తం 3 కోట్లకు చేరుకుంటోందని సమాచారం. అంతేకాకుండా సల్మాన్ ఖాన్‌కు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుండి బెదిరింపులు ఎదురై.. అతడి ఇంటిపై కాల్పులు జరిగినప్పటి నుండి ముంబై పోలీసులు అతని భద్రతను పెంచారు. ముంబై పోలీసు సిబ్బంది కూడా ఆయన ఇంటి దగ్గర సివిల్ డ్రెస్‌లో ఉన్నారు. అయితే సల్మాన్ ఖాన్ సన్నిహితుడిగా భావించే బాబా సిద్ధిఖీ హత్యకు గురైే లారెన్స్ గ్యాంగ్ హస్తం ఉందని భావిస్తున్నప్పటి నుంచి అతడి భద్రతపై ముంబై పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. గ్యాంగ్‌స్టర్ కోసం 40లక్షల ఖర్చు: పంజాబీ గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ జమీందార్ కుటుంబం .. జైలులో ఉన్న అతడిని చూసుకోవడానికి సంవత్సరానికి రూ. 40 లక్షలు ఖర్చు చేస్తుందని కజిన్ ఒకరు చెప్పారు. లారెన్స్ బిష్ణోయ్ పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్‌లోని ఫజిల్కా గ్రామంలో జన్మించారు. అతడి అసలు పేరు బాల్కరన్ బ్రార్‌లారెన్స్ పేరు అంతకంటే బావుందని భావించిన అతడి అత్త సూచన మేరకు పేరు మార్చారు. ఫాజిల్కా గ్రామస్తులు లారెన్స్‌ను ఎప్పుడూ తగాదాలు ఎరుగని మంచి ప్రవర్తన కలిగిన కుర్రాడుగానే గుర్తుంచుకున్నారు. కానీ అతడు నేర ప్రపంచంలోకి ప్రవేశించడానికి కీలకమైన కారణాలలో ఒకటి అతడు గ్రామం నుండి నిష్క్రమించడం. . న్యూజిలాండ్ కు తొలి టెస్టు గెలుపు జైలులో ఉన్న లారెన్స్ బిష్ణోయ్‌ను బాగా చూసుకోవడానికి అతడి కుటుంబం సంవత్సరానికి 35–40 లక్షల రూపాయల వరకు ఖర్చు చేస్తుందని అతడి బంధువు వెల్లడించినట్టు మీడియాలో కథనాలొచ్చాయి. బిష్ణోయ్, 31 ఏళ్ల గ్యాంగ్‌స్టర్‌గా జాతీయ స్థాయిలో అందరి దృష్టిని ఆకర్షించాడు. అతడిపై 80 కి పైగా క్రిమినల్ కేసులు నమోదవ్వగా, ప్రస్తుతం సబర్మతి సెంట్రల్ జైలులో ఉన్నాడు. లారెన్స్ కుటుంబ సభ్యుడు రమేష్ బిష్ణోయ్ మాట్లాడుతూ... 31 ఏళ్ల పంజాబ్ యూనివర్సిటీ గ్రాడ్యుయేట్ భవిష్యత్తులో నేరస్థుడు అవుతాడని కుటుంబం ఎప్పుడూ అనుకోలేదని, చిన్నతనంలో అతడు ఎల్లప్పుడూ మంచి ప్రవర్తన కలిగిన అబ్బాయిగా ఉన్నాడని చెప్పాడు. అత్యంత భయంకరమైన గ్లోబల్ గ్యాంగ్‌స్టర్‌లలో ఒకడిగా తమ కుర్రాడు మారుతాడని పంజాబీ గ్రామం ఊహించలేదట. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం ప్రకారం..బిష్ణోయ్ కుటుంబం ఎల్లప్పుడూ సంపన్నమైనది. లారెన్స్ తండ్రి హర్యానా పోలీస్ కానిస్టేబుల్. గ్రామంలో 110 ఎకరాల భూమిని కలిగి ఉన్నారు. లారెన్స్ ఎప్పుడూ ఖరీదైన దుస్తులు, బూట్లు ధరించేవాడు. ఇప్పుడు కూడా జైలులో అతని కోసం కుటుంబం సంవత్సరానికి రూ. 35–40 లక్షలు ఖర్చు చేస్తుంది%––% అని రమేష్ బిష్ణోయ్ తెలిపారు. స్టడీస్ కోసం లారెన్స్ అబోహర్‌లోని ఒక క్రిస్టియన్ బోర్డింగ్ స్కూల్ అయిన అజంప్షన్ కాన్వెంట్ స్కూల్‌కు వెళ్లాడు. తర్వాత అతడు మెట్రిక్యులేషన్ కోసం చండీగఢ్‌లో చేరాడు. హిందూ పత్రిక కథనం ప్రకారం.. కళాశాలలో బిష్ణోయ్ అథ్లెటిక్స్ పై మక్కువ పెంచుకున్నాడు. 1,500 మీటర్ల రేసులో పాల్గొనడం ప్రారంభించాడు. మహారాష్ట్ర నాయకుడు బాబా సిద్ధిఖ్ హత్య.. కెనడాకు చెందిన ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్యతో ముడిపడి ఉన్న కెనడియన్ రాయల్ మౌంటెడ్ పోలీస్ నివేదిక కారణంగా లారెన్స్ బిష్ణోయ్ ఒక వారం మొత్తం జాతీయ మీడియాలో ముఖ్యాంశాలలో ఉన్నారు. అంతకుముందు మే 2022లో ప్రముఖ పంజాబీ గాయకుడు సిద్ధూ మూస్ వాలా దారుణ హత్యలోను అతడి పేరు కూడా బయటపడింది.

## పెళ్లికి వెళ్లి వస్తుండగా ఘోర ప్రమాదం.. 12 మంది మృతి



**జైపూర్–నవభూమి:**రాజస్థాన్‌లోని ధోల్‌పూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్లీపర్ కోచ్ బస్సు, టెంపో ఢీకొన్న ఘటనలో 12 మంది మృతి చెందారు. మృతుల్లో ఐదుగురు చిన్నారులు, ముగ్గురు బాలికలు, ఇద్దరు మహిళలు, ఒక పురుషుడు ఉన్నారు. కరౌలి–ధోల్‌పూర్ హైవే –11దీలోని సునిపూర్ గ్రామ సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించారు. టెంపో రైడర్ బారీ నగరంలోని గుమత్ మొహల్లా నివాసిగా గుర్తించారు. అయితే అందులోని ప్రయాణికులు బరౌలి గ్రామంలో పెళ్లి కార్యక్రమానికి హాజరై తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

మృతి చెందిన వారిలో 14 ఏళ్ల అస్మా, 8 ఏళ్ల సల్మాన్, 6 ఏళ్ల సకీర్, 10 ఏళ్ల డానిష్, 5 ఏళ్ల అజాన్, 19 ఏళ్ల అషియానా, 7 ఏళ్ల సుఖి, 9 ఏళ్ల సనీఫ్ ఉన్నారు. వీరు కాకుండా ప్రమాదంలో ఇద్దరు మహిళలు, 35 ఏళ్ల జరీనా, 32 ఏళ్ల జూలీ ప్రాణాలు కోల్పోయారు. అదే సమయంలో 38 ఏళ్ల ఇర్ఫాన్ అలియాస్ బంటీ కూడా ప్రమాదంలో మరణించాడు. కరీం కాలనీకి చెందిన నహ్ను, జహీర్‌ల కుటుంబ సభ్యులు బరౌలి గ్రామంలోని తమ బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంగా ప్రమాదం జరిగినట్లు బారీ పోలీస్ స్టేషన్ అధికారులు తెలిపారు.

**కారణమిదేనా**

గాయపడిన వారిలో బస్సు ప్రయాణికులు, డ్రైవర్, కండక్టర్ కూడా ఉన్నారు. ఈరోజు అన్ని మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించనున్నారు. ప్రమాదానికి కారణమైన రెండు వాహనాలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత పోలీసులు కేసు దర్యాప్తు చేసి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం ప్రాథమిక విచారణలో అతివేగం, అజాగ్రత్తే ప్రమాదానికి కారణమని భావిస్తున్నారు. బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు చేసుకున్న పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

**కుటుంబీకులు**

ప్రమాదం తర్వాత ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతుల కుటుంబీకులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. హృదయ విదారకమైన ఈ ఘటన యావత్ ప్రాంతాన్ని కలచివేసింది. గత కొన్ని రోజులుగా హైవే ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తున్నాయి. ఇదే ప్రాంతంలో గతంలో కూడా ఓ యాక్సిడెంట్ జరిగింది. అప్పుడు కారు, బస్సు ఢీకొన్న ప్రమాదంలో ఐదు మందికిపైగా మృత్యువాత పడ్డారు. ఇప్పుడు మళ్లీ అదే ప్రాంతంలో యాక్సిడెంట్ జరగడం చర్చనీయాంశంగా మారింది.

## పెళ్లికాని అమ్మాయిలు ఈ పూజ చేస్తే.. అదృష్టం అడ్రస్ వెతుక్కుంటూ రావాల్సిందే..!



**న్యూఢిల్లీ–నవభూమి:** కర్వా చౌత్ పండుగను వివాహిత హిందూ మహిళలతోపాటు పెళ్లి కాబోయే యువతులు కూడా ఆచరిస్తారు. ఈసారి కర్వా చౌత్ చంద్రోదయ సమయం అక్టోబర్ 20, 2024న రాత్రి 07:54 గంటలకు కనిపిస్తుంది. కర్వా చౌత్ చంద్రోదయ సమయం వేర్వేరు ప్రదేశాలలో భిన్నంగా ఉంటుంది. ఈ పండుగ నేపథ్యంలో మహిళలు తమ భర్తల దీర్ఘాయువు, శ్రేయస్సు కోసం ఉపవాసాన్ని పాటిస్తారు. ఈ పురాతన సంప్రదాయం వైవాహిక ప్రేమ, ఐక్యతను సూచిస్తుంది. పౌర్ణమి నాల్గవ రోజున, మహిళలు ఆహారం, నీరు మానేసి కఠినమైన ఉపవాసం చేస్తారు.

**ఈ ప్రాంతాల్లో ఎక్కువ**

అక్టోబర్ 20, 2024 ఆదివారం నాడు కర్వా చౌత్ పవిత్ర ఉపవాసాన్ని మహిళలు పాటిస్తారు. చంద్రుడు ఉదయించగానే తమ భర్త ముఖాన్ని జల్లెడలో చూస్తూ ఉపవాస దీక్ష విరమిస్తారు. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, ఢిల్లీ, హర్యానా, రాజస్థాన్‌తో సహా ఉత్తర భారతదేశంలోని మహిళలు ప్రధానంగా ఈ పండుగను జరుపుకుంటారు. కర్వా చౌత్‌ను కరక్ చతుర్థి అని కూడా పిలుస్తారు. ఇది భార్యాభర్తల మధ్య పవిత్ర బంధాన్ని బలపరుస్తుంది.

**పెళ్లి కానీ వారు చేస్తే**

కర్వా చౌత్ సాంప్రదాయకంగా వివాహిత మహిళలకు మాత్రమే కేటాయించబడినప్పటికీ, త్వరలో వివాహం చేసుకోబోయే లేదా వివాహం చేసుకోవాలనుకునే అవివాహిత స్త్రీలు కూడా దీనిని జరుపుకుంటారు. నిశ్చితార్థం చేసుకున్న లేదా త్వరలో వివాహం చేసుకోబోయే స్త్రీలు కొంతమంది తమ కాబోయే భర్త లేదా ప్రియుడి గౌరవార్థం ప్రేమ, భక్తిని ప్రదర్శించడానికి ఉపవాసం ఉంటారు. పెళ్లికాని స్త్రీలు కర్వా చౌత్‌ను పాటించకూడదని హిందూ గ్రంధాలు స్పష్టంగా చెప్పలేదు. దీంతో చాలామంది స్త్రీలు తమకు మంచి వరుడు రావాలని కూడా ప్రార్థిస్తారు.

– అవివాహిత స్త్రీలు కర్వా చౌత్ నాడు పండ్లు తినవచ్చు, ఎందుకంటే వారికి నిర్జల ఉపవాసం తప్పనిసరి కాదు
– కర్వా చౌత్ పూజ సమయంలో అవివాహిత స్త్రీలు వివాహితలతో కూర్చోకూడదు, వారితో ప్లేట్లు మార్చుకోకూడదు
– పెళ్లి కాని అమ్మాయిలు కర్వా చౌత్‌లో తమ చేతులకు మెహందీని అప్లై చేసుకోవచ్చు.
– పెళ్లి కాని యువతులు సంప్రదాయ దుస్తులు, ఆభరణాలతో తమను తాము అలంకరించుకోవాలి
– అవివాహిత స్త్రీలు కర్వా చౌత్ సమయంలో శివుడిని, పార్వతి దేవిని, కర్వమాతను పూజించాలి
– యువతులు వారి భవిష్యత్ వివాహం కోసం దైవిక జంట ఆశీర్వాదాలపై దృష్టి పెట్టాలి. వారు కర్వా చౌత్ కథను కూడా వినాలి
– అవివాహితులు చంద్రోదయం కోసం ఎదురుచూడకుండా, జల్లెడ అవసరం లేకుండా, నక్షత్రాలకు పూజలు చేయడం ద్వారా ఉపవాసం విరమించుకోవచ్చు

## ఈవీఎం హ్యాకింగ్‌పై మస్క్ మరోసారి సంచలన వ్యాఖ్యలు!



**న్యూఢిల్లీ–నవభూమి:**గత కొన్ని నెలలుగా.. ప్రధానంగా గత కొన్ని రోజులుగా ఎలాక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్స్ (ఈవీఎం) లపై భారతదేశంలో తీవ్ర చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. మిగిలిన రాష్ట్రాల సంగతి కాసేపు పక్కనపెడితే... ఇటీవల జరిగిన హర్యానా ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా ఈ చర్చ మరోసారి బలంగా వినిపించింది. ఈ నేపథ్యంలో ఎలాన్ మస్క్ వ్యాఖ్యలు వైరల్ గా మారాయి.


అవును... భారతదేశంలో గత కొంతకాలంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ ల పని తీరు, వాటిని హ్యాక్ చేయగలగడం మొదలైన అంశాలపై విపరీతమైన చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా ఈవీఎంలపై స్పేస్ ఎక్స్ అధినేత, అపర కుబేరుడు ఎలాన్ మస్క్ స్పందించారు. ఈ సందర్భంగా వాటిపై సంచలన ఆరోపణలు చేశారు.ఇందులో భాగంగా... ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో ఈవీఎంలను హ్యాక్ చేయొచ్చని ఆరోపించారు. ఓ టెక్ నిపుణుడిగా తనకున్న పరిజ్ఞానంతో ఈ విషయం చెబుతున్నానని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఈవీఎంలను ఉపయోగించొద్దని, బ్యాలెట్ పేపర్ విధానంలో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఇటీవల పెన్సిల్వేనియా లో జరిగిన రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మాట్లాడిన మస్క్... సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎన్నికలకు దూరంగా ఉంచాలని కోరారు. ఇదే సమయంలో... ఎన్నికల ఓట్ల లెక్కింపు చేతులతో, బ్యాలెట్ పేపర్ తో జరగాలని అన్నారు. ఇప్పుడు దీనికి సంబంధించిన వీడియో వైరల్ గా మారింది.అయితే ఈవీఎంలపై మస్క్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఇదే తొలిసారి కాదు. భారత్ లో ఈ ఏడాది లోక్ సభ ఎన్నికలు ముగిసిన కొన్ని రోజుల తర్వాత ఈవీఎంలపై మస్క్ స్పందించారు. వాటి వాడకాన్ని రద్దు చేయాలని పిలుపునిచ్చారు. దీనిపై స్పందించిన బీజేపీ నేత రాజీవ్ చంద్రశేఖర్... భారత్ లో తయారయ్యే ఈవీఎంలను హ్యాక్ చేయడం జరగదని చెప్పుకొచ్చారు!!

## జార్కండ్‌లో సీట్ల పంపకంపై ఆర్జేడీ అసంతృప్తి



**న్యూఢిల్లీ–నవభూమి:**వచ్చే నెలలో ఎన్నికలు జరగనున్న జార్కండ్ లో ఇండియా కూటమి పార్టీల మధ్య సీట్ల పంపకం విభేదాలకు దారితీసింది. మొత్తం 81 సీట్లున్న ఈ రాష్ట్రంలో జేఎంఎం, కాంగ్రెస్ 70 సీట్లలో పోటీ చేయనున్నట్లు సీఎం హేమంత్ సోరెన్ శనివారం ప్రకటించారు. దీనిపై ఆర్జేడీ అసంతృప్తి వ్యక్తం చేసింది. తమకు, వామపక్షాలకు కలిపి 11 సీట్లు మాత్రమే ఇస్తారా? అంటూ మండిపడింది. 15 నుంచి 18 సీట్లలో తమకు గట్టి పట్టు ఉందని, అక్కడ బీజేపీని సొంతంగా ఓడిస్తామని పేర్కొంది. అయితే, ఆర్జేడీ విమర్శలను కాంగ్రెస్ ఖండించింది. కూటమిలో ఎలాంటి అసంతృప్తి లేదని ఆ పార్టీ నాయకుడు పవన్ ఖేరా స్పష్టం చేశారు. అన్ని పక్షాలతో సమగ్రంగా చర్చించాకే 70 సీట్లలో జేఎంఎం–కాంగ్రెస్ పోటీకి నిర్ణయించాయని కాంగ్రెస్ నాయకుడు గులామ్ అహ్మద్ మిర్ తెలిపారు. కాగా, ఝూర?ండ్‌లో విపక్ష ఎన్డీఏ కూటమి నామినేషన్ల దాఖలు మొదలైన శుక్రవారమే సీట్ల పంపకం పూర్తిచేసింది. బీజేపీ 68, ఏజేఎసయూ 10, జేడీయూ 2, ఎల్జేపీ (రాంవిలాస్) ఒక్కో స్థానంలో పోటీ చేయనున్నాయి. బీజేపీ 66 మందితో కూడిన జాబితాను శనివారం రాత్రే ప్రకటించింది.

## సీఆర్‌పీఎఫ్ స్కూల్ సమీపంలో పేలుడు.. ఘటనా స్థలానికి అధికారులు



**న్యూఢిల్లీ–నవభూమి:**దేశంలో మళ్లీ బాంబు పేలుళ్లకు ఉగ్రవాదులు కుట్ర పన్నుతున్నారా. అంటే పలువురు అవుననే చెబుతుండగా, మరికొంత మంది మాత్రం కాదని అంటున్నారు. ఇటివల పలు విమానాలకు బాంబు బెదిరింపు కాల్స్ వచ్చిన సంఘటన మరువక ముందే మరొకటి చోటుచేసుకుంది. దేశ రాజధాని ఢిల్లీ(లోని రోహిణి జిల్లా ప్రశాంత్ విహార్ ప్రాంతంలోని సీఆర్‌పీఎఫ్ పబ్లిక్ స్కూల్ సమీపంలో సోమవారం ఉదయం పేలుడు సంభవించింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక అధికారులు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని చర్యలు చేపడుతున్నారు.

## థియేటర్లలో నో రెస్పాన్స్ .. డబుల్ ఇస్మార్ట్‌కు టీవీల్లో రియాక్షన్ ఎలా ఉంటుందో మరి..?



పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో రామ్ పోతినేని టైటిల్ రోల్‌లో నటించిన సీక్వెల్ ప్రాజెక్ట్ డబుల్ ఇస్మార్ట్ . కావ్య థాపర్ హీరోయిన్‌గా నటించిన ఈ మూవీ భారీ అంచనాల మధ్య ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైంది.
అయితే ఎవరూ ఊహించని విధంగా లైగర్ తర్వాత మరో ఫెయిల్యూర్‌గా పూరీ ఖాతాలో పడిపోయింది. థియేటర్లలో ప్రేక్షకులను ఆకట్టుకోని ఈ చిత్రం ఇక టెలివిజన్ ప్రేక్షకుల దగ్గర తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు రెడీ అయింది. ఈ యాక్షన్ డ్రామా అక్టోబర్ 27న (ఆదివారం) జీ తెలుగు సాయంత్రం 6 గంటలకు ప్రీమియర్ కానుంది.మరి టీవీ ఆడియెన్స్ ఈ చిత్రాన్ని ఎలా రిసీవ్ చేసుకుంటారనేది చూడాల్సి ఉంది. ఈ మూవీలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ విలన్‌గా నటించగా.. షాయాజీ షిండే, అలీ, గెటప్ శ్రీను ఇతర కీలక పాత్రల్లో నటించారు. పూరీ కనెక్ట్స్ బ్యానర్ తెరకెక్కించింది.





త్రిష

## వెకేషన్‌లో త్రిష..ఎంత అందంగా అంటే!

తాజాగా
అదే సిరీస్ నుంచి మరిన్ని ఫోటోలు వదలింది.
అయితే ఈసారి అమ్మడు బ్యూటీ ఎలివేషన్ పై ఫోకస్ పెట్టింది.
అందాల త్రిష మొరాకో వెకేషన్లో ఉన్న సంగతి తెలిసిందే. అమ్మడు ఎన్నడు లేనంతగా ఈసారి వెకేషన్ నుంచి ప్రతీ అప్ డేట్ ఎప్పటికప్పుడు అందిస్తుంది. ఇటీవలే స్లీవ్ లెస్ టాప్ సూట్ ధరించిన ఫోటోలు నెట్టింట వదిలింది. లొకేషన్ నుంచి ఓ బుడతడి తో దిగిన ఫోటోలు కూడా పంచుకుంది. అందమైన లొకేషన్‌లో తన ఫ్రెండ్స్ గ్యాంగ్‌తో కలిసి తిరుగుతూ.. రుచికరమైన సంప్రదాయ రుచులను ఆస్వాదించింది. ఇందుకు సంబంధించిన స్టిల్స్ ఇప్పటికే నెట్టింట వైరల్ అయ్యాయి. ఓటీటీ కంటెంట్ నియంత్రణపై సుప్రీం తీర్పు తాజాగా అదే సిరీస్ నుంచి మరిన్ని ఫోటోలు వదలింది. అయితే ఈసారి అమ్మడు బ్యూటీ ఎలివేషన్ పై ఫోకస్ పెట్టింది. ఎలాంటి స్టైలిష్ దుస్తుల్లో కాకుండా సంప్రదాయ దుస్తుల్లో పద్దతిగా హైలైట్ అయింది. కాళ్లను మొత్తాన్ని కవర్ చేస్తూ స్కర్ట్ ని ధరించి దానిపై మ్యాచింగ్ బ్లాక్ కలర్ టీషర్ట్ ధరించింది. మరోపిక్ లో పొడవైన దుస్తుల్లో మరింత అందంగా ముస్తాబైంది. అలాగే బ్లూ కలర్ దుస్తుల్లో సైతం అంతే షైనింగ్ అవుతుంది. డా.గురువారెడ్డి చివరిగా జీన్స్ ప్యాంట్ పై కాంబినేషన్ రంగు ధరించి చూపరులను ఆకర్షిస్తుంది. అన్నింటిలోనూ కామన్ గా ఒకే రకం హ్యాండ్ బ్యాగ్ భుజాన వేసుకుంది. అలాగే వేడిని తట్టుకునేలా బ్లాక్ గాగూల్స్ ధరించింది. ఇక అమ్మడి మ్యాకప్ అలం కరణ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఆ బ్యూటీకి మ్యాకప్ అవసరం లేదన్నది అభిమానుల అభిప్రాయం. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. త్రిష అందానికి యువత ఫిదా అవుతుంది. వయసుతో పాటు అమ్మడు అందం కూడా రెట్టింపు అవుతుందంటూ కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు. ప్రస్తుతం త్రిష వయసు 41. కానీ 30 బ్యూటీలాగే మురిపిస్తోంది. ఇక త్రిష సినిమాల సంగతి చూస్తే.. ప్రస్తుతం విదా ముయార్చి, విశ్వంభర, గుడ్ బ్యాడ్ అగ్లీ, రామ్, థగ్ లైఫ్ లాంటి భారీ పాన్ ఇండియా ప్రాజెక్టులను లైన్‌లో పెట్టింది త్రిష. వాటిలో కొన్ని షూటింగ్ కూడా పూర్తి చేసుకున్నాయి.

## అల్లూరి సీతారామరాజు తరువాత సూపర్‌స్టార్ కృష్ణకు13 ఫ్లాపులు వచ్చాయి



సూపర్‌స్టార్ కృష్ణ.. తెలుగు సినీ పరిశ్రమలో ఈ పేరు ఎవర్‌గ్రీన్ నటనలో, సాహసాల్లో, ప్రయోగాల్లో కృష్ణ స్థానం పదిలం. మూడొందలకు పైగా చిత్రాల్లో హీరోగా నటించిన ఘనత ఆయనది. ఆయన స్వర్గస్తులైన.. ఆయన సినిమాలు మాత్రం ఎప్పటికీ ప్రేక్షకుల్లో గుండెల్లో చెరగని ముద్రను సంపాదించుకున్నాయి. అయితే కృష్ణ కెరీర్‌లో ఓ మరపురాని చిత్రంగా నిలిచిన వాటిలో అల్లూరి సీతారామా రాజు ఒకటి. ఆ సినిమా గురించి, ఆ సినిమా చిత్రీకరణ విశేషాల గురించి ఈ ఘట్టమనేని సూపర్‌స్టార్ ఓ సారి పంచుకున్నారు. వాటిని గుర్తు చేసుకుంటూ..

అప్పట్లో అల్లూరి సీతారామారాజు అనేది ఒక సాహసం. ఓ రోజు నిర్మాత డీఎల్ నారాయణ నా చేతికి అల్లూరి సీతారామారాజు కథ ఇచ్చి ఇందులో నువ్వు నటిస్తే బాగుంటుంది అన్నారు. అంతకు ముందు అసాధ్యుడులో ఆ గెటప్ వేసిన అనుభవం వుంది. అయినా చేయగలననే కాన్ఫిడెన్స్ వుంది. సరేనన్నాను. ప్రముఖ రచయిత మహారథి నెలలోపే స్క్రిప్ట్‌ను తయారుచేశాడు. అయితే ఈ సినిమాలో ఫైట్లు లేవు, గ్లామర్ లేదు. ఒకే డ్రెస్సు, చిత్రీకరణ అంతా అడవిలోనే..ఇలా పలు కారణాలతో పంపిణీదారులు ఎవరూ ముందుకు రాలేదు.ముందుగా ఈ పాత్రను ఎన్టీఆర్ చేయాలనుకున్నాడని తెలిసి ఆయన్ని అడిగాను. మీరు చేస్తానంటే నేను ఆగిపోతానని చెప్పాను. కానీ జవాబు రాలేదు. దాంతో షూటింగ్ మొదలుపెట్టాం. చింతపల్లి, రంపచోడవరం అడవుల్లో నెలల తరబడి చిత్రీకరణ చేశాం. షూటింగ్‌లో చాలా ఆటంకాలు వచ్చాయి. అయినా చిత్రీకరణ ఆగలేదు. ఈ సమయంలోనే దర్శకుడు రామచంద్రరావు అనారోగ్యం పాలయ్యారు. దురదృష్టవశాత్తు ఆయన మరణించారు. దాంతో ఆ చిత్రానికి నేను ఘోస్ట్ దర్శకుడినయ్యాను. ఫైట్స్ మాత్ర కేఎస్ఆర్ దాస్ చేశారు.ఫస్ట్‌కాపీ చూసిన బయ్యర్స్ ఏమీ మాట్లాడలేదు. ఆ సినిమా చూసిన చక్రపాణి మాత్రం ఈ సినిమా తరువాత నీ సినిమాలన్నీ ఇబ్బందుల్లో పడ్డట్టే అన్నారు. ఎందుకంటే ఇంత గొప్ప పాత్రలో చూసిన నిన్ను చూసిన ప్రేక్షకులు ఇంకో పాత్రలో అంగీకరించడానికి రెండేళ్లయినా పడుతుంది అని చెప్పారు. ఆయన చెప్పినట్లుగానే నాకు ఆ ఏడాది పదమూడు అపజయాలు వచ్చాయి. మరుసటి ఏడాది కూడా వరుస ఫ్లాప్‌లే.. దేవదాసు చిత్రం కూడా ఈ ప్రవాహంలోనే కొట్టుకపోయింది. ఈ సమయంలోనే పాడిపంటలు చిత్రం నా ఫ్లాప్‌ల పరంపరకు బ్రేక్ వేసింది' అని చెప్పుకొచ్చారు కృష్ణ.

## చిక్కుల్లో నిర్మాత ఏక్తా కపూర్.. పోక్సో చట్టం కింద కేసు నమోదు..!



ప్రముఖ నిర్మాత ఏక్తా కపూర్ చిక్కుల్లో పడ్డారు. ఆల్ట్ బాలాజీ బోల్డ్ కంటెంట్ 'గంధీభాత్' వెబ్ సిరీస్‌పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో ఏక్తా కపూర్‌తో పాటు ఆమె తల్లి శోభా కపూర్‌పై పోక్సో చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశారు. వెబ్ సిరీస్ సీజన్-6లోని ఓ ఎపిసోడ్‌లో మైనర్ బాలికల అశ్లీల దృశ్యాల నేపథ్యంలో ఏక్తా కపూర్‌తో పాటు శోభా కపూర్‌పై ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది. ముంబయి బోరివాలిలోని ఎంహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌లో ఓ వ్యక్తి ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. 2021 ఫిబ్రవరి-ఏప్రిల్ మధ్య ఆల్ట్ బాలాజీలో ప్రసారమైన గంధీభాత్ వెబ్ సిరీస్‌లో మైనర్ బాలికలను అభ్యంతరకర సన్నివేశాల్లో చూపించారని ఆయన పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో ఆరోపించారు.అయితే, ఈ సిరీస్ ప్రసారం నుంచి రచ్చ జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ వివాదస్పద ఎపిసోడ్‌ని యాప్‌లో స్ట్రీమింగ్ నుంచి తొలగించారు. గొప్ప వ్యక్తులతో పాటు సాధువులను సైతం అవమానించారని సదరు వ్యక్తి ఆరోపించారు. సన్నివేశాలు అభ్యంతరకరమని.. మనోభావాలు దెబ్బతీసేలా ఉందన్నారు. పోక్సో నిబంధనలు ఉల్లంఘించే సన్నివేశాలు ఉన్నాయన్నారు. పోక్సోతో పాటు సమాచార సాంకేతిక చట్టం-2000, మహిళా నిషేధ చట్టం 1986, పొగాకు ఉత్పత్తుల చట్టం-2003 తదితర చట్టాలను ఉల్లంఘించినట్లు ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో పిల్లలకు సంబంధించి అభ్యంతర కంటెంట్‌పై సుప్రీంకోర్టు ఈ ఏడాది సెప్టెంబర్‌లో కీలక ఆదేశాలు ఇచ్చిన విషయం తెలిసిందే. పిల్లల అశ్లీల కంటెంట్ చూసినా.. డౌన్‌లోడ్ చేసినా, షేర్ చేయడం నేరమేననని స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

## భర్త బాగుండాలని అట్లతద్ది పూజ చేసిన అల్లు అర్జున భార్య..



టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ భార్య స్నేహ రెడ్డి గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. బన్నీ భార్యగానే కాకుండా తనకంటూ సోషల్ మీడియా సెలబ్రిటీగా గుర్తింపు సంపాదించుకుంది. త్యం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ.. తన ఫ్యామిలీ, పిల్లల ఫోటోలు, వీడియోలు, వెకేషన్స్.. అన్నిటి గురించి షేర్ చేస్తూ ఉంటుంది. దీంతో బన్నీ అభిమానులు అంతా స్నేహని కూడా ఫాలో అవుతారు. అయితే ఈ భామ ప్రతి పండగను ఘనంగా జరుపుకుంటుంది. సంక్రాంతి, ఉగాది, వరలక్ష్మీ వ్రతం ఇలా ఏ పండుగైన అచ్చ తెలుగింటి ఆడపిల్లలా సాంప్రదాయ చీరకట్టులో కనిపిస్తుంది. ఈ భామ తాజాగా తన భర్త అల్లు అర్జున్ బాగుండాలని అట్లతద్ది నోము చేసుకుంది.నేడు అట్ల తద్ది పండుగన్న విషయం తెలిసిందే. పెళ్లి కానీ అమ్మాయిలు తమకు మంచి భర్త రావాలని ఈ నోము ఆచరించగా.. పెళ్లి అయిన స్త్రీలు తమ సౌభాగ్యం కలకాలం ఉండాలని కోరుకుంటూ ఈ నోము చేసుకుంటారు. నార్త్‌లో ఇదే పండుగను కర్వా చౌత్ పేరుతో పిలుస్తారు. అయితే తాజాగా స్నేహ రెడ్డి కూడా తన భర్త అల్లు అర్జున్ బాగుండాలని అట్లతద్ది నోము చేసుకుంది. ఎర్ర చీరలో అందంగా ముస్తాబై తెలుగింటి ఆడపిల్లలా ఉన్న ఆమె పూజ చేసిన ఫొటోలను సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసింది.

## దుల్కర్ సల్మాన్ లక్కీ భాస్కర్ ట్రైలర్ అప్‌డేట్ లుక్ వైరల్



మాలీవుడ్ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ప్రాజెక్ట్ 'లక్కీ భాస్కర్' . వెంకీ అట్లూరి డైరెక్ట్ చేస్తున్నాడు. తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో తెరకెక్కుతున్న ఈ మూవీలో మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని అక్టోబర్ 31న గ్రాండ్‌గా రిలీజ్ చేయనున్నారు.విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌తో బిజీగా ఉంది టీం. కాగా లక్కీ భాస్కర్ ట్రైలర్ అప్‌డేట్ అందించారు. ఈ మూవీ ట్రైలర్‌ను రేపు లాంచ్ చేయనున్నట్టు తెలియజేస్తూ కొత్త లుక్ విడుదల చేశారు. దుల్కర్ సల్మాన్ డీసెంట్ లుక్‌లో కనిపిస్తున్నాడు.ఇప్పటికే విడుదల చేసిన టీజర్‌లో.. అతడొక సాధారణ వ్యక్తి. సాధారణ భారతీయ మధ్యతరగతి వ్యక్తి.. నమ్మదగిన వ్యక్తి.. ఒక సాధారణ బ్యాంక్ ఉద్యోగి ఖాతాలో ఇంత డబ్బా.. మధ్యతరగతి బ్యాంక్ ఉద్యోగి ఖాతాలోకి అంత డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందనేది సస్పెన్స్‌లో పెడుతూ సాగే సన్నివేశాలు సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి.దుల్కర్ సల్మాన్ బ్యాంక్ ఉద్యోగిగా కనిపించనున్నట్టు క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్నారు. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు.

## బెంగళూరులో చిరస్మరణీయ విజయం.. చరిత్ర సృష్టించిన న్యూజిలాండ్



**బెంగుళూరు-నవభూమి:** చిన్నస్వామి స్టేడియంలో ఐదో రోజు భారత బౌలర్లు అద్భుతం చేయలేకపోయారు. తొలి రోజు.. నాలుగో రోజు ఆటకు అడ్డు పడిన వరుణుడు సైతం టీమిండియా వైపు నిలవలేదు. దాంతో, భారత గడ్డపై న్యూజిలాండ్ జట్టు చరిత్ర సృష్టించింది. 18వ టెస్టు సిరీస్ ఉత్సాహంలో ఉన్న రోహిత్ సేనను బాధలో ముంచేస్తే 8 వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. బౌలర్ల అద్భుత ప్రదర్శనతో భారత్‌ను 462 పరుగులకే కట్టడి చేసిన కివీస్.. 107 పరుగుల ఈమధ్యే బంగ్లాదేశ్‌పై 2-0తో టెస్టు సిరీస్‌ను అలవోకగా గెలుపొందిన భారత్‌కు న్యూజిలాండ్ పెద్ద షాకిచ్చింది. శ్రీలంకపై దారుణంగా ఓడిన కివీస్ సంచలన ప్రదర్శనతో టీమిండియాపై రికార్డు సృష్టించింది. స్వల్ప ఛేదనలో ఓపెనర్లు డెవాన్ కాన్వే(17), టామ్ లాథమ్(0)లు ఓపెనర్లు విఫలమైనా యువకెరటాలు విల్ యంగ్(48 నాటౌట్), రచిన్ రవీంద్ర(39 నాటౌట్)లు ఏకాగ్రతగా ఆడారు. అజేయంగా నిలిచి జట్టును గెలిపించారు. దాంతో, 1988 తర్వాత భారత్‌లో మొదటి గెలుపుతో న్యూజిలాండ్ రికార్డు నెలకొల్పింది. భారీ విజయంతో కివీస్ మూడు టెస్టుల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.
తడబడి నిలబడినా...%ండో రోజు న్యూజిలాండ్ బౌలర్లు మ్యాట్ హెన్రీ(5/14), విలియం ఓరూర్కీ(4/22)ల పేస్ ధాటికి భారత బ్యాటర్లు చేతులెత్తేశారు. దాంతో, తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా 46 పరుగులకే ఆలౌట్ అయి చెత్త రికార్డు మూటగట్టుకుంది. కివీస్ బౌలర్లను ఎదుర్కోలేక తంటాలు పడిన అదే పిచ్ మీద మూడో రోజు, నాలుగో రోజు టాపార్డర్, మిడిలార్డర్ దంచికొట్టారు.

## చిన్నస్వామిలో చిత్తైన టీమిండియా.. డబ్ల్యూటీసీలో ర్యాంక్ ఎంతంటే..?



**బెంగుళూరు-నవభూమి:** సొంత గడ్డపై ఎదురులేని టీమిండియా కు దిమ్మదిరిగే షాకిచ్చింది న్యూజిలాండ్. చిన్నస్వామి స్టేడియంలో ఆల్‌రౌండ్ షోతో భారత్‌ను 46 పరుగులకే ఆలౌట్ చేసిన కివీస్.. అనంతరం 107 పరుగుల లక్ష్యాన్ని ఆడుతూ పాడుతూ ఛేదించింది. దాంతో, బంగ్లాదేశ్‌పై టెస్టు సిరీస్ వైట్‌వాష్ చేసిన రోహిత్ సేనకు గర్వభంగం అయింది. అంతేకాదు సూపర్ విక్టరీ కొట్టిన న్యూజిలాండ్ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ లో నాలుగో స్థానానికి దూసుకొచ్చింది. మరోవైపు ఊహించని విధంగా ఓటమి పాలైన టీమిండియా మాత్ర అగ్రస్థానం కాపాడుకుంది.ఇప్పటికే రెండు పర్యాయాలు ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ ఆడిన భారత్.. మూడోసారి కూడా రేసులో ఉంది. బంగ్లాను 2-0తో వైట్‌వాష్ చేసి ఫైనల్ అవకాశాల్ని మరింత మెరుగుపరుచుకుంది. అయితే.. న్యూజిలాండ్ ఇచ్చిన షాక్‌తో టీమిండియా ర్యాంకుకు ఎసరు వచ్చేలా ఉంది. అయితే.. బెంగళూరులో ఓడినా సరే బేఫికర్ అన్నట్టు టాప్‌లోనే ఉంది. కానీ, తర్వాతి రెండు టెస్టుల్లో రోహిత్ శర్మ బృందం భారీ తేడాతో గెలిస్తే తప్ప డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలు మెరుగువపడవు.

## ఎవరు గెలిచినా చరిత్రే.. నేడు మహిళల టీ20 ప్రపంచకప్ ఫైనల్



**దుబాయ్-నవభూమి:** ప్రతిష్ఠాత్మక మహిళల టీ20 ప్రపంచకప్ టోర్నీలో కీలక పోరుకు రంగం సిద్ధమైంది. ఏండ్లుగా ఊరిస్తూ వస్తున్న ప్రపంచకప్ టోర్నీని ఎలాగైనా ముద్దాడాలన్న పట్టుదలతో ఉన్న దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ ఆదివారం టైటిల్ పోరులో అమీతుమీ తేల్చుకోనున్నాయి. అనూహ్య విజయాలతో మెగాటోర్నీ ఫైనల్లో నిలిచిన దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్‌లో ఎవరూ గెలిచినా కొత్త చరిత్ర కానుంది. 2009లో మొదలైన టీ20 ప్రపంచకప్‌లో ఇప్పటి వరకు ఆస్ట్రేలియా అత్యధికంగా ఆరుసార్లు చాంపియన్‌గా నిలిస్తే.. ఇంగ్లండ్, వెస్టిండీస్ ఒక్కోసారి టైటి ల్‌ను సొంతం చేసుకున్నాయి.సెమీస్‌లో డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియాను మట్టిక రిపించిన సఫారీలు మంచి జోష్‌మీదుంటే.. మరో సెమీస్‌లో కరీబియన్లను ఓడించిన కివీస్..తొలి సారి టైటిల్ ఒడిసిపట్టుకోవాలని చూస్తున్నది. టోర్నీకి ముందు వరుసగా 10 మ్యాచ్‌ల్లో ఓడిన కివీస్..అంచనాలను తలక్రిందులు చేస్తూ సోఫీ డివైన్ కెప్టెన్సీలో వరుస విజయాలతో కదంతొక్కింది. డివైన్‌కు తోడు సుజీబేట్స్, అమెలియా కెర్ రాణిస్తే..కివీస్‌కు తిరుగుండకపోవచ్చు. దక్షిణాఫ్రికా తరపున వోల్వార్డ్(190), తంజిమ్ బ్రిట్స్(170) టాప్‌స్కోరర్లుగా కొనసాగుతున్నారు.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**